
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-8-2017 ఆదివారం సంపుటి :23 సంచిక : 186 పేజీలు :12 వెల : 6.00

హస్తినలో పరిమళించిన తెలుగుతేజం



ఉపరాష్ట్రపతి వెంకయ్య

భారీ మెజారిటీతో ఎన్నిక

ఢిల్లీలో అత్యున్నత పదవిలో 'సింహపురి సింహం'

'గాంధీ'కి తప్పని ఓటమి

వినమ్రతతో బాధ్యతలు నిర్వహిస్తానన్న వెంకయ్య

11న ప్రమాణ స్వీకారం



771	516	244
పోలైన ఓట్లు	వెంకయ్య	గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: దేశ చరిత్రలో మరోమారు తెలుగువాడి సత్తా ప్రస్ఫుటమైంది. భారత 13వ ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికయ్యారు. శనివారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఉదయం 10 గంటలకు పారంభమైన ఎన్నిక ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. వివిధ పక్షాలకు చెందిన 14 మంది ఎంపిల గైరు హాజరుకాగా, ఈ ఎన్నికలలో మొత్తం 771 ఓట్లుపోలయ్యాయి. ఓటింగ్ అనంతరం సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ కార్యదర్శి నేతృత్వంలో సాయంత్రం ఏడుగంటలకు ఓట్ల లెక్కింపును అధికారులు ప్రారంభించారు. ఓట్ల లెక్కింపు అనంతరం అనంతరం తుది ఫలితాన్ని ఎన్నికల ≫2

ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు అత్యున్నత గౌరవం లభించింది. మన ప్రజాస్వామ్యం విశిష్టతకు ఇదే నిదర్శనం.
- వెంకయ్యనాయుడు



శనివారం ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడుకు ప్రేమతో స్వీటు తినిపిస్తున్న ప్రధాని మోడీ

రగులుతున్న జిఎస్టీ చిచ్చు..!

కేంద్రంపై సిఎం కెసిఆర్ న్యాయ పోరాటం!



జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై కెసిఆర్ అసంతృప్తి.. నేడు ప్రధానికి లేఖ!

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: జీఎస్టీ కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చిచ్చు పెట్టింది. ఇన్నాళ్లు జీఎస్టీపై కొంత సానుకూలంగా ఉన్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఎదురు తిరిగింది. జీఎస్టీ విధానం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష విధానానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేయాలనీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. శనివారం ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తిని..నిరసనను వ్యక్తం చేశారు. ఈవిషయంలో ప్రధాని నరేంద్రమోడీకి ఆదివారం లేఖ రాయాలని ఆయన నిర్ణయించారు. తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై 12 శాతం జీఎస్టీ విధించడంపై అయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా అన్ని ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు జీఎస్టీ వర్తింప చేయటం వల్ల కేవలం తెలంగాణకే కాకుండా అన్ని రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. నీటిపారుదల, తాగునీరు, గృహ నిర్మాణం లాంటి ప్రజా ఉపయోగ పథకాలకు 18 శాతం జీఎస్టీ అమలు చేయడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి నిరసన వ్యక్తం చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీకి ముఖ్యమంత్రి ఇప్పటికే ఈ విషయంపై లేఖలు కూడా రాశారు. గతంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఈవిషయం లేవనెత్తారు. శనివారం నాటి జీఎస్టీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున మంత్రి కేటిఆర్ మరోసారి తెలంగాణ రాష్ట్రం తరుపున ఈ వాదనలు వినిపించారు. ఈ సమావేశంలో ఈ నాలుగు అంశాలపై జీఎస్టీని 18 నుంచి 12 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్సుకు కూడా జీఎస్టీని 12 శాతం వర్తింపజేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు విరుద్ధంగా ముఖ్యంగా నీటి పారుదల, మంచినీటి పథకాలు, గృహ నిర్మాణం, రహదారుల నిర్మాణం లాంటి కార్యక్రమాలకు జీఎస్టీని ఎత్తివేయాలని కేసీఆర్ డిమాండ్ ≫2

కాళేశ్వరం ప్రాజెక్టుకు

రూ.10వేల కోట్లు

రుణం కోసం కార్పొరేషన్ కసరత్తులు

గతంలో ఆంధ్రాబ్యాంక్.. ప్రస్తుతం పంజాబ్ బ్యాంక్

హైదరాబాద్ ఆగస్టు 5,ప్రభాతవార్త: కోటి ఎకరాలకు సాగునీటి లక్ష్యంలో ప్రధానమైన ప్రాజెక్టుల్లో కాళేశ్వరం ఒకటి. దీని పూర్తికి అవసరమైన నిధులు మాత్రం సర్కారు వద్ద లేక తెగ సతమతవుతోంది. మహారాష్ట్రతో ఒప్పందం అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తెలంగాణ పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఇక దానిని పూర్తిచేయడంపై దృష్టి సారించింది. దీని కింద పలు ప్రాజెక్టుల స్థాయిని ఇప్పటికి పెంచుతూ పోతూ దీని అంచనా వ్యయం ఊహకందని విధంగా పెరుగుతూనే ఉంది. ఇప్పటి లెక్కల ప్రకారం దీని అంచనా వ్యయం రూ.ఒక లక్ష కోట్లకు చేరుకుంటోంది. ముందు నిర్ణయించిన అంచనాలు భారీగా పెరగడంతో పూర్తిగా నిధులను భరించే పరిస్థితి ప్రభుత్వానికి లేక పోవడంతో నిధుల సమీకరణ కోసం కాళేశ్వరం కారొ ్పరేషన్‌ను ఏర్పాటు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన కార్పొరేషన్ కాళేశ్వరం పూర్తికి అవసరమైన నిధులను సేకరించే పనిని మొదలుపెట్టింది ఇన్ని నిధులను ఇంత తక్కువ వ్యవధిలో సర్కారు సమకూర్చడం కష్టమని భావించి అవసరమైన నిధుల సమీకరణ కోసం కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్ కొలువు దీరిన వెంటనే వివిధ బ్యాంకుల వద్ద రుణాలు పొందే ప్రయత్నాలను ≫2

డ్రగ్స్ విచారణలో ఇక

రెండో ఎపిసోడ్

ఆబ్కారీ శాఖ కస్టడీకి డచ్ స్మగ్లర్ కమింగా... ఐటి కంపెనీల ప్రతినిధులకు తాఖీదులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సిట్

ఖరీదైన డిఎంటి డ్రగ్ నగరంలో భారీగా సరఫరా చేసినట్లు సిట్‌కు ఆధారాలు

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మాదకద్రవ్యాల మాఫియా వ్యవహారంలో రెండవ ఎపిసోడ్ మొదలైంది. ఈ వ్యవహారంలో మొదటి దఫా విచారణలో డ్రగ్స్ మాఫియా డాన్ నైజీరియాకు చెందిన కెల్విన్ మార్కన్సన్ అలియాస్ కెల్విన్‌ను అతని ముఠాను సుదీర్ఘంగా విచారించిన అబ్కారీ శాఖ ఈ సందర్భంగా వారి నుంచి లభించిన సమాచారం ఆధారంగా టాలీవుడ్‌కు చెందిన ప్రముఖులతో పాటు మరికొందరు వ్యాపారులను విచారించడం తెలిసిందే. కాగా ఇదే కేసులో రెండవ దఫా విచారణలో భాగంగా నెథర్లండ్స్ (డచ్)కు చెందిన మైక్ కమింగాను అబ్కారీ శాఖ అధికారులు మూడు రోజుల దర్యాప్తు నిమిత్తం శనివారం నా డు కస్టడీలోకి తీసుకున్నారు. ఏడేళ్లుగా హైదరాబాద్‌లో అక్రమంగా వుంటూ ఇక్కడి అమ్మాయిని వివాహం చేసుకుని ఒక బిడ్డకు తండ్రి కూడా అయిన కమింగా నగరం లోని పలు ఐటి కంపెనీలకు మాదకద్రవ్యాలు సరఫరా చేశాడని ఇప్పటికే తేల్చిన అబ్కారీ శాఖ ఇందులో భాగంగా ఆయా కంపెనీల నిర్వాహకులకు తాఖీదులు ఇచ్చేం దుకు సిద్ధమవుతోంది. కమింగా మూడు రోజుల కస్టడీ తరువాత అతని నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఐటి కంపెనీల నిర్వాహకులకు తాఖీదులు అందే వీ లుందని తెలుస్తోంది. మరోవైపు నగరంలోని తన కస్టమర్లకు కమింగా ఖరీదైన డిమిథైల్ ట్రిప్టామైన్ (డిఎంటి) అనే మాదకద్రవ్యాన్ని పెద్ద ఎత్తున సరఫరా చేసినట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా వెలుగు చూసిన మాదకద్రవ్యాల మాఫియాపై అబ్కారీ శాఖ విచారణ రెండవ అంకానికి చేరింది. డ్రగ్స్ మాఫియాలో అబ్కారీ శాఖ మొత్తం మీద మూడు ముఠాలను పట్టుకోవడం తెలిసిందే. ఇందులో మొదటిది నైజీరియన్ కెల్విన్ ముఠా కాగా రెండవది హైదరాబాదీ పీయూష్ ముఠా. మూడవ ముఠా డచ్ దేశస్తుడు కమింగా గ్యాంగ్. ఇందులో కెల్విన్ ముఠాకు సంబంధించిన విచారణ పూర్తవడం విదితమే. ఈ ముఠా ఇచ్చిన సమాచారం ఆధారంగా టాలీవుడ్‌కు చెందిన ప లువురితో పాటు కొందరు వ్యాపారులు, పలు కార్పొరేట్ పాఠశాలల నిర్వాహకులను విచారించిన అబ్కారీ శాఖ ఇదే సమయంలో డ్రగ్స్‌కు అలవాటు పడ్డ పలువురు వి ద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చింది. కెల్విన్ ముఠా విచారణ తరువాత ఈ కేసులో నిందితులుగా వున్న వారిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు ≫2





శనివారం పార్లమెంటు భవనంలో ఓటు వేస్తున్న ప్రధాని మోడీ, కాంగ్రెస్ చైర్ పర్సన్ సోనియా గాంధీ



ఉపరాష్ట్రపతి ఓటింగ్‌లో పాల్గొన్న అనంతరం ఎంపి చిరంజీవితో సెల్ఫీ దిగుతున్న ఎంపి కవిత



ఓటేయడానికి వచ్చిన ఎంపీలు డింపుల్, రేఖ

ఉపరాష్ట్రపతి వెంకయ్య

≫ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ముకుల్ పాండే మీడియాకు వెల్లడిస్తూ, పోలైన 11 ఓట్లు చెల్లలేదని, చెల్లుబాటైన 760 ఓట్లలో ఎన్‌డిఏ అభ్యర్థి వెంకయ్య నాయుడు 516 ఓట్లు సాధించగా, విపక్ష యుపిఏ, వామపక్షాల అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ 244 ఓట్లుమాత్రమే సాధించడంతో మూడింట రెండు వంతులు సాధించిన అధికార అభ్యర్థి వెంకయ్య నాయుడు 272 ఓట్ల ఆధిక్యతతో ఉపరాష్ట్రపతిగా గెలుపొందినట్లు ఆయన ప్రకటించారు.

తొలి నుంచి మెజార్టీపైనే దృష్టి

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా వచ్చిన ఓట్ల ఆధారంగా లెక్కించిన బిజెపి పెద్దలకు వెంకయ్యనాయుడును ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే ఆతని విజయం ఖరారు చేసుకున్నారు. అయితే విపక్షాలు గాంధీ వారసుడిని తెరపైకి తేవటంతో కొంత ఇబ్బంది కరపరిణామమే అయినా వెంకయ్య వ్యక్తిత్వం, మోడీ, అమిత్‌షాల చతురతతో పాటు పార్టీలమద్దతుగా నిలవటం ఖాయమని నిర్ణయించిన నేతలు, ఎన్‌డిఏలోని ఎంపీలంతా హాజరయ్యేలా చూడటంతో పాటు గత తప్పిదాలు పునరావృతం కాకుండా మాక్ పోలింగ్ నిర్వహించి చర్యలు తీసుకోవటం కలసివచ్చిన అంశంగా చెప్పొచ్చు.

అందరికీ కృతజ్ఞతలు


తన విజయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. ట్విట్టర్లో ఈ సందర్భంగా ఆయన పలు ట్వీట్లు చేస్తూ, దేశ రాజ్యాంగాన్ని అనుక్షణం గౌరవిస్తూ, నిబంధలను అనుసరించి విధులను గౌరవ ప్రదంగా నిర్వహిస్తానని, సమర్థవంతంగా పనిచేసి ప్రజల శ్రేయస్సుకు నిత్యం కృషి చేసానంటూ ఆయన ట్విట్లర్లో హామీ ఇచ్చారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తను ఊహించని స్థాయికి ఎదిగేలా చేసిన పార్టీలనేతలకు, ప్రధాని మోడీకి కృతజ్ఞుడినని, దేశ అధ్యక్షుడికి అన్ని విధాలా సహాయకుడిగా ఉంటూ, ఎగువసభ గౌరవాన్ని పెంచేలా వ్యవహరిస్తానని అన్నారు వెంకయ్య.

శ్రీమతికో బహుమతి

మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన తన భర్త వెంకయ్యనాయుడుని ఆయన కుటుంబసభ్యులు అభినందనలతో ముంచెత్తారు. ఆయన భార్య ఉష వెంకయ్య ఆలింగనం చేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆమెభర్తకు పాదాభివందనం చేసారు. కాగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సైతం తనగెలుపు తన శ్రీమతికి బహుమతిగా అందిస్తున్నానని వ్యాఖ్యానిస్తూ ఆమె నోటికి తీపినందించారు.

ఆత్మ సంతృప్తి మిగిలింది

ఉపరాష్ట్రపతి ఎన్నికలలో విపక్షాలు కలసికట్టుగా ఉంచాలన్న తన అంచనాకు తగ్గట్టే జరిగిందని యుపిఎ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ అన్నారు. ఓటమి కన్నా



ఉపరాష్ట్రపతి అయిన ఉషాపతి

తన అంచనా నిజమైనందుకు పూర్తి సంతృప్తి కలిగినట్లు వివరిస్తూ, తనపై ఉపరాష్ట్రపతి ఎన్నికలలో విజయం సాధించిన వెంకయ్యనాయుడు కు ఆయన అభినందనలు తెలియజేస్తూ, వెంకయ్యనాయుడు తన ప్రతిభాపాటవాలతో, విభిన్న అభిప్రాయాలను గౌరవిస్తూ సరికొత్త బాధ్యతల నిర్వహణలో నెగ్గుకు రాగలరన్న నమ్మకం తనకుందని వ్యాఖ్యానించారు. తనకు ఓటేసిన ఎంపీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు గాంధీ.

ప్రధాని శుభాకాంక్షలు

జాతి నవనిర్మాణానికి కట్టుబడి పనిచేయగల నిబద్ధతగల నేత వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావటం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ హర్షం ప్రకటించారు. ఆయన పదవీ కాలమంతా ఆదర్శాలకు నెలవుగా ఉండాలని ఆశిస్తున్నట్లు ప్రధాని తన ట్విట్టర్లో పలుట్వీట్లు చేసారు. ఈ దేశానికి అంకిత భావం, కర్తవ్య నిష్ఠ ఉన్న వ్యక్తి ఉపరాష్ట్రపతి కావటం ఆనందించదగ్గ పరిణామమని పేర్కొన్నారు.

ఇది రైతు విజయం

ఈ దేశంలోని సాధారణ రైతు బిడ్డ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావటం అభినందనీయమన్నారు బిజెపి ఉపాధ్యక్షుడు అమిత్‌షా. ఇది ప్రతి చిన్న రైతు విజయంగానే తను భావిస్తున్నానని, ఇక అపారజ్ఞానం, అనుభవజ్ఞుడైన ఉపాధ్యక్షుడి నేతృత్వంలో పెద్దల సభలో అనేక రైతాంగ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని వ్యాఖ్యానించారు. వెంకయ్య ఎన్నిక రాజ్యసభకు సరికొత్త ఆస్తిలా ఉంటుందని తను భావిస్తున్నట్లు చెప్పారు అమిత్‌షా.

11న ప్రమాణ స్వీకారం

ఈనెల 10వ తేదీతో ప్రస్తుత ఉపరాష్ట్రపతి అన్సారీ పదవీ కాలం పూర్తి కానున్నందున 11వ తేదీన ఈ దేశ 13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. గెలుపు పట్ల బిజెపి, ఎన్‌డిఏ వర్గాలలో హర్షం వ్యక్తమవుతోంది.

వారం - వర్జ్యం

6-8-2017 ఆదివారం

హేవళంబి నామ సంవత్సరం

దక్షిణాయనం, శ్రావణమాసం శుక్లపక్షం

చతుర్దశి రా. 9.45

ఉత్తరాషాఢ రా. 2.21

రా. సా. 4.30-6.00

దు. సా. 4.47-5.38

వ. ఉ. 8.54-10.38

న్యాయ పోరాటం!

≫ చేశారు. ఇదిలా ఉండగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం తెలంగాణ ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 2.30 లక్షల కోట్ల పనులు జరుగుతున్నాయనీ, సంక్షేమ పథకాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై 18 శాతం పన్ను వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేంచామని చెప్పారు. ఈపన్నును 12 శాతానికి తగ్గించడానికి ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ అంగీకరించారని ఆయన తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులపై జీఎస్టీ తగ్గింపును ఆలోచిస్తామన్నారు. టెక్స్‌టైల్ రంగంలోని జాబ్‌వర్క్స్ ట్యాక్స్‌ను 5 శాతం తగ్గించమని కోరామన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ 21వ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరగా..జైట్లీ అంగీకరించారని కేటీఆర్ పేర్కొన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణపనులు శనివారం పరిశీలిస్తున్న సీనియర్ ఐఎఎస్‌లు

భూగర్భ పంప్‌హౌజ్ నిర్మాణ పనులు పరిశీలించిన ఐఎఎస్‌లు

ప్రభాతవార్త ప్రతినిధి-కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును శనివారం సీనియర్ ఐఎఎస్ అధికారుల బృందం సందర్శించింది. పనులు జరుగుతున్న తీరును క్షున్నంగా పరిశీలించి అనేక సందేహాలు నివృత్తిచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజి 8 పనులను కోమటిబండ వద్ద మిషన్ భగీరథ ప్రాజెక్టును చూసి పనివిధానంపై ఆరా తీసారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన భూగర్బ పంపుహౌజ్‌ను, సర్జ్‌పూల్, ట్విన్‌టన్నెల్స్, 400 కెవి సబ్‌స్టేషన్, డెలివరి సిస్టమ్, మేన్స్, గ్రావిటి కెనాల్స్ పనితీరు నాణ్యత ప్రమాణాలు అన్ని కోణాలలో పరిశీలించారు. పనులు చేపట్టిన మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ సిబ్బందిని అభినందించారు. సర్జ్‌పూల్ టన్నెల్‌కు ఉపయోగిస్తున్న యంత్రసామాగ్రి సిబ్బంది సంఖ్య ఎంతకాలంనుండి పనులు జరుగుతున్నాయి ఎప్పటి వరకు పూర్తవుతాయి అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిఎం కెసిఆర్ నిరంతరం ఈ ప్రాజెక్టుల విషయాన్ని పర్యవేక్షిస్తుండటంతో ఆసక్తి పెరిగి సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. టెక్నికల్ వివరాలు వాటి ఉపయోగాలపై అనేక అంశాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ట్రయల్‌రన్ నవంబర్ చివరి వరకు ప్రాజెక్టు నిర్మాణం జులై 2018 వరకు పూర్తవుతుందని నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్‌కె జోషి వివరించారు. జిల్లా కలెక్టర్ సర్పరాజ్ అహ్మద్ కాలువ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ సమస్యలు ఉన్నాయని నెలరోజుల్లో దానిని పూర్తిచేసామని పంపుహౌజ్‌నుండి 5 నుండి 7 కి.మీ పాటు నీటిని తరలించి వరదకాలువకు చేర్చుతామని అక్కడినుండి ప్రాజెక్టుల్లోకి నీటిని తరలించి నిల్వచేస్తామని తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:112 DrawDate on:05/08/17

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.10,000/- S 119513	1st Prize Rs.10,000/- K 399387
2nd Prize Rs.7,000/- 49937	2nd Prize Rs.7,000/- 97613
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
02700 08812 20710 25845 34483	08937 37135 60917 75419 78135
45683 48718 60923 71680 89149	82364 83082 85167 98728 99650
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0467 1593 2671 2712 4865 6283 6680	1696 2265 2926 3638 3755 6713 8703
8096 9367 9839	8953 9096 9941
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1299 1586 2192 3706 5332 6628 7215	0098 0272 0278 1012 1691 1840 2044
7502 8040 8290	2518 7495 8977
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0056 1386 2897 4760 6551 7774 8939	0284 2236 3685 4978 6205 7913 9272
0130 1471 2987 4816 6740 7886 8990	0440 2237 3712 5127 6215 8046 9350
0362 1537 3098 4885 7016 8014 8992	0563 2254 3827 5378 6380 8086 9360
0392 1667 3157 4889 7093 8113 9141	0766 2277 3841 5491 6490 8217 9373
0505 1764 3271 5020 7186 8295 9260	0839 2404 3868 5521 6525 8289 9404
0513 1833 3372 5166 7306 8308 9327	0934 2457 3869 5567 6803 8358 9634
0702 1909 3465 5427 7319 8334 9460	0978 2504 3919 5602 6878 8645 9671
0730 1913 3616 5496 7361 8487 9516	1252 2738 4205 5722 7096 8659 9692
0733 1932 3623 5535 7382 8580 9586	1348 3117 4292 5725 7104 8661 9746
0925 2010 3689 5961 7430 8692 9969	1390 3183 4672 5744 7175 8993 9954
1126 2328 4384 6018 7443 8751	1615 3207 4691 5792 7206 9109
1179 2370 4439 6094 7508 8756	1788 3338 4705 5813 7220 9118
1233 2529 4642 6149 7613 8835	1805 3343 4721 5901 7371 9143
1314 2660 4693 6331 7671 8882	2102 3633 4726 6015 7379 9234
1364 2714 4714 6410 7717 8910	2177 3639 4903 6101 7391 9263

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:112 DrawDate on:05/08/17

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.10,000/- R 004333	1st Prize Rs.10,000/- D 669764
2nd Prize Rs.7,000/- 12183	2nd Prize Rs.7,000/- 91000
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
01184 20796 21540 35806 41966	05817 12391 16268 17926 46933
53440 68648 91942 92917 94588	51916 67585 88481 90424 94064
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0807 2990 4526 4662 4940 5655 6148	1579 2656 2767 3075 4873 5759 6080
7395 8085 9342	6545 6929 8865
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2238 2406 2432 3570 3711 4304 5193	0598 0840 0983 1829 1898 2213 3765
6123 7904 8832	6854 6913 7961
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0172 1783 3404 4529 5789 7140 8678	0041 1035 2626 4220 6034 7888 9322
0408 1817 3421 4536 5799 7271 8732	0114 1152 2891 4242 6207 8270 9386
0439 1962 3459 4622 5907 7609 9040	0163 1258 2927 4285 6399 8303 9521
0451 2025 3583 4641 6077 7700 9041	0235 1526 3156 4448 6564 8433 9757
0486 2367 3708 4946 6089 7830 9095	0305 1530 3231 4607 6706 8441 9790
0544 2426 3741 4966 6170 7907 9316	0334 2115 3295 4608 7031 8443 9858
0659 2509 3766 5129 6372 7909 9470	0337 2164 3357 4620 7032 8511 9911
0780 2695 3769 5130 6401 7920 9474	0378 2175 3441 4638 7173 8632 9977
0856 2722 3837 5260 6461 7923 9686	0447 2181 3512 4884 7247 8826 9980
0890 2737 3858 5360 6537 8032 9814	0536 2307 3549 4901 7392 8982 9994
1352 2995 3905 5370 6726 8203	0676 2340 3557 5108 7411 9064
1384 3154 3912 5395 6739 8219	0886 2394 3719 5143 7416 9105
1424 3218 4040 5563 6741 8450	0906 2419 3986 5246 7433 9178
1502 3286 4119 5776 7005 8483	0932 2483 4180 5943 7507 9182
1644 3306 4374 5787 7078 8666	0943 2486 4185 5981 7792 9231

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:112 DrawDate on:05/08/17

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.10,000/- T 717104	1st prize Rs.10,000/- N 110321
2nd Prize Rs.7,000/- 15821	2nd Prize Rs.7,000/- 22923
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
12596 18087 20263 27298 40436	02023 06668 19804 41513 45317
42137 43306 79712 80616 89263	65754 67877 75463 76842 82477
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0002 1135 1208 4094 5090 6082 7641	0772 0791 0930 3759 5095 5216 5850
7666 8551 9037	7107 7633 7936
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0396 0415 0639 0795 1368 3384 3736	0387 1089 1956 3076 5226 5837 6721
3945 4092 6885	6853 8228 9168
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0009 1178 2870 4227 5235 6729 8702	0025 1492 2962 4684 6067 7410 9181
0213 1320 2938 4229 5244 6851 8735	0104 1715 2982 4749 6183 7421 9184
0279 1470 2945 4231 5323 7394 8911	0237 1732 3014 4817 6535 7799 9296
0300 1763 2964 4289 5364 7472 9086	0389 1744 3045 4818 6585 7847 9414
0339 2125 3048 4340 5615 7689 9151	0635 1889 3241 4826 6698 7944 9444
0400 2170 3096 4364 5622 7705 9287	0681 2032 3253 5037 6732 7956 9506
0407 2312 3151 4376 5840 7806 9340	0758 2155 3539 5054 6746 8184 9706
0664 2377 3392 4413 5892 7871 9699	0829 2169 3753 5335 6761 8227 9750
0792 2496 3704 4544 5931 7885 9815	0892 2174 3916 5393 6846 8368 9892
0804 2511 3758 4586 5932 7908 9975	1007 2200 4123 5544 6887 8594 9983
0878 2535 3913 4708 5985 8052	1028 2427 4138 5651 6902 8935
0986 2592 4007 4842 6182 8265	1038 2494 4278 5685 6959 8972
1047 2608 4068 4955 6249 8300	1098 2587 4296 5703 7139 8989
1054 2691 4121 5065 6506 8571	1408 2898 4533 5857 7225 9152
1114 2763 4221 5222 6719 8673	1475 2922 4535 6026 7312 9179

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:112 DrawDate on:05/08/17

KUMARAN SERIES	VISHNU SERIES
1st prize Rs.10,000/- K 061289	1st prize Rs.10,000/- V 413994
2nd Prize Rs.7,000/- 55854	2nd Prize Rs.7,000/- 78050
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
09536 25803 28791 35962 41346	28569 42054 52871 62664 64729
46569 59899 60793 66412 69049	66142 70458 84435 93722 97294
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0740 1693 2651 4405 4836 5091 5625	1105 4204 5083 5373 7045 7335 8625
6335 7176 9783	8879 9247 9400
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0274 1748 1945 2777 3002 5267 8455	0540 1963 1972 4947 7258 7762 8280
8779 8808 9222	8629 9564 9603
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0042 1221 2865 4354 6156 7352 8906	0029 1735 3505 4577 5650 7454 8836
0082 1750 2887 4584 6250 7356 8936	0083 1787 3742 4647 5755 7567 8931
0160 1809 2896 4848 6278 7402 9128	0218 1907 3749 4797 5795 7579 8995
0186 1988 2902 4880 6323 7558 9226	0430 1957 3756 4830 5847 7584 9142
0198 2055 3069 4894 6336 7884 9290	0483 1983 3804 4856 6003 7640 9413
0442 2123 3209 4896 6499 7946 9405	0522 2079 3828 4908 6152 7678 9423
0481 2162 3479 5057 6521 8122 9546	0678 2543 3874 4992 6267 8034 9576
0514 2240 3636 5072 6534 8128 9558	0732 2652 3887 5011 6475 8143 9646
0557 2313 3662 5236 6550 8388 9913	0828 2835 3931 5122 6479 8283 9925
0627 2353 3776 5488 6617 8409 9929	0935 2966 4006 5207 6672 8394 9985
0699 2387 3891 5870 6686 8668	1199 3060 4054 5266 6676 8477
0798 2408 3926 5972 6714 8726	1498 3124 4438 5328 6859 8582
0853 2622 4052 5980 6862 8761	1545 3347 4481 5357 7204 8639
0880 2636 4199 5994 6906 8788	1595 3370 4530 5550 7256 8729
1167 2680 4332 6008 7282 8831	1689 3447 4546 5609 7301 8762

ఘోర రోడ్డుప్రమాదంలో స్పెయిన్ దేశీయుల దుర్మరణం

ఐదుగురి మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

చిత్తూరు జిల్లా మదనపల్లెలో ఘటన



శనివారం మదనపల్లె రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనం

మదనపల్లె /పుంగనూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఎక్కడో జన్మించిన విదేశీయులు సేవ కోసం వచ్చి మృత్యులోకంలోకి చేరుకొన్నారు. అతివేగంగా వచ్చిన కంటైనర్ విదేశీ యులు ప్రయాణిస్తున్న టెంపో ట్రావెలర్‌ను ఢీ కొనడంతో డ్రైవర్ సహా నలు గురు దుర్మరణం చెందగా ఈ సంఘటన శనివారం చిత్తూరుజిల్లా మదనపల్లె సమీపంలో చోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో నలుగురు స్పెయిన్ దేశీయులు మృతి చెందగా, అనంతపురం జిల్లాకు చెందిన డ్రైవర్ మృతి చెందాడు. సేవ కార్యక్రమంలో భాగంగా ఇండియాకు వచ్చిన స్పెయిన్ దేశస్థులు ప్రమాదంలో చనిపోవటం పలువురిని కలిచివేసింది. ప్రమాదం జరిగిన కొద్దిక్షణాల్లోనే జిల్లా అధికారులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. గాయపడిన 7 మందిని బెంగళూరులోని కొలంబియా ఏషియన్ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. స్పెయిన్ దేశంకు చెందిన మెరియానివేస్ (62), పెరోజ్‌మెరినో వీసెంట్ (50), ఫ్రెన్స్‌కో (31), మోరోనా జోసఫా (65), ఏజెంల్ డొమింగ్ పెరజ్, మరియా రాసియో చాకోన్, క్రిస్టనో రోడ్రిగ్జ్ రీయాస్, మరియా డోలర్స్ బేర్నల్ పచేకో, డిలా పాబ్ గొజాలేజ్, శానిటిగో బార్క్యెజ్, కన్సీపియోస్ ఫ్రాన్సిస్కో బార్క్యెజ్, క్రిస్టియాన్ గొజలేజ్, ఇసాబేల్ మరియా వాల్లెస్లాలు స్పెయిన్‌లోనే రిసర్చ్ స్కాలర్స్‌గా విద్యాభ్యాసం పూర్తిచేశారు. వీరంత ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఇండియాలో ఆర్‌డిటి సేవా సంస్థ చేస్తున్న విద్య, వైద్య సేవలను అధ్యయనం కోసం అనంతపురంకు విచ్చేశారు. టూరిస్ట్ వీసాపై ఇండియాకు రావటం జరిగింది. వీరందరూ ఆగష్టు 1వ తేది బయలుదేరి అనంతపురం జిల్లా బంతనపల్లి వద్ద వున్న రూరల్ డెవెలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) సెంటర్‌కు విచ్చేశారు. అక్కడ సంస్థ చేసే సేవా కార్యక్రమాలను పూర్తిగా తెలుసుకున్నారు. రెండు రోజుల పాటు అక్కడే వున్న వారు టెంపోట్రావెల్స్‌లో తమిళనాడు రాష్ట్రం పాండుచ్చేరికి బయలుదేరారు. అనంతపురంకు చెందిన సాధిక్‌ఆలీ (40) డ్రైవర్‌గా వెళ్లటం జరిగింది. మదనపల్లె మీదుగా వెళ్లుతున్న టెంపోట్రావెల్‌ను పుంగనూరు మండలం ఏతాలవంక వద్ద ఎదురుగా వస్తున్న గూడ్స్ కంటైనర్ ఢీకొంది. ఈప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, 9 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా, ఒకరూ, వైద్యులు చికిత్సలు చేస్తుండగా మరకరు మృతి చెందారు. మిగిలిని వారికి తీవ్రగాయాలైయ్యాయి. గాయపడిన వీరిని ఏరియా ఆసుపత్రికి తరలించగా, జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు మదనపల్లె ఇన్‌చార్జ్ డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి వీరిందని బెంగళూరులోని కొలంబియా ఏషియన్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్లు వైద్యులు తెలిపారు. పుంగనూరు సిఐ చంద్రశేఖర్, మదనపల్లెరూరల్ సిఐ మురళీధర్‌లు ఎస్‌ఐలు ఘటనాస్థలిని సందర్శించి కేసు నమోదు చేశారు.

రూ.10వేల కోట్లు

≫ ప్రారంభించింది. తొలుత కొన్ని బ్యాంకులు స్పందించి రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. ఇక నిధులు చకచకా వస్తాయని అని భావించిన తరుణంలో రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు మొహం చాటేసాయి. గతేడాది డిసెంబర్ నుంచి నిధుల కోసం కార్పొరేషన్ భారీ కసరత్తులు చేస్తూనే ఉంది. అయితే రెండు రోజుల క్రితం కాళేశ్వరంకు చెందిన ఒకటి రెండు పథకాలు, కొన్నింటి కాలువల ద్వారా వచ్చే ఏడాది జూన్ నాటికి నీరందించాలని ముఖ్యమంత్రి చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిలో శ్రీరాంసాగర్ స్థిరీకరణ పనులు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షించి అత్యవసర పనుల కోసం అర్జంటుగా రూ.10వేల కోట్లు అవసరమని తేల్చారు. ఈ నిధులను రుణంగా పొందేందుకు ప్రయత్నాలు చేయాలని చెప్పారు. దీంతో ఈ నిధుల సేకరణకు కాళేశ్వరం కార్పొరేషన్ ప్రయత్నాలు ముమ్మరం చేయడం మొదలుపెట్టింది.

గతంలో రూ.7500కోట్లు

గతంలో మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు బ్యారేజీల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల పనులకు బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నారు. ఆంధ్రాబ్యాంకు నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియంతో రుణం తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం మేరకు రూ.7500కోట్లు రుణం తీసుకుంది. ఇందులో భాగంగా తొలుత ఆంధ్రాబ్యాంకు రూ.6100కోట్లు ఇచ్చేందుకు అంగీకరించింది. దీనిలో రూ.1300కోట్ల రుణం మంజూరు కూడా చేసింది. ఆంధ్రాబ్యాంక్ అనంతరం ఒక్కో బ్యాంకు రుణాలిచ్చేందుకు ముందుకు వచ్చి రుణాలు అందించాయి. దాదాపు తొమ్మిది బ్యాంకులు కాళేశ్వరం కార్పొరేషన్‌కు రుణాలను ఇచ్చాయి. రూ.7500కోట్లకు ఒప్పందం కుదుర్చుకోగా ఇందులో రూ.7400కోట్లు రుణం తీసుకున్నారు. మొత్తం 9బ్యాంకులు ఈ రుణాలు ఇచ్చేందుకు నిర్ణయించాయి. ఈ రుణానికి రూ.1200కోట్ల నుంచి రూ.1300కోట్ల వరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అసలును 2020 జూన్ 30వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు తీసుకున్న రుణాలను పరిశీలిస్తే.. ఆంధ్రాబ్యాంకు రూ.1300కోట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500కోట్లు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.590కోట్లు, విజయా బ్యాంకు రూ.600కోట్లు, దేనా బ్యాంకు రూ.660కోట్లు, ఇండియన్ బ్యాంక్ రూ.750కోట్లు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ రూ.1000కోట్లు, కార్పొరేషన్ బ్యాంకు రూ.1000కోట్లు, కెనరా బ్యాంకు రూ.1000కోట్లు రుణాలు మంజూరుచేశాయి. తిరిగి చెల్లించాల్సిన గడువు 12 సంవత్సరాలు కాగా సంవత్సరానికి నాలుగు వాయిదాలలో చెల్లించాలి. మొదటి రెండు సంవత్సరాలు రూ.444కోట్లు, తర్వాత ఆరు సంవత్సరాలు రూ.592కోట్లు, చివరి నాలుగు సంవత్సరాలు రూ.740కోట్లు చెల్లించాలి.

ఈ సారి పంజాబ్ వంతు

ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంక్ నేతృత్వంలోని కన్సార్టియంతో రూ.10వేల కోట్లు రుణం తీసుకోవాలని సర్కారు భావిస్తోంది. ఈమేరకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్సార్టియంతో ఆర్థికశాఖ అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం తీసుకోనున్న రుణంతో ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్ వరకు పనులను పూర్తి చేయాలని నిర్ణయించారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు మూడు బ్యారేజీలు, మూడు ఎత్తిపోతల పనులకు రూ.13,500కోట్లు ఖర్చు అవుతుంది.

వచ్చే ఏడాదిలోగానే ఈ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం కాళేశ్వరం కోసం ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ.6వేల కోట్లే కేటాయిస్తోంది. అందుకే ఆంధ్రాబ్యాంకు కన్సార్టియంతో రూ.7500కోట్లు రుణం తీసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్ వరకు పనులు పూర్తయితే కాని మేడిగడ్డ నుంచి మళ్లించే నీటిని వినియోగించుకోవడానికి అవకాశం లేదు. అంటే ముందుగా ఈ పనులు పూర్తి చేస్తే కాని తొలుత చేసిన పనుల ఫలితం సాకారం అవుతుంది. ఈ పనులను పూర్తి చేయడానికే ప్రభుత్వం ఇప్పుడు రూ.10వేల కోట్లు రుణం తీసుకోవడానికి కసరత్తులు మొదలుపెట్టింది.

ఇక రెండో ఎపిసోడ్

≫ చేసేందు కు సిద్ధమవుతున్న అబ్కారీ శాఖ ఇదే సమయంలో ఈ ముఠాతో సంబంధం వున్న ఆరోపణలతో విచారించిన వారిని సాక్షులుగా చూపాలని నిర్ణయించింది. ఈ ఉదంతం ఇలా వుండగా డ్రగ్స్ మాఫియా కేసులో రెండవ ముఠాకు నాయకుడుగా వున్న కమింగా వ్యవహారంపై అబ్కారీ శాఖ లోతుగా విచారించేందుకు నిర్ణయించి ఇందులో భాగంగా అతని నుంచి మరింత సమాచారం సేకరించేందుకు వీలుగా మూడు రోజుల కస్టడీకి తీసుకుంది. ఇటీవలే అరెస్టయిన కమింగా ప్రస్తుతం చంచల్‌గూడ జై ల్లో వుండడం తెలిసిందే. నగర శివార్లలోని నానక్‌రాంగూడలో ఖరీదైన విల్లాలో ఏడేళ్లుగా వుంటున్న కమింగా పాతబస్తీలోని బార్కాస్‌కు చెందిన ఓ మహిళను వివాహం చేసుకుని మూడేళ్ల కుమారుడికి తండ్రి కూడా అయ్యాడు. తన దేశం నుంచి డిఎంటి అనే ఖరీదైన మాదకద్రవ్యాన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చిన కమింగా దీనిని పలు ఐటి కంపెనీల నిర్వాహకులకు, ఉద్యోగులకు విక్రయించే వాడని అబ్కారీ శాఖ ఇప్పటికే తేల్చింది. డిఎంటి అనే మాదకద్రవ్యం ఎల్‌ఎస్‌డి, కొకైన్ కన్నా ఖరీదైనది కావడం గమనార్హం. డిఎంటి వాడకం డచ్ సహా కొన్ని దేశాల్లో చట్టబద్ధం కావడం కమింగా ముఠాకు కలిసి వచ్చిందని చెప్పాలి. నగరంలోని పలు ఐటి కంపెనీలకు సలహాదారుగా వున్న కమింగా ఒక కంపెనీలో భాగస్వామిగా కూడా వున్నట్లు అబ్కారీశాఖ విచారణలో వెలుగుచూసింది. ఐటిలో మంచి పరిజ్ఞానం కలిగివున్న కమింగా ఈ అంశాన్ని తనకు అనుకూ లంగా మలచుకుని తాను సలహదారుగా వున్న కంపెనీల ప్రతినిధులకు, నిర్వాహకులకు మాదకద్రవ్యాలను అలవాటు చేశాడని అబ్కారీ శాఖ భావిస్తోంది. కమింగాను అరెస్టు చేసిన తరువాత అతని సెల్‌ఫోన్‌లో 1500మంది సెల్‌ఫోన్ నంబర్లు వుండడాన్ని అబ్కారీశాఖ గుర్తించింది. ఈ నంబర్లన్నీ ఐటి కంపెనీలకు చెందిన బడా బా బులవేనని తెలుస్తోంది. ఈ నంబర్లను ఐదారేళ్లుగా కమింగా తరచూ వాడుతున్నట్లు కూడా సిట్ అధికారులు తేల్చారు. సాధారణంగా ఐటి కంపెనీల ప్రతినిధులకు మం చి జీతాలు వుంటాయనేది తెలిసిందే. మంచి జీతాలు అందుకునే వారిని ఒక పథకంప్రకారం ఎంచుకుని వారిని మాదకద్రవ్యాల ఉచ్చులోకి కమింగా లాగినట్లు అబ్కా రీ శాఖ భావిస్తోంది. కమింగా సెల్‌ఫోన్‌లో వున్న నంబర్లపై ఆరా తీసిన అబ్కారీ శాఖ ఇవన్నీ బడా బాబులవేనని, వీరితో పాటు కొందరు నిర్వాహకులు కూడా వున్న ట్లు తేల్చినట్లు సమాచారం. ఇందులో వెయ్యి మంది వరకు ఐటి ఉద్యోగులు కమింగాకు రెగ్యులర్ కస్టమర్లనీ అబ్కారీ శాఖ విచారణలో తేలినట్లు సమాచారం. వీరంతా వారంతరపు సెలవుల్లో కమింగాతో కలిసి మాదకద్రవ్యాలతో జల్సా చేసేవారని అబ్కారీ అధికారులు తేల్చినట్లు తెలుస్తోంది.

ఐటి కంపెనీల నిర్వాహకులు, ప్రతినిధులకు తాఖీదులు సిద్ధం చేస్తున్న అబ్కారీ శాఖ

ఇదిలావుండగా మాదకద్రవ్యాల స్మగ్లర్ డచ్ దేశానికి చెందిన కమింగా నుంచి వెల్లడైన సమాచారం, అతని మూడు రోజుల కస్టడీలో వెలుగు చూసే సమాచారం ఆ ధారంగా ఐటి కంపెనీలకు చెందిన పలువురు ప్రముఖులు, నిర్వాహకులకు తాఖీదులు ఇచ్చేందుకు అబ్కారీ శాఖ సన్నాహాలు చేయసాగింది. కెల్విన్ ముఠా విచారణ స మయంలో వెలుగు చూసిన సమాచారం ఆధారంగా టాలీవుడ్ ప్రముఖులు, కొందరు వ్యాపారులను విచారించినట్లుగానే కమింగా వ్యవహారంలో ఐటి కంపెనీల బడా బాబులను విచారించేందుకు అబ్కారీ శాఖ సిద్ధమవుతోంది. దీనిపై అబ్కారీ శాఖ ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వచ్చే వారం ఈ తాఖీదులు జారీ అ య్యే అవకాశాలున్నాయి. ఈ విచారణ కూడా సుదీర్ఘంగా కొనసాగే అవకాశాలున్నాయని సమాచారం.



శనివారం న్యూఢిల్లీలో వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురునేతలు

ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు విజయంపై

బిజెపి నేతల సంబరాలు

- బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్న నేతలు
- నేటి తరానికి స్ఫూర్తి వెంకయ్య: డాక్టర్ లక్ష్మణ్
- రైతుబిడ్డ ఉప రాష్ట్రపతి కావడంపై రైతుల్లో హర్షం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: విలువలతో కూడిన రాజకీయాలు చేయడంద్వారా దేశంలోని అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని వెంకయ్యనాయుడు రుజువు చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. శనివారం వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, బిజెపి అధ్యక్షుడిగా కేంద్ర మంత్రిగా విశేష పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే అత్యున్నత పదవుల్లో ఒకటైన భారత ఉప రాష్ట్రపతి పదవి చేపట్టడం పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం కలిగించిందన్నారు. బిజెపి శాసనసభాపక్షనేత జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబిడ్డ భారత ఉప రాష్ట్రపతి కావడంపట్ల దేశంలోని రైతులంతా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. వెంకయ్యనాయుడు భారత ఉప రాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారని ఆకాంక్షించారు. ఆయన క్రమశిక్షణ, సమయ పాలన, అకుంఠిత దీక్ష, అంకితభావం, కష్టపడే మనస్తత్వం, ముక్కుసూటితనం, పరిశోధన, ధైర్యంగా వ్యవహరించడం వెంకయ్యనాయుడు ప్రత్యేకతగా చెప్పారు. ఆయన అనుభవాన్ని మేళవించి దేశానికి సేవ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. తమకు గురుతుల్యులైన వెంకయ్యనాయుడు విశిష్ట పదవి అలకరించేందుకు అత్యధిక ఓట్లతో గెలిపించేందుకు కృషిచేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినేతగా, యువజననేతగా రాజకీయ జీవితాన్ని ఆరంభించి దేశానికి విశిష్టసేవలు అందించారని కొనియాడారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి, నల్లధనం హింసా రాజకీయాలు, పాతుకుపోయిన సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసేవిధంగా అడుగులు వేయాలని, భారతదేశ రైతుల భవిష్యత్తుకు విశ్వాసం కల్పించి.. వారి సంక్షేమానికి విశేష కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సురేష్, బిజెపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు.



శనివారం వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పెద్దఎత్తున సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నేతలు, కార్యకర్తలు

ఉప రాష్ట్రపతి ఓటింగ్‌కి ఎంపీల డుమ్మా

- పార్లమెంట్‌కు దూరంగా తృణమూల్ సభ్యులు
- కాంగ్రెస్, బిజెపిల నుంచి చెరి ఇద్దరు గైర్హాజర్

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అత్యంత ప్రతిష్టాకరంగా జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలలో అనివార్య కారణాలతో గైర్హాజరైన పార్లమెంటు సభ్యులు 14 మంది. వీరిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మౌసమ్ నూర్, రాణీనరా, బిజెపికి చెందిన విజయ్ గోయల్, సన్వర్‌లాల్ జాట్ ఉన్నారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిలో తపస్‌పాల్, ప్రతిమా మోండాల్, అభిషేక్ బెనర్జీ, కున్వల్‌కుమార్ ఘోష్, పిఎంకె అధినేత అన్బుమణిరామ్‌దాస్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఉద్యానరాజే భోంస్లే, ఐయుఎంఎల్ పార్టీకి చెందిన పికె కన్హల్లి కుట్టి, అబ్దుల్ వహాబ్‌తోపాటు స్వతంత్రులైన అనూఘా, నబాకుమార్ సరానియా ఉండటం విశేషం. అయితే వీరి గైర్హాజరుకు సంబంధించిన కారణాలు తెలియరాలేదు. ఈ సభ్యుల గైర్హాజరు కారణంగానే పోలింగ్ 98.21గా నమోదైనట్లు ఎన్నికల అధికారులు మీడియాకు తెలిపారు.

‘ఉప రాష్ట్రపతి పదవికి వెంకయ్య వన్నె తెస్తారు’

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: దేశంలో రెండో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎం.వెంకయ్యనాయుడు విజయం సాధించారు. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికైన వెంకయ్యనాయుడికి అభినందనలు వెల్లువెత్తాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఆయన వన్నె తెస్తారని, ఆయన పదవికి సరైనవ్యక్తి అంటూ కొనియాడారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరావుసైతం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ ఈ సందర్భంగా వెంకయ్యనాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ చైర్మన్‌గా తెలుగువ్యక్తి ఉండటం మొత్తం తెలుగు ప్రాంతానికే గర్వకారణమని జగన్ అన్నారు.

వెంకయ్యకు అభినందనలు వెల్లువ

ఎన్‌డిఎ, యుపిఎ పక్షాల పోటాపోటీ
శుభాకాంక్షలందించిన పలు రాష్ట్రాల సిఎంలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఉప రాష్ట్రపతి ఎన్నికలలో విజయం సాధించిన ఎం.వెంకయ్యనాయుడుపై దేశవ్యాప్తం గా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అధికార బిజెపి, నేతృత్వంలోని ఎన్‌డిఎ మిత్ర పక్షాలతో పాటు యుపిఎ భాగస్వామ్యపక్షాలుసైతం వెంకయ్యనాయుడుకు అభినందనలత ముంచెత్తుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సమర్థనేత వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికలలో గెలుపొందినందుకు అభినందనలు. రాజ్యసభ మరింత సమర్థవంతమైన చర్చలకు ఆయన నేతృత్వంలోవేదిక కానున్నందుకు ఆనందంగా ఉంది **- కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ,** భారత ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు జీ మీకు అభినందనలు. మీ పదవీ కాలంలో రాజ్యసభలో ప్రజాస్వామ్య విధానలు మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నా, మీ అపార పార్లమెంటరీ అనుభవం, రాజ్యాంగ విజ్ఞానం ఇందుకు అన్ని విధాలా మీకు సహాయ పడుతుందని ఆశిస్తున్నా **- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,** వెంకయ్యనాయుడు జి ఉపరాష్ట్రపతిగా ఎదిగిన మీకు శుభాభినందనలు **- సదానందగౌడ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి,** ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకి అభినందనలు, మీ సుదీర్ఘ అనుభవం, సరికొత్త భారతావని ఆవిష్కరణకు కలసివచ్చేలా ఉంటుంది. మీ బాధ్యతలతో దేశం అభివృద్ధి చెందటం ఖాయం **- ఝార్ఖండ్ ముఖ్యమంత్రి రఘువీర్‌దాస్,** నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యకు శుభాకాంక్షలు **- బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్,** ఈ ఎన్నికలలో గెలుపొందిన వెంకయ్యనాయుడుని రాజ్యసభ చైర్మన్‌గా ఆహ్వానిస్తున్నా **- మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం,** కొత్త ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుగారికి అభినందనలు, నిర్దిష్ట లక్ష్యాలకోసం పోటీచేసి హుందాగా పోరాడిన యుపిఎ అభ్యర్థి గాంధీతీరు ప్రశంసనీయం **-పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,** సరికొత్త బాధ్యత నిర్వహణలో వెంకయ్యనాయుడు విజయం వంతం కాగలరు, ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఆయనకు శుభాకాంక్షలు **- ఒడిషా సిఎం నవీన్ పట్నాయిక్**



న్యూఢిల్లీలో శనివారం పార్లమెంటులో ఓటువేయడానికి క్యూలో నిలబడిన కేంద్ర మంత్రులు, ఎంపిలు



న్యూఢిల్లీలో శనివారం పార్లమెంటులో ఓటువేయడానికి వస్తున్న రాహుల్‌గాంధీ, సుబ్బరామరెడ్డి, మురళీమోహన్ తదితరులు

తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇన్‌ఛార్జి రామచంద్ర కుంతియాను కలిసిన నేతలు

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నూతనంగా నియమితులైన రామచంద్ర కుంతియాను కాంగ్రెస్ నేతలు శనివారం ఢిల్లీలో కలుసుకున్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రావు గౌడ్, నాగయ్య, నిరంజన్, వెంకటస్వామి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద తదితరులు కలిసిన పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కుంతియా సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రావాలని ఆకాంక్షించారు.

అత్యున్నత పీఠంపై ‘సింహపురి సింహం’

నేడు నెల్లూరులో ఘనంగా సన్మానం

ఎం.వి.చంద్రశేఖర్-నెల్లూరు

ఆయన మాట ప్రత్యర్థులకు తూట.. ఆయన ఉపన్యాసబాణికి అధికారపక్షమైన, ప్రతిపక్షానికైనా ముచ్చమటలు పట్టాల్సిందే.. పాఠశాలనుంచి పార్లమెంట్ వరకు ఆయన ఉపన్యాసం గంగాప్రవాహంలా ప్రవహించింది.. అదే ఆయనను జిల్లాలోని కుగ్రామమైన చవటపాళెంనుంచి ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లింది. రాజకీయ చరిత్రలేనికుటుంబం.. ఎక్కడుందోతెలియని ఒకుగ్రామం చవటపాలెంలోపుట్టి ఢిల్లీకిచేరారు. బిజెపి అగ్రనేతలు వాజ్‌పాయ్, అద్వానీలు తరఫున నగర వీధుల్లో మైక్ ప్రచారం చేసిన ఒక సామాన్య కార్యకర్తగా వెంకయ్యనాయుడు వారిసరసన కూర్చుని అత్యున్నతమైన జాతీయ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కేంద్ర మంత్రి పదవులను పొంది సింహపురి కీర్తిని నలు దిశలా వ్యాపింపజేశారు. జాతీయఅధ్యక్ష పదవిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా సింహపురి గర్వపడితే దక్షిణ భారతంలో ప్రప్రథమమైన వ్యక్తిగా రికార్డు నెలకొల్పారు. శనివారంజరిగిన ఉపరాష్ట్రపతిఎన్నికల్లో విజయపతాక ఎగురవేసి భారత 13వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. దీంతో సింహపురిలో సంబరాలు చేసుకున్నారు. రేపు నెల్లూరులో ఉప రాష్ట్ర పదవి చేపట్టిన వెంకయ్యనాయుడుకు పౌరసన్మానం జరుగనుంది. ఎన్‌డిఎ తరఫున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికై అగ్రనేతలతో నేడు నామినేషన్‌నుదాఖలు చేయనుండడంతో సింహపురి ముద్దుబిడ్డకు అభినందనల వెల్లువల సంబరాలు మిన్నంటాయి. భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డిఎ తరఫున సింహపురి ముద్దుబిడ్డ వెంకయ్యనాయుడును ఖరారు చేస్తున్నట్లు సోమవారం రాత్రి ప్రకటించడంతో జిల్లాలో, రాష్ట్రంలో సంబరాలు బిజెపిశ్రేణులు జరుపుకున్నారు. దేశ అత్యున్నతమైన ఉప రాష్ట్రపతి పదవికి జిల్లా ముద్దుబిడ్డ వెంకయ్య నాయుడును ప్రతిపాదించడం రాష్ట్రంలో, దక్షిణ భారతంలో ప్రప్రథమమైన వ్యక్తిగా వెంకయ్యనాయుడు రికార్డు సృష్టించనున్నారు. ఇప్పటివరకు దక్షిణ భారత దేశంలో జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టిన వ్యక్తిగా వెంకయ్యనాయుడు రికార్డు సృష్టించగా, తాజాగా భారత ద్వితీయ పౌరుడిగా ఉపరాష్ట్ర పదవికి అభ్యర్థిగా బరిలో దిగడం సరికొత్త రికార్డును సృష్టించినట్లయింది. వెంకయ్యనాయుడు స్వస్థలం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చవటపాలెం. 1949 జూలై 1వ తేదీన రంగయ్య- రమణమ్మలకు జన్మించారు. నెల్లూరు వి.ఆర్.కళాశాలలో డిగ్రీ పూర్తిచేసిన ఆయన ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ ఎబివిపి విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. జై ఆంధ్ర ఉద్యమంలో ప్రత్యేకంగా తన పాత్రను పోషించి అందరిదృష్టిని ఆకర్షించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు. 1971 ఏప్రిల్ 14న ఉషతో వెంకయ్యనాయుడుకు వివాహం జరిగింది. ఆయనకు కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లు ఉన్నారు. ఎ.యులో విద్యార్థి నాయకుడుగా వెంక య్యనాయుడు 1972లో చురుకైనపాత్ర పోషించారు. 1977-80 వరకు బిజెపి యువ విభాగానికి అధ్యక్షుడిగా, 1978లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ఎంపికయ్యారు. 1980లో బిజెపి శాసనసభాపక్ష నేతగా వ్యవహరించిన వెంకయ్య నాయుడు 1983లో ఉద యగిరి నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. 1980లో బిజెపి అనుబంధ సంస్థ బిజెవైఎం జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 1985-88లో ఎపి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1988లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన ఆయన 1993లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1999లో రాజ్యసభకు వెంకయ్య ఎంపికై అటల్‌బిహారి వాజ్‌పాయ్ కేబినేట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2002 జూలై ఒకటి నుంచి 2004 అక్టోబరు 5 వరకు బిజెపి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2005 ఏప్రిల్‌లో పార్టీ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించిన వెంకయ్య 2014 పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభంజనంలో ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వంలో ప్రధాని మోడీ కేబినేట్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.



సంస్కృతి పురస్కారం ప్రదానం చేస్తున్న రమణాచారి, బుద్ధప్రసాద్, సత్యనారాయణ, సత్తిరెడ్డి తదితరులు

వైభవంగా మండలి వెంకట కృష్ణారావు ‘సంస్కృతి పురస్కార’ ప్రదానోత్సవం

హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త: ప్రభుత్వాలు ఎంత మంచిగా పనిచేసినా అందులో రాజకీయాలే ఉంటాయని, బాధాకరమైన విషయమేమంటే 1975లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా జరిగిన మంచేమిటంటే ఒకేఒక అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఏర్పడి ఇప్పటికీ తెలుగుభాషా సంస్కృతిని పరివ్యాప్తం చేస్తున్న అంశం ఆనందకరమని, అయితే మాతృభాష గురించి పట్టించుకోవాలని ఎంతో మంది గత 30, 40 సంవత్సరాలుగా అరుస్తున్నా, రోధిస్తున్నా, ఆవేదన పడుతున్నా ప్రభుత్వాలకు మాతృభాష అభివృద్ధిపట్ల కించిత్తు అభిప్రాయం లేకపోవడం చాలాబాధాకరమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి. రమణాచారి అన్నారు. తెలుగు భాషా, సాహిత్య, సంస్కృతుల పరివ్యాప్తికి ఇతరరాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో విశేషసేవలందించిన వ్యక్తులకు, తెలుగు సంస్థలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ద్వారా ప్రతియేటా ఆయన జయంతిని పురస్కరించుకొని మండలి వెంకట కృష్ణారావు ‘సంస్కృతి పురస్కారాన్ని’ ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డా. కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మన తెలుగుభాష సంస్కృతిపట్ల ఆసక్తి, అభిరుచి ఉన్న ఉభయ తెలుగు ప్రభుత్వాధినేతలుగా ఉన్న ఉభయ చంద్రులను తాను కోరుతుంది ఏమిటంటే వాటిని అమలుపరచడంలో పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బెంబేలెత్తిస్తున్న నూతన ట్రాఫిక్ నిబంధనలు

డి.మురళీధర్ అమర్‌నాథ్

రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ వ్యవస్థను గాడిలో పెట్టడం, వాహనాలు నడిపే వారిని క్రమశిక్షణలో వుంచే అంశాలతో పోలీసు,రవాణావిభాగాలు రాష్ట్రంలో దశల వారీగా అమలు పరిచేందుకు నిర్ణయించిన నూతన ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులను అప్పుడే బెంబేలెత్తిస్తున్నాయి.దేశంలోనే మొదటిసారిగా తొలి దఫాగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధనలు దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు కా నుండడం తెలిసిందే. నూతన నిబంధనలు అప్పుడే వాహనదారులకు జరిమానా పాయింట్ల పేరిట షాక్‌ల మీద షాకులు ఇస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు పలు అంశాలను పరిగణలోకి తీసుకుని కొత్త ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్న పోలీసు, రవాణా విభాగాలు ఇదే సమయంలో అధ్వాన్నంగా వున్న రహదారులు,అడ్డగోలు పార్కింగ్, ఆధునీకరణకు నోచుకోని సిగ్నలింగ్ వ్యవస్థ, కాగితాలకే పరిమితమైన రోడ్ల విస్తరణ వంటి విషయాలను పూర్తిగా విస్మరించడంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. మరోవైపు లైసెన్స్‌ల రద్దుకు దారితీస్తున్న జరిమానా పాయింట్లపై వాహనదారులకు ఇప్పటికీ స్పష్టత లేక పోవడం మరో విశేషం. ఇంకోవైపు మద్యం తాగి వాహనాలను నడిపే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న నిరయం ఆహ్వానించదగ్గదే అయినా జాతీయ రహదారులు, అవుటర్ రింగు రోడ్డుపై ప్రస్తుతం కొనసాగుతున్న డ్రంకన్ డ్రై వింగ్ తూతూ మాత్రంగానే వున్న నేపథ్యంలో మందు బాబులను ఎలా పట్టుకుంటారనేది చూడాల్సి వుంది.

ఈ విషయ మై ప్రజలతో పాటు వాహనదారుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని రవాణా, పోలీసు విభాగాలు ప్రకటించినా దీనిపై పెద్దగా ఏర్పాట్లు లేక పోవడం మరో విశేషం. రెండు సర్కారీ విభాగాల ఈ కఠిన నిర్ణయాలపై రవాణా రంగ నిపుణులు, విశ్రాంత పోలీసు అధికారులు సైతం పెదవి విరుస్తున్నారు. వాహనదారులు అదే పనిగా తప్పులు చేస్తే వారికి పాయింట్లు విధించి మొదటగా భారీ జరిమానాలు, ఆ తరువాత తాత్కాలికం గా డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు, ఆ తరువాత జైలు శిక్ష, చివరగా శాశ్వ తంగా లైసెన్స్‌ల రద్దుకు రవాణ శాఖ నిర్ణయించి ఆగస్టు ఒకటవ తేదీ నుంచి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు తప్పులు చేసిన నాలుగు వేలమంది వాహనాదారులకు రవాణా, పోలీసు శాఖలు ఎనిమిది వేల పాయింట్లు విధించగా ఈ కొత్త పద్ధతిపై అప్పుడు వాహనదారుల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్ల గురించి, ఇతరత్రా మౌలిక వసతుల గురించి పట్టించుకోని రవాణాపోలీసు శాఖలు అత్యవసరంగా నిబంధనల పేరిట వాహన దారులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత మాత్రం సమంజ సంగా లేదని రవాణా రంగ నిపుణులతో పాటు విశ్రాం త పోలీసు అధికారులంటున్నారు. వాస్తవానికి నూతన ట్రాఫిక్ నిబంధనలు వాహనదా రుల మంచికే అయినా అంతకన్నా ముందు చేయాల్సి న పనులు చాలానే వున్నాయి. ఇందులో ముఖ్యమైనది అస్తవ్యస్తంగా వున్న రహదారుల వ్యవస్థ. రోడ్లే సరిగ్గాలేని ప్రాంతాలలో ట్రాఫిక్ నియమాల అమలుపేరిట వాహనాదారులకు తప్పిదాల పేరిట పాయింట్లు విధించడంతో పాటు దండిగా జరిమానాలు వసూలు చేస్తూ లైసెన్స్‌లను ఎలారద్దు చేస్తారని నిపుణులు ప్రశ్ని స్తున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అనేది ఆషామాషీ వ్యవహారం కాదని, ఇందులో అన్నివర్గాల వారిని భాగస్వాములను చేయాలని, ముఖ్యంగా భావి పౌరులైన విద్యార్థుల సేవలను వాడుకోవాలని వారు సూచించారు.

ఇతర ప్రాంతాల విషయం ఎలా వున్నా జంటనగరాలలోని ఐదు అత్యంత రద్దీ మార్గాలుగా గుర్తింపు పొందిన చార్మినార్ నుంచి అఫ్జల్‌గంజ్, కోఠి, ఆర్టీసీ క్రాస్ రోడ్ మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గం, చార్మినార్ నుంచి అఫ్జల్ గంజ్, మోజంజాహీ మార్కెట్, ఖైరతాబాద్, సనత్‌నగర్ వైపు గల మార్గం, ఎల్‌బినగర్ నుంచి దిల్‌సుక్‌నగర్, కోఠిమీదుగా సికింద్రాబాద్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి బోయిన్‌పల్లి మీదుగా బాలానగర్ వెళ్లే మార్గం, సికింద్రాబాద్ నుంచి జూబ్లీహిల్స్ వెళ్లే మార్గం లో రహదారుల దుస్థితిగురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. మెట్రో రైలు ప్రాజెక్టుపుణ్యమాని ఈ ప్రాంతాలలోని రహదారులపై నిత్యం గోతులమయంగా వుండగా వాహనదారులు నానాఅవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా ప్రాంతాలలోని సిగ్నళ్లవద్ద వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జంటనగరాలతో పాటు శివార్లలోని రెండు కమిషనరేట్ల పరిధుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను నేటికీ ఆధునీకరించకపోవడంతో వాహనదారులకు నిత్యం నరకం తప్పడంలేదు.కొన్నిసార్లు సెకన్‌లో పదవ వంతు తేడాతో జరిమానాలకు గురవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇదే సమయంలో చాలా సిగ్నళ్ల వద్ద కుడి, ఎడమ వైపుకు వెళ్లేందుకు ఐదు నుంచి పది సెకన్ల సమయం మాత్రమే వుండడం కూడా వాహనదారులకు సంకటంగా మారింది. చాలా సిగ్నళ్ల వద్ద గోతులు వుండడంతో వాహనదారులు వాటిని దాటుకుని ముందు కు వెళ్లేలోపే సమయం గడిచి పోతోంది. ఈ క్రమంలోనే చాలా మంది జరిమానాలకు లోన వుతున్నారు. కొన్నిసార్లు ఒక వాహనానికి బదులు మరో వాహనం జరిమానాకు గురైన ఉదంతం కూడా వెలుగు చూడడం గమనార్హం. ఇక ఉదయం ఏడు గంటల సమయంలో రాత్రి 11 గంటల సమ యంలో ట్రాఫిక్ రద్దీ తక్కువగా వున్న వేళ వాహనదారులకు సిగ్న ళ్ల ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమయంలో ఎక్కడపడితే అక్కడ ఎరుపు సిగ్నళ్లు కనిపిస్తుండడం గమనార్హం.ఇలా ఇన్ని సమస్యలను ఎదుర్కొంటున్న క్రమంలో వాహనదారులకు తప్పిదాల పేరిటరవాణా,పోలీసు విభాగాలు పాయింట్లు విధిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి బదులు డ్రంకన్ డ్రైవింగ్‌ను కఠినంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను కనీసస్థాయికి తగ్గించాలని నిపుణులతో పాటు వాహనదారులు కోరుతున్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని ఏర్పేడు తరహా దుర్ఘ టనలను ఆపవచ్చని వారు చెబుతున్నారు. జాతీయ రహదారులతో పాటు రాష్ట్రస్థాయి రహదారులపై వున్న దాబాలలో మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, దాబాలలో మద్యం అమ్మేవారిపైపిడి అమలు చేయాలని వారు సూచిస్తున్నారు. ఇదే సమయంలో రోడ్డు ఇంజినీరింగ్‌ను మరింత అభివృద్ధి చేయా లని రవాణారంగ నిపుణులు, విశ్రాంత పోలీసు అధికారులు సూచి స్తున్నారు. ముఖ్యంగా కూడళ్ల వద్ద ఇది ఎంతో అవసరమని వారం టున్నారు. అతి తక్కువ సిబ్బంది వున్న రవాణా శాఖతో పాటు అత్తెసరు సిబ్బంది వున్న పోలీసు విభాగాలు రోజు వారి విధులను కూడా పక్కనపెట్టి వాహన దారుల వెంటపడుతూ వారికి జరిమానాలు విధించడం, పాయింట్లు వేయడం ఎంతమాత్రం సమంజసం కాదనే వాదన వినిపిస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం జరిమా నాల పాయింట్లు 12 దాటితే మొదటి సారి ఏడాది రెండవసారి రెండేళ్లు మూడవసారి మూడేళ్ల పాటు లైసెన్స్‌లను రద్దు చేస్తారు. ఆ తరువాత కూడా తప్పులు చేస్తూపోతే కోర్టుల్లో కేసులను ఎదుర్కొని జైలుకు వెళ్లాల్సి వుంటుంది. లైసెన్స్‌లను రద్దు చేసిన సమయంలో వావానదారులు వాహనాలను నడిపితే నేరుగా జైలుకు తరలించే విధంగా నిబంధనలను రూపొందించారు. మూడు సార్లు లైసెన్స్‌ల రద్దు తరువాత కూడా తప్పులు చేస్తే సదరు వాహనదారుడి లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని సర్కారు యోచనగా కనిపిస్తోంది.

ఇదిలావుండగా ట్రాఫిక్ నిబంధ నలపై ప్రజల్లో అవగాహన పెంచితే సత్ఫలితాలు సాధించవచ్చని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే ఇందులోని అనేక మతలబులు వాహనదారులకు గజిబిజిగా వుండడం ఒక ఎత్తుకాగా రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా ఇందులో కొన్నింటిని రద్దుచేసే వీలుం దని అప్పుడే వార్తలు రాసాగాయి. రోడ్డుప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్ లేకుండా వెళుతున్నవారు, మద్యం తాగి వాహనం నడుపుతున్న వారు, అడ్డదిడ్డంగా వెళ్లే వారు ఎక్కువగా వుంటున్నారు. వీరంతా ఇకముందుకచ్చితంగా నిబంధనలను పాటించాల్సి ందే. ద్విచక్ర వాహనదారులు ఇకముందు హెల్మెట్లు లేకుండా వాహనాలు నడిపితే పోలీసులు పట్టుకోకున్నా, సిగ్నల్స్ వద్ద వున్న సిసి కెమెరాలకు చిక్కితేచాలు ఒకపాయింట్ జరిమానా పడుతుంది. కార్లు నడిపే వారు సీటు బెల్టు ధరించకుంటే వారికి కూడా ఒక పాయింట్ జరిమానా పడుతుంది. ఈ విషయం ఇలావుంటే ఆటోలలో ముందరి భాగంలో ప్యాసింజర్లు వుంటే వారికి విధించే జరిమానా కూడా ఒక పాయింట్‌గా వుంది. ఆటోలలో ఆరుగురికి మించి చిన్నారులు తీసుకు వెళ్లవద్దని పోలీసులు నిబంధనలు విధించినా ఇది ఎక్కడా అమలవడం లేదు. ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి చిన్నారులు మరణించినపుడు హడావిడి చేసే అధికారులు ఆ తరువాత వాటి గురించి మరచిపోతుండడం తెలిసిందే. ఆటోల వరకు వస్తే ఒక్కహైదరాబాద్‌లోనే లక్షవరకు ఎలాంటి పత్రాలు లేకుండా వున్నవి సందుల్లో, గొందుల్లో తిరుగుతూ ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆయా ప్రాంతాలలో కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. జిల్లాలలోనూ ఆటోల గురించి అందరికి తెలిసిందే. ఆటోలతోపాటు సెవన్ సీటర్స్ గురించి కూడా అందరికి తెలిసిందే. ఆటోల విషయం అలావుంచితే సరుకు రవాణా వాహనాలలో ప్రజలను తరలించడంపై నిషేధం ఎప్పటినుంచో వుంది. దీనిపై కొత్తగా నిషేధం విధించాల్సి న అవసరం కూడా లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ ఏ శుభకార్యం లేదా మరే ముఖ్యమైన కార్యక్రమం జరిగినా ప్రజలు మూకుమ్మడిగా వెళ్లేందుకు వున్న ఏకైక సాధనం సరుకు రవాణా వాహనాలే. ఆఖరుకు రాజకీయ నాయకుల సభలకు ప్రజలను తరలించడంలోనూ ఈ వాహనాలే ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అయితే ప్రస్తుతానికి సరుకు రవాణా వాహనాల్లో ప్రజలను తరలించిన ఉదంతాలు ఈ మూడు కమిషనరేట్ల పరిధుల్లో పెద్దగా లేకున్నా భవిష్యత్తులో జరిగే రాజకీయ సభల సమయంలో ఇలాంటివి సాదాసీదాగా మారుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సరుకు రవాణా వాహనాల్లో ప్రజలు వుంటే సదరు వాహనదారుడికి రెండుపాయింట్ల జరిమానా విధిస్తారు. వాస్తవానికి సరుకు రవాణా వాహనాల్లో ప్రజలను తరలిస్తే ఆ వాహనాన్ని జప్తు చేసి, వాహనదారుడిని శిక్షించాలని సుప్రీం కోర్టు ఏనాడో చెప్పింది. రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో, మృతుల సంఖ్య ఎక్కువగా వుండడంతో సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. దీని తరువాత మద్యం సేవించి వాహనాలను నడిపే వారివిషయంలో కఠినంగా వ్యవహరించడం. వాస్తవానికి ఇది ఎంతో మంచి నిర్ణయం. ఉమ్మడి ఏపి హయాంలో పదేళ్లుగా డ్రంకన్ డ్రైవింగ్ అమలు చేస్తుండడం తెలిసిందే. ఇది మంచి ఫలితాలను ఇస్తున్నది. అయితే తాజాగా ఈ విషయంలో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ద్విచక్ర వాహనదారుడికి రెండు,కార్లు,సరుకు రవాణా వాహనదారులకు నాలుగు, బస్సు తదితర భారీ వాహన దారులకు ఐదు పాయింట్ల జరిమానా విధిస్తున్నారు. ఇది కూడా మంచిదే అయినా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే జాతీయ రహదారులు, ఇతర రహదారులు, అవుటర్ రింగు రోడ్డుపై డ్రంకన్ డ్రైవ్ అంతంత మాత్రంగానే జరుగుతుందనేది కాదనలేని వాస్తవం. జాతీయ రహదారులపై దాబాలలో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నా పోలీసు, రవాణాశాఖ అధికారులు మామూళ్లు తీసుకుని వదిలేయడంతో మద్యం మత్తులో డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలకు కారకులవుతూ ప్రాణాలను బలిగొంటున్నారు. ఏపిలోని చిత్తూరు జిల్లా ఏర్పేడు వద్ద ఇటీవల పట్టపగలు మద్యం మత్తులో వున్న క్లీనర్ లారీని జనం మీదకు తీసుకుపోవడంతో 17 మంది దుర్మరణం చెందడం తెలిసిందే. జాతీయ రహదారులతో పాటు అన్ని రహదారులపై వున్న దాబాలలో మద్యం విక్రయాలను వెంటనే అరికట్టాల్సి న అవసరంవుంది. డ్రంకన్ డ్రైవింగ్‌తో పాటు రేసింగ్‌లకు పాల్పడుతున్న కుర్రకారుతో పాటు బడా బాబుల ఆటకట్టించేందుకు నూతన ట్రాఫిక్ నిబంధనలు ఉపకరిస్తాయని చెప్పాలి. అయితే డ్రంకన్ డ్రైవింగ్, రేసింగ్‌లకు పాల్పడుతున్న వాహనాలను జప్తు చేయాలని రవాణా రంగ నిపుణులు అంటున్నారు. ❐

తమిళనాట విలీన రాగం

తమిళనాడు

మిట్టపల్లి శ్రీనివాస్

తమిళనాడులో దివంగత సిఎం, తమిళ ప్రజల అమ్మ జయలలిత తదనంతరం ఏర్పడిన రాజకీయ శూన్యాన్ని అవకాశంగా తీసుకొని రాకెట్‌లా ఎదగాలని బిజెపి ఉవ్విళ్లూరుతున్నది. ఇప్పటిదాకా బిజెపికి ఇక్కడ బలం లేదు. ఒక ఎంపిమాత్రమే ఉన్నారు. ఎమ్మెల్యేలు కూడా లేరు. దేశమంతటా బిజెపి విజయప్రభంజనం అప్రతిహతంగా కొనసాగుతున్నా తమిళనాడులో మాత్రం జయలలిత చరిష్మాముందు బిజెపి ముందుకు వెళ్లలేకపోయింది. అయితే జయలలిత మరణం తర్వాత ఆమె రాజకీయ వారసులు లేకపోవడం, పార్టీ రెండు వర్గాలుగా నిట్టనిలువునా చీలడం, రాజకీయ వారసురాలిగా తెరపైకి రావాలనుకున్న శశికళ జైలుకు వెళ్లడంతో ఎఐడిఎంకె పార్టీ మొదటిసారిగా సంక్షోభంలోపడిపోయింది. మొత్తంపార్టీపన్నీర్ సెల్వం, పళనిస్వామి వర్గాలుగా చీలిపోయి ఎమ్మెల్యేల బలం ఎక్కువగా ఉండటంతో పళనిస్వామి ముఖ్యమంత్రిగా అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఆయన మంత్రివర్గం ఇప్పుడు రాష్ట్రంలో కొనసాగుతున్నది. శశికళ జైలుకు వెళ్లడం, ఆమె అత్యంత ఆత్మీయుడు దినకరన్ ఎన్నికల సంఘం వివాదంలో చిక్కుకోవడంతో పళనిస్వామి ఎఐడిఎంకె ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. మరోవైపు పన్నీర్‌సెల్వం శశికళపై తిరుగుబాటు చేసి అమ్మకు తానేఅసలైన వారసుడిగా తెరపైకి రావాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు ఎమ్మెల్యేల బలం లేకపోవడంతో పవర్‌పరుగు పందెంలో వెనుకబడ్డారు. కానీ బిజెపి ఈ మొత్తం సంక్షోభాన్ని అనుకూలంగా మార్చుకొని తమిళనాడులో కూడా బిజెపి జెండా ఎగరవేయాలని తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నది. పార్టీ అధినేత అమిత్‌షా ఈ దిశగా బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

అయితే బిజెపికి కూడా రాష్ట్రమంతటా ప్రజలను ఆకర్షించే నేత లేరు. జయలలితకు ధీటైన ఫాలోయింగ్ ఉన్న రజనీ కాంత్‌ను బిజెపి తెరపైకి తేవాలని ప్రయత్నించింది. కానీ ఆయన బిజెపిలో చేరడానికి సుముఖత చూపడం లేదు. కమల్‌హాసన్‌ను అయినా బిజెపిలోకి తీసుకురావాలని ఆ పార్టీనేతలు ప్రయత్ని స్తున్నారు. మరోవైపు ఎఐడిఎంకెలోని పళనిస్వామి పన్నీర్ సెల్వం వర్గాలను విలీనం కావాలని సూచిస్తున్నారు. ఈ రెండు వర్గాలతో బిజెపి సత్సంబంధాలు కొనసాగిస్తున్నది .రెండువర్గాలను విలీనం చేసిన తర్వాత ఎన్డీయేలోకి ఆహ్వానించాలన్నది బిజెపి వ్యూహంగా కనిపిస్తున్నది. శశికళ,దినకరన్‌లు వివాదాల్లో చిక్కుకోవడం వారికి అక్కడిప్రజల్లో అంతఆదరణ లేకపోవడంతో వారిని ఏదో ఒక విధంగా తెరవెనక్కి పంపించి


పళనిస్వామి


పన్నీర్ సెల్వం

చీలిక వర్గాలను విలీనంచేసి ఎన్డీయే గ్రూపులోకి చేర్చుకుంటే తమిళనాడులో తాము కూడా ఓ ప్రబల శక్తిగా మారాలన్నది బిజెపి మాస్టర్ వ్యూహంగా కన్పిస్తున్నది. పార్లమెంటులో ఎఐడిఎంకె యాభై మంది ఎంపిల బలం ఉంది. ఎన్డీయేలో విలీన వర్గాలకు సంతృప్తి చెందేలా రాజకీయ ప్యాకేజీ ఇవ్వాలని బిజెపి నిర్ణయించినట్లుగా తెలుస్తున్నది.

పళనిస్వామిని ముఖ్యమంత్రిగా కొనసాగిస్తే పన్నీర్ సెల్వంను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకురావాలన్నది ఆ ప్యాకేజీ సారాంశంగా చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు ప్రజలను మన్నార్‌గుడి రాజకీయాలకు ద్రవిడియన్ రాజకీయాలకు కులరాజకీయాలకు దూరంగా మళ్లించాలంటే బిజెపికి అందరిని ఆకర్షించే పాప్యులర్ నేతను అధ్యక్షుణ్ని చేయాలని బిజెపి ఆలోచిస్తున్నది. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి బిజెపినే ప్రధాన రాజకీయ శక్తిగా అవతరించాలన్నది బిజెపి మహావ్యూహమని చెబుతున్నారు. అమిత్‌షాకు తమిళనాడు కొరకరాని కొయ్యగా మారింది. ఇక్కడ అడుగుపెట్టే అవకాశం ద్రవిడియన్ పార్టీ ఇవ్వడం లేదు. డిఎంకె లేదా ఎఐడిఎంకెలు ఇక్కడ దశాబ్దాలుగా అధికారాన్ని చెలాయిస్తున్నాయి. కాంగ్రెస్, బిజెపి లాంటి జాతీయ పార్టీలు వాటి తోకలుగా మారాల్సి న దయనీయపరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తమిళనాడు రాజకీయాలను శాసించే శక్తి ఎవరికీ లేదు. జయలలిత చనిపోవడం, డిఎంకె నేత కరుణానిధి కుర్చీనుంచి బయటకురాలేని పరిస్థితి ఉండటంతో ఇంతకుమించి అవకాశం మరెన్నడూ రాదని బిజెపి భావిస్తున్నది. తమిళనాడులో ఎఐడిఎంకెకు యాభై మంది ఎంపిల బలం ఉన్నా కేంద్రంలో ప్రాతినిధ్యంలేదు.

2013లో యుపిఎ నుంచి డిఎంకె బయటకు వచ్చిన తర్వాత నాలుగేళ్ల నుంచి కేంద్ర కేబినెట్‌లో తమిళ మంత్రి లేరు. ఇప్పుడు బిజెపి చీలిక వర్గాలకు కేంద్ర మంత్రుల పదవులను కూడా ఆశచూపుతున్నది. ప్రధాని నరేంద్రమోడీ కూడా తమిళనాడు రాజకీయాలపై పట్టుసాధించాలని పట్టుదలతోఉన్నారు. ఇటీవల తమిళనాడు మంత్రి తంగమని ఢిల్లీకి వెళ్లినప్పుడు ఆయనతో నరేంద్రమోడీ ప్రత్యేకంగా సమావేశమై అక్కడి రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. మరోవైపు అమిత్‌షా ఎప్పటికప్పుడు చీలికవర్గాలను ఏకం చేసి ఎన్డీయే దిశగా పయనింపచేసేతెరవెనుక ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా తమిళనాడులో కూడా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ మాదిరిగా విజయం సాధించాలన్నది బిజెపిమహావ్యూహంగా కన్పిస్తున్నది. మరోవైపు బిజెపి క్షేత్రస్థాయిలో బలోపేతం కావడానికి ఆరువందలకుపైగా ఉన్న కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్‌లను నియమించి యువశక్తిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నది. కుల,ప్రాంతాల సెంటిమెంట్లకు అతీతంగా తమిళ ఓటర్ల ఆలోచనాసరళిని మార్చి బిజెపివైపు తీసుకువచ్చే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. తమిళ నాడు రాజకీయాల భవిష్యత్తు ఎలా ఉంటుందన్నది అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ❐


మారిన బొమ్మ!

పాకిస్తాన్

ఎ.వి.వి. ప్రసాద్

నవాజ్ షరీఫ్‌పైగల అవినీతి ఆరోపణలు చివరికి ఆయన పదవినే కబళించాయి. ఎవరేమనుకొన్నా పదవి నుండి వైదొలగబోనన్న షరీఫ్ చివరికి సుప్రీంకోర్టు ముందు తలవంచి అధికారం నుంచి తప్పుకొన్నారు. ఆయన సీటుపై ఇప్పుడు మరో బొమ్మ ప్రత్యక్షమైంది. ఆ బొమ్మ పేరు షాహిద్ ఖాకన్ అబ్బాసీ. అయితే అబ్బాసీ తాత్కాలిక ప్రధాని మాత్ర మే. షరీఫ్ కొలువులోపెట్రోలియంశాఖ మంత్రిగా ఉన్న అబ్బాసీని ప్రస్తుతం ప్రధానిగా చేసినా, పాక్ రాజకీయం మాత్రం పెను సంక్షోభంలో చిక్కుకొన్నట్లే కనిపిస్తోంది. ప్రస్తుతం పంజాబ్ సిఎంగా ఉన్న షాబాజ్ షరీఫ్‌ను ప్రధాని సింహాసనంపై కూర్చోబెట్టాలనుకొన్నారు కాని ఆయన నేషనల్ అసెంబ్లీలో సభ్యుడు కాకపోవడంతో అనుకోని విధంగా ఆ యోగం అబ్బాసీని వరించింది. అయితే షాబాజ్ నేషనల్ అసెంబ్లీకి ఎన్నికకాగానే అబ్బాసీ ఆసీటును వదులుకోవలసి రావచ్చు. అబ్బాసీ 45రోజులు ప్రధాని పదవిలో కొనసాగుతారని కొందరు, కాదు పది నెలల దాకా ఉండవచ్చని మరికొందరు అంటున్నారు గాని దానిని అధికార పార్టీ అయిన పిఎంఎల్ (ఎన్) తేల్చవలసి ఉంటుంది.

పాక్ సుప్రీంకోర్టు గతశుక్రవారం(28-జూలై) నవాజ్ షరీఫ్‌ను పార్లమెంటు సభ్యుడుగా కొనసాగడానికి అనర్హుడని సంచలన తీర్పు ఇవ్వడంతో ఒక్కసారిగా రాజ్యాంగ సంక్షోభం తొంగిచూసింది. దానితో ఆయన ప్రధానిపదవికి కూడా అనర్హుడయ్యారు. అప్పటి వరకు రాజీనామా చేయననే మాటతో ఉన్న షరీఫ్ తక్షణమే రాజీనామా చేశారు గాని, ఎవరిని ఆ ఉన్న త పీఠంపై కూర్చోబెట్టాలనే విషయంలో మళ్లీసంక్షోభం తలెత్తింది. కోర్టు తీర్పు వెలువడగానే పాక్‌లో పలుచోట్ల 'గో నావజ్ గో' అనే నినాదాలతో ప్రజలు ప్రదర్శనలు జరిపారంటే ఆయనపై వారిలో ఎంత వ్యతిరేకత ఉన్నదో అర్థమవుతుంది. షరీఫ్ ఈ రకంగా అర్ధాంతరంగా పదవి నుండి వైదొలగడం నిజానికి ఇది మొదటిసారికాదు. మూడోసారి. 'పంజాబ్ సింహం'గా పేరు తెచ్చుకున్న షరీఫ్ మూడుసార్లు ప్రధాని అయినా, ఏ ఒక్కసారి పూర్తికాలం పదవిలో కొనసాగకపోవడం కొంచెం విచిత్రంగానే కనిపిస్తుంది. అయితే ఈసారి వైదొలగడం కోర్టు చర్యవల్ల కావడంతో ఆయన మరింత అప్రతిష్ఠపాలయ్యారు. పదవిలో ఉన్న ప్రధానిని సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించడం గతంలో యూసఫ్ రజాగిలానీ తర్వాత మళ్లీ షరీఫ్‌నే. గిలానీని కోర్టు ధిక్కార నేరం కింద పదవి నుంచి తొలగించగా, షరీఫ్‌ను అవినీతి ఆరోపణల కింద అనర్హుడిని చేసింది. మరో ఏడాదిలో నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా, అవినీతి


నవాజ్‌షరీఫ్


షాహిద్ అబ్బాసీ

కేసుల కింద నవాజ్ ప్రధాని పదవి కోల్పోవడం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

గత సంవత్సరం ఏప్రిల్‌లో అంతర్జాతీయ పరిశోధనాత్మక పాత్రికేయుల సమాఖ్య పనామా పత్రాలను బహిర్గతం చేసినప్పటి నుంచి షరీఫ్ పదవికి గండం మొదలైనా, చివరికి సుప్రీంతీర్పుతో ఆయన ఆ ఊబి నుండి ఇక బయట పడలేని పరిస్థితి ఏర్పడింది. పనామాపత్రాలు షరీఫ్‌నేగాక అనేకమంది దేశాధినేతల అక్రమాస్తులను బయటపెట్టాయి. బ్రిటన్ ప్రధాని కేమరూన్, ఐర్లండ్ ప్రధాని గున్‌రాంగ్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బంధువుల అక్రమాస్తులన్నిటిని పనామా పత్రాలు బహిర్గతం చేశాయి. వారిలో షరీఫ్‌పై అవినీతి ఆరోపణలు చాలా అధికంగా ఉండడమేగాక సుప్రీంకోర్టు తక్షణమే స్పందించడంతో దర్యాప్తు సంఘాన్ని కూడా నియమించారు. ఆ కమిటీ విస్తృతంగా నేరపరిశోధన చేసి మూడు నెలల క్రితం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. దానిపై వివరణ జరిపిన సుప్రీంకోర్టు ఆరోపణలకు తగిన ఆధారాలున్నట్లు గుర్తించి షరీఫ్‌ను పదవికి అనర్హుడిని చేసింది.

షరీఫ్ కుటుంబం తొలుత పంజాబ్ ప్రావిన్స్‌లో ప్రారంభించిన వ్యాపారాలు శాఖోపశాఖలుగా విస్తరించడమేగాక అనేక దేశాలలో ఆస్తులను కూడా కొనుగోలు చేశాయి. వాటిలో కొన్ని అక్రమమనీ, నవాజ్ గతంలో ప్రధానిగా ఉన్నప్పుడు అతడి కుమారులు అనేక దేశాలలో అక్రమంగా ఆస్తులు ఆర్జించారనీ పనామా పత్రాలు బయటపెట్టడంతో మొత్తం డొంకంతా కదిలింది. షరీఫ్‌తోపాటు ఆయన కుమారులు హుస్సేన్, హస్సన్‌లపై కూడా కమిటీ క్షుణ్ణంగా విచారణ జరిపి ఆస్తుల అక్రమార్జనలో ముగ్గురికి భాగస్వామ్యం ఉన్నదని తేల్చడంతో ప్రధాని పదవికేగాక, షరీఫ్ రాజకీయ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడింది.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నవాజ్‌ను తిరిగి కోలుకోలేని దెబ్బనే కొట్టింద నిపిస్తుంది. ఆ ఆరోపణలనుండి ఏ విధంగానైనా తప్పించుకోవాలని నవాజ్ చేసిన ఏ ప్రయత్నం నెరవేరకపోగా, చివరికి ఇక జీవిత కాలంలో తిరిగి రాజకీయాల్లోకి అడుగుపెట్టలేని దుస్థితిని తెచ్చింది. దాని వెనుక సైన్యం హస్తం ఉన్నదనే అనుమానం కూడా ఉంది. కొంత కాలం నుంచి సైన్యం నవాజ్‌కు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నదనే ప్రచారం జరుగుతోంది. 1999లో షరీఫ్ ప్రధానిగా ఉన్నప్పుడు అప్పటి ఆర్మీచీఫ్ ముషార్రఫ్ కుట్రపన్ని అధికారాన్ని కైవసం చేసుకొన్నారు. ఇప్పుడు సైన్యం నేరుగా గాక సుప్రీంకోర్టు ద్వారా షరీఫ్‌కు చెక్‌పెట్టిందనీ, ఎన్నికలు జరిగేలోగా అధికారాన్ని సైన్యం చేజిక్కించుకోవచ్చనీ ప్రచారం జరుగు తోంది. అదే నిజమైతే పాక్ మళ్లీ సైనిక నియంతృత్వంలోకి జారిపోతుంది. ప్రధాని పదవిని అధిష్ఠించిన వారు నిజాయితీగా వ్యవహరించని కారణంవల్లనే పాక్‌లో ఎప్పుడూ సంక్షోభంతలెత్తుతోంది. అదే ఇప్పుడు కూడాకనిపిస్తోంది. ఎప్పుడూ అనిశ్చితిలో కనిపించేది పాక్ ఒక్కటేనేమో అనిపిస్తుంది. ❐

ఎందుకూ కొరగాని ఈ చదువులు మాకొద్దు

ఈదర శ్రీనివాసరెడ్డి

అనగనగా ఒక రాజు. ప్రతిరోజు ఉద్యానవనంలో విహరించే పక్షులు తనను లెక్క చేయకుండా స్వేచ్ఛగా తిరగటం చూసి కోపోద్రికుడయ్యాడు. మంత్రిని పిలిచి కారణం అడిగితే వాటికి చదువు లేకపోవటమే'అని సెలవిచ్చాడు. అయితే వెంటనే వాటికి చదువు నేర్పమని ఆజ్ఞ జారీచేశాడు. మంత్రిగారు పండితులను పిలిచి వాటికి చదువుచెప్పమన్నారు. వాటికి చదువు చెప్పాలంటే ముందుగా వాటిని ఒక పంజరంలో బంధించమని సెలవిచ్చారు. వారు చెప్పినట్లే ఒక బంగారు పంజరంలో వాటిని బంధించి తెచ్చారు. పండితులు ఎన్నో పుస్తకాలు, గ్రంథాలలోని విషయాలను పక్షులకు ఎలా నేర్పాలో తర్జనభర్జనలతోనే కాలం గడపసాగారు. ఒకరోజు రాజుగారు పక్షులు ఎంతవరకు విద్యనేర్చుకున్నాయో చూద్దామని వాటి దగ్గరకువెళ్లారు. రాజుగారిని చూడగానే తమని విడి చిపెట్టమని అరుస్తూ రెక్కలు టపటపా కొట్టుకోసాగాయి. వాటి ప్రవర్తనకు మరింత కోపోద్రిక్తుడైన రాజు వాటి రెక్కలను బంధించమని సైన్యాధ్యక్షుడిని ఆదేశించాడు. వెంటనే పక్షుల రెక్కలను పెద్ద పెద్ద గొలుసులతో కట్టి వేశారు. పండితులు ఎక్కడెక్కడి గ్రంథాలన్నీ వాటిమీద పడేసి నేర్చుకోమన్నారు. చివరకు ఒక రోజు వాటి చదువు పూర్తయిందన్నారు. రాజుగారు అవి నేర్చుకున్న విద్యను పరీక్షించదలచి పంజరంలోని పక్షులనుఎగరమన్నాడు. వాటి నుంచి ఏ సమాధానం రాలేదు. పాటలు పాడమన్నాడు కాని ఒక్కపక్షి కూడా గొంతెత్తలేదు. ఉలుకుపలుకు లేకుండా ఉద్గ్రంధాల మధ్యన పడివున్న పక్షులను తాకి చూశాడు. చేతికి చల్లగా వాటిప్రాణం లేని శరీరాలు తగలడంతో ఒళ్లంతా జలదరించింది రాజుకి. ఈకథ మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కలం నుంచి వెలువడిన 'చిలక చదువు'కు అనుకరణ. స్వాతంత్ర్యానికిముందే ఆనాటి విద్యావ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రవీంద్రుడురచించిన వ్యంగ్య రచన ఇది. ఆనాటి నుంచి ఈనాటి వరకు మనదేశ విద్యావిధానం లోని లోపాలను సవరించడానికి ఎన్నో కమిటీలు, కమిషన్లను వేసి నా ఫలితం మాత్రం శూన్యం. ఆ కమిటీలు ఇచ్చిన నివేదికలు పుస్త కాలకే పరిమితమయ్యాయికాని ఆచరణకుమాత్రం నోచుకోలేదు. ప్రభుత్వ రంగంలోఉండాల్సి న విద్యారంగం నేడుప్రైవేట్ పరమైపోయింది.

ఈ పరిణామాలన్నిటికి కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే కాదు. తల్లిదండ్రుల అమాయకత్వం, ప్రైవేట్ యాజమాన్యాల దురాశ కూడా కారణాలే. నిజానికి ఈ విషయంలో తల్లిదండ్రులే మొదటి ముద్దాయిలు. అసలు చదువును వదిలి టెక్నోస్కూల్, కాన్సెప్ట్ స్కూల్, ఇంటర్నేషనల్ స్కూల్, ఒలంపియాడ్స్ అంటూ ఊదరకొట్టే పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చడానికి ఎగబడుతున్నారు తప్ప ఒకప్పుడు తమంతా చదివింది ప్రభుత్వ పాఠశాలలోనే విషయాన్ని విస్మరిస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, బిల్డింగ్ ఫండ్ అంటూ రకరకాల పేర్లతో వసూలు చేసే ఫీజుల గురించి తమపై పడుతున్న ఆర్థిక భారం గురించి తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తున్నారు తప్ప ఏనాడు తమ పిల్లలపై పడుతున్న మానసిక, శారీరక భారంపై ఆలోచించట్లేదు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు జైల్లోని ఖైదీల్లా ఒకే గదిలో నిర్జీవంగా నిస్సారంగా పిల్లలు గడుపుతుంటే వారిలో మానసిక వికాసం ఎలా ఏర్పడుతుంది. ఊహకు కూడా అందని అర్థం కాని పాఠాలను నెత్తిన రుద్దుతూ వుంటే ఆ చిన్నారి మనసుపడే ఆవేదన ఎవరు అర్థం చేసుకుంటున్నారు. మోయలేని పుస్తకాల బరువును మోస్తూ శారీరకంగా చిత్రహింసకు గురవుతున్న వారి మూగరోదన ఎవ్వరికీ పట్టదు. నిజానికి చదువుల పేరిట బాలల హక్కులను కాలరాస్తున్నామనటంలో ఎటువంటి సందేహం లేదు. గనుల్లోకార్ఖానాల్లో, చిన్నపరిశ్రమల్లో చట్టవ్యతిరేకంగా జరుగుతున్న బాలకార్మిక వ్యవస్థను వ్యతిరేకంగా పోరాడే మానవ హక్కుల సంఘాలు, బడుల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన గురించి ఆలోచించకపోవడం విచారకరం. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి బాలల హక్కుల సంఘాలు మనదేశంలో ఉన్నాయి. కాని అవి ఏవీ బడిలో చదువుల పేరిట జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన గురించి ఆందోళనచేసిన దాఖలాలు ఎక్కడా కానరావు. పేరుకి విద్యాహక్కు చట్టం మాత్రం ఉంది. కాని అందులో అసలు పాఠశాలలకు వెళ్లాల్సి న కనిష్ఠ వయస్సెంతో పేర్కొనకపోవడంతో రెండు, రెండున్నరేళ్లకే ప్లేస్కూల్, ప్రికేజి అంటూ చదువుల చెరసాలకు పంపుతున్నారు. ఏ వయసులో ఎంత చదవాలి. ఏమి చదవాలో చట్టంలో లేకపోవడంతో వయస్సుకు మించిన పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక, అది పైకి చెప్పుకోలేక ఆత్మన్యూనత భావనతో మానసికంగా కృంగిపోతున్నారు. లార్వాదశ నుండి సీతాకోకచిలుకగా రూపాంతరం చెందాలంటే నిర్దిష్ట కాలం ఆగాలి. అలా కాకుండా ముందే లార్వా గూడు నుండి బలవంతంగా లాగితే రెక్కలు తెగిన సీతాకోకచిలుక మిగులుతుంది. ఎన్ని గంటలు విద్యాబోధన చేయాలి. ఎన్ని పాఠ్యాంశాలుండాలి వంటి వాటిపై కూడా స్పష్టత లేకపోవడంతో ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఏడు వరకు కూర్చోపెట్టి రుబ్బితే ర్యాంకు పంట పండుతుందనే అపోహలో తల్లిదండ్రులున్నారు. ఇటువంటి విధానాల వల్ల ఎవ్వరికో ఒక్కరికి ర్యాంకు వస్తుందేమోగాని 99 మంది ఆత్మన్యూనతలోకి కూరుకుపోతున్నారని గ్రహించలేకపోతున్నారు.

ఇక ర్యాంకుల కోసం కనపడిన పోటీ పరీక్షల్లో పిల్లల చేత రాయి స్తున్నారు. ఒలంపిక్‌యాడ్ అని, నాసాపరీక్ష అని రకరకాల పేర్లతో అసలు చదువుకు ఏమాత్రం సంబంధం లేని ఈ పోటీ పరీక్షల వల్ల పాఠశాలల యాజమాన్యాలు ప్రచారం చేసుకోవడానికి తప్ప మరెందుకు ఉపయోగంలేదు. పిల్లలసామర్థ్యం తెలుసుకోవాలంటే వారిపై నమ్మకం, విశ్వాసం ఉంచి వారి రోజువారి దినచర్యను బేరీజు వేయాలి తప్ప ఇటువంటి పోటీ పరీక్షలు ఏమాత్రం కొలమానం కాదు. పైపెచ్చు వీటివల్ల వారి ఆత్మస్థైర్యం దిగజారుతుంది. స్టేట్ ఫస్ట్, డిస్ట్రిక్ట్ ఫస్ట్, స్కూల్ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ అంటూ రకరకాల బిరుదులు తగిలించి వారిని తరగతి గదిలోని మిగతా విద్యార్థుల నుంచి దూరంచేస్తున్నారు. ఇటువంటి బిరుదులు పొందిన విద్యార్థులు తరువాత చదువులో రాణించిన సందర్భాలు అరుదు. ఏ మాధ్యమంలో చదువు చెప్పాలనేది మరో యక్షప్రశ్న. మాతృభాషలో ప్రాథమిక, మాధ్యమిక విద్య నేర్పడం వల్ల విద్యార్థి మరింతగా ఉన్నతవిద్యలో రాణిస్తాడని శాస్త్రీయంగా నిరూపిస్తుంటే మన ఏలిన వారు తెలుగు మాధ్యపు పాఠశాలలన్నిటిని ఆంగ్ల మాధ్యమంలోకి మారుస్తుండటం మూర్ఖత్వం కాక మరొకటి కాదు. పదవ తరగతిలో 900పైబడి మార్కులు సాధించి ఇంగ్లీషు మాధ్యమంలో చదివి, అదే పాఠ్యాంశంలో 90పైగా మార్కులు సాధించిన విద్యార్థి తిరుపతి వెళ్తూ సెలవుల కోసం ప్రధానాచార్యుడికి రాసిన ఉత్తరం ' ప్లీజ్ గివ్ లీవ్, యాస్ ఐఆమ్ సఫరింగ్ విత్ సెవెన్ హిల్స్' తరగతి గదుల్లో లీవ్ లెటర్లు కూడా బట్టీ పట్టిస్తే ఇలాంటి అనర్థాలే తారసపడతాయి. విశ్లేషణాత్మకంగా ఆచరణాత్మకంగా నేర్పవలసిన సైన్స్,మాథ్స్ వంటి పాఠ్యాంశాలను'దగ్గరిదారులు' అంటూ బట్టీపట్టిస్తుంటే తాత్కాలికంగా మార్కులు వస్తాయేమోకాని, విద్యార్థుల్లో విశ్లేషణా సామర్థ్యంనానాటికి సన్నగిల్లుతోందని గ్రహించలేకపోతున్నారు. ఇటీవల జరిపిన కొన్నిసర్వేల్లో భయంకరమైన సత్యాలు, మన విద్యావిధానంలోని లోపాలను బహిర్గతం చేశాయి. ఐదవ తరగతి విద్యార్థులు కూడికలు తీసివేతలు చేయలేక పోతున్నారు. నాల్గవ తరగతి విద్యార్థి రెండవతరగతి తెలుగుపుస్తకం చదవలేకపోతున్నాడు. ఒక మునక్కాయఖరీదు ముప్పావలా అయితే మూడు మునక్కాయల ఖరీదెంత? ఇది ఆరవ తరగతిలోని లెక్క. దీన్ని నేర్పించడానికి మన కార్పొరేట్ స్కూళ్లలో ఒక పెద్ద నల్లబల్ల (బ్లాక్ బోర్డు) పది సుద్దముక్కలు (చాక్‌పీస్‌లు) అరిగిపోతాయి. ఒక బెత్తం విరిగిపోయింది. టీచరుగారి అమూల్యమైన రెండు గంటల సమయం కేటాయించినా పిల్లవాడి బుర్రకెక్కదు. ఇదే లెక్క మార్కెట్లో మునక్కాయలమ్మే ముసలావిడ దగ్గరకు పిల్ల వాడ్ని తీసుకెళితే రెండు నిమిషాల్లో తేల్చి పాతరేస్తుంది. (ప్రముఖ రచయిత నామిని గారి ' ఇస్కూల్ పుస్తకం' నుండి)

ఇవాల్టి విద్యావ్యవస్థలో నేర్పుతున్న పాఠ్యాంశాల అటునైతిక విలువలను నేర్పకపోగా ఇటు పని సంస్కృతిని కూడా అలవాటు చేయలేకపోవడం వల్ల ఎందుకూ కొరగాకుండాపోతోంది. పాశ్చాత్య దేశాల్లో చదువుకుంటూనే వారి ఖర్చులకు కావలసిన డబ్బును వారే సంపాదించుకునే పని సంస్కృతిని అలవాటు చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులకు చిన్నతనం నుండే శ్రమ విలువ తెలిసి వృధా ఖర్చు చేయకుండా దురలవాట్లకు దూరంగా ఉండగలుగుతారు. కులవృత్తులు, చేతివృత్తులు, నేర్చుకోవడమే ఈ రోజునేరంగా కనపడుతోంది. కనీసం వృత్తి విద్యా పాఠశాలలు, ఒకేషనల్ పాఠశాలల్లో సైతం అక్కరకు రాని పాఠాలనే నేర్పుతున్నారు. మనం నేర్పే చదువులవల్ల వారికి ఉపాధిదొరకకపోయినా కనీసం సమాజాన్ని ధైర్యంగా ఎదుర్కోగల మానసిక స్థైర్యాన్ని అందించేదిగా ఉండాలి. వారి జీవితాల్ని అర్థవంతంగా వారే తీర్చిదిద్దుకునే ఆలోచనాత్మక శక్తిని అందివ్వగలగాలి. ఇదే విషయంపై ప్రముఖ ప్రపంచవిఖ్యాత కథకుడు డా॥ గోడికెల్లార్ (నార్వే) నిర్వహించిన శిక్షణా శిబిరంలో వక్తలు వ్యక్తపరిచారు. ఈ శిక్షణాశిబిరాలలో విద్యార్థి తన జీవితంలో మొదటి 20సంవత్సరాలలో ఎటువంటి సమస్యలను ఎదు ర్కొంటున్నాడు, వాటికి పరిష్కారమార్గాలు, పిల్లలు ఎదుగుతున్న కొద్దీ వారిపై పెత్తనం చెలాయించే వాతావరణంలో మార్పులు, ఈనాటి అంతర్జాల యుగంలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఏవిధంగా అధిగమించాలి. పాఠశాలలో ప్రతిభలో వెనుకబడిన విద్యార్థులు జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో వంటి వినూత్నమైన అంశాలపై చర్చాగోష్ఠులు, శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. సృజనాత్మక విధానాలే తరగతి గది లక్ష్యాలుగా ఉండాలి కాని ర్యాంకులు మార్కులు కాదు. విద్యా ర్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను, వినూత్న ఆలోచనలను వెలికి తీయాలంటే ముందు ఉపాధ్యాయులకు విద్యార్థులపై నమ్మకం, తగినంత సమయం వారితో గడపగలగడం, వారిని ఆచరణాత్మక విధానాలలో ఉత్సాహపరచటం వంటి వినూత్న విధానాలను అవలంబించాలి. దీనికి ఉపాధ్యాయులలో అంకితభావం అవసరం. రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు ఈ మధ్య ఊళ్లను దత్తత తీసుకుని వాటిని అభివృద్ధిపరచడానికి నడుంబిగిస్తున్నారు. ఇదేవిధంగా ఉపాధ్యాయులు కూడా తరగతి గదిని ఒక యూనిట్‌గా తీసుకుని వాటిని దత్తతచేసుకుని ఆ తరగతిలోని విద్యార్థుల సమ గ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి. తరగతిలోని మౌలికసదుపాయాలను అభివృద్ధికిదాతల సహకారం తీసుకోవచ్చు. ప్రభుత్వం ఈవిధానాలను ప్రోత్సహిస్తూ తగినన్నినిధులు కేటాయించాలి. ఉపాధ్యాయులను ఇతరత్రాప్రభుత్వ పనులకు పురమాయించ కూడదు. అప్పుడువారి పూర్తిసమయాన్నివిద్యార్థులఅభివృద్ధికే కేటాయిస్తారు. ❐

(రచయిత:ప్రిన్సిపాల్, ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం)

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా

పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు

స్పీకర్ 'కోడెల'



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నా ప్రజాసంక్షేమంలో ఎక్కడా లోటులేకుండా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఎపి శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, రాష్ట్ర ఆర్అండ్‌బి రోడ్లుశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం సత్తెనపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా 3 కోట్ల 45 లక్షల రూపాయలతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వచ్ఛ సత్తెనపల్లి కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి మంత్రి అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేసిన విషయాన్ని సభాపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. మంత్రి అయ్యన్నపాత్రుడు ఏ పథకం ప్రారంభించినా ఆ పథకం నిర్విఘ్నంగా సాగుతుందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వం నిరుపేద యువతకు వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మహిళల అభివృద్ధికి రుణాలు, పేద ముస్లిం మహిళల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం ద్వారా చేయూతనివ్వడం, ఇలా రాష్ట్రంలోని అన్నివర్గాల పేద యువతీ యువకులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని సభాపతి కోడెల పేర్కొన్నారు. సత్తెనపల్లి లాంటి వెనుకబడిన నియోజకవర్గం ఈరోజు రాష్ట్రంలో ప్రథమస్థానంలో దూసుకుపోతుందంటే దానికి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు నాకు సహకారం అందిస్తున్న మంత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో ప్రభుత్వం ఎన్ని పనులు చేసినా దానికి ప్రజల తోడ్పాటు వుంటేనే అన్నిరంగాల్లో ముందుకు వెళ్లగలమని ఆయన తెలిపారు.

అభివృద్ధిలో సత్తెనపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ వన్: మంత్రి అయ్యన్నపాత్రుడు

ఈరోజు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిన ఘనత ఎపి శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకే దక్కుతుందని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నేను రాష్ట్రంలో అభిమానించి స్ఫూర్తిగా తీసుకునే నాయకుల్లో ఎన్‌టిఆర్, చంద్రబాబు, స్పీకర్ కోడెల అని పేర్కొన్నారు. మహిళలకు ఇంటితోపాటు విద్య, రాజకీయాలలో రిజర్వేషన్‌తో పాటు రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హామీలన్నీ సకాలంలో నెరవేరుస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుని ప్రతిపక్షనేత జగన్ కాల్చివేయాలన్న మాటలు నన్ను ఎంతగానో బాధించాయన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రవర్తనకు భవిష్యత్‌లో ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్తారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్రంలోని గ్రామాల్లోని ఏ రోడ్లకు వెళ్లినా బురదతో వుండేవని, నేడు ఈ ప్రభుత్వం హయాంలో గ్రామంలో ఎటు చూసినా సిసి రోడ్లే కనిపిస్తున్నాయన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, స్మశానవాటికల నిర్మాణంలో గిన్నీస్‌బుక్ రికార్డు సాధించిన స్పీకర్ కోడెల రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు. పట్టిసీమకు ప్రతిపక్షం అడుగడుగునా అడ్డుపడింది కానీ నేడు విశాఖ జిల్లాలో ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతూ పంటలు సస్యశ్యామలంగా పండుతున్నాయన్నారు. ఈ సందర్భంగా టిడిపి యువనాయకులు డాక్టర్ కోడెల శివరామకృష్ణ వినతి మేరకు నరసరావుపేట-సత్తెనపల్లి ప్రధాన రహదారిలో నరసరావుపేటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వద్ద హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అనంతరం 267 డ్వాక్రా గ్రూపులకు బ్యాంక్ లింకేజి కింద 10 కోట్ల 76 లక్షలు, శ్రీనిధి కింద 79 గ్రూపులకు 5 కోట్ల 76 లక్షలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 396 మందికి కోటి 68 లక్షలు, చంద్రన్న భీమా కింద 10 మంది లబ్దిదారులకు 26 లక్షల 15 వేల రూపాయల చెక్కులను సభాపతి, మంత్రి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా విదేశీ విద్యకు ఎంపికైన పేద ముస్లిం విద్యార్థినికి రూ. 10 లక్షల చెక్కు, దుల్హన్ పథకం కింద 33 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 55 వేల రూపాయలు చొప్పున 16 లక్షల 50 వేల రూపాయలు, మౌజాం, ఇమామ్‌ల గౌరవ వేతనం కింద 32 మందికి 15 లక్షల 68 వేల రూపాయలు అందజేశారు. తొలుత స్థానిక మార్కెట్ యార్డులో రైతులకు భూసార పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు రాయితీపూ విత్తనాలను, గేదెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు కోడెల శివరామ్, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర దివ్యాంగుల కమిషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ల సాంబయ్య, ఆర్‌డిఓ బి శ్రీనివాసరావు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్న స్పెయిన్ దేశస్థులు

- అనంతలోనే నాలుగు రోజులు ఆర్‌డిటి కార్యక్రమాల పరిశీలన



అనంతపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి: భారతదేశంలో కోటీశ్వరులు ఎందరో ఉన్నారు. అందులో కొందరు మాత్రమే తమ సంపాదనలో సేవా కార్యక్రమాలకు వినియోగించి ప్రజలకు చేయూతనిస్తుంటారు. అయితే స్పెయిన్ దేశానికి చెందిన సామాన్య, మధ్యతరగతి వారు కూడా తన సంపాదనలో కొంత శాతం సమాజం కోసం, పేదవర్గాల అభ్యున్నతికి ఖర్చు చేస్తుంటారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా కేంద్రంగా దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థను స్పెయిన్ దేశానికి చెందిన దివంగత విన్సెంట్ ఫెర్రర్ నెలకొల్పారు. స్పెయిన్ దేశం ప్రతిష్టాత్మకమైన అవార్డును విన్సెంట్ ఫెర్రర్‌కు బహుకరించింది. వివిధ రూపాల్లో ఆర్‌డిటి చేస్తున్న సేవలకు మంచి పేరు వుంది. ప్రస్తుతం విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మాంఛూ ఫెర్రర్ నేతృత్వంలో ఆర్‌డిటి కార్యక్రమాలు అనంతపురం జిల్లాకే కాకుండా కర్నూలు, మహబూబ్‌నగర్ తదితర జిల్లాలకు కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్‌డిటి స్వతహాగాను, ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహించే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు స్పెయిన్ దేశానికి చెందిన సామాన్య, మధ్య తరగతి ప్రజలే కాకుండా ఇతర ముఖ్యులు కూడా జిల్లాకు పలుసార్లు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చూసి వెళ్లిన తరువాత వివిధ రూపాల్లో సహాయం చేస్తుంటారు. వాళ్ల విరాళాలతో చేయూతనిస్తూ వస్తున్నారు. ఈనేపథ్యంలో స్పెయిన్‌కు చెందిన వీసెంట్ నేతృత్వంలో 13 మంది బృందం అనంతపురం జిల్లాకు ఇటీవల వచ్చింది. జిల్లాలో ఈనెల 1వ తేది నుండి 4వ తేది వరకు బత్తలపల్లి, ఆత్మకూరు, బుక్కరాయసముద్రం, కర్నూలు జిల్లాలోని పత్తికొండ తదితర మండలాల్లో ఆబృందం పర్యటించింది. ఆర్‌డిటి ముఖ్యులు అన్నే ఫెర్రర్, డైరెక్టర్ తిప్పేస్వామిలను కలిసి ఆర్‌డిటి నేతృత్వంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించామని చాలా చక్కగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మొదటిసారి ఇండియాకు వచ్చి ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలు చూశామని, రెండవసారి వచ్చినప్పుడు తమ వంతు సాయం చేస్తామని ఆర్‌డిటి ముఖ్యులకు తెలియచెప్పి శనివారం ఉదయం టెంపో ట్రావెలర్‌లో 13 మంది బృందం పాండిచ్చేరికి బయలుదేరింది. అక్కడ కొన్ని పర్యాటక ప్రాంతాలు పరిశీలించి 8వ తేది రాత్రి చెన్నై విమానాశ్రయం నుండి స్పెయిన్‌కు తిరుగు ప్రయాణం అయ్యేలా టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే వారి ఆశలు గల్లంతయ్యాయి. విధి వక్రించడంతో 13 మంది బృందంలో నలుగురు స్పెయిన్ దేశస్థులు చిత్తూరు జిల్లా పుంగనూరు సమీపంలోని యాతాల వంక వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోవడం బాధాకరం. వారు ప్రయాణిస్తున్న టెంపో ట్రావెలర్ మదనపల్లి నుండి పుంగనూరు వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కంటైనర్ లారీ ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. ఈరోడ్డు ప్రమాదంలో నలుగురు స్పెయిన్ దేశస్థులతో పాటు అనంతపురానికి చెందిన డ్రైవర్ సాదిక్ (50) కూడా చనిపోయారు. చనిపోయిన వారిలో స్పెయిన్‌కు చెందిన వీసెంట్ (50), ఫ్రాన్సిస్కో (31), జోసాఫా (65), మారినానివేస్ (62)లు వున్నారు. ఇందులో మారినానివేస్, జోసాఫా మహిళలు కాగా మిగిలిన వారు పురుషులు. మరో బాధాకరమైన విషయమేమింటే ఈబృందానికి నాయకత్వం వహించిన వీసెంట్ కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈసంఘటనలో గాయపడిన వారిని బెంగళూరులోని కొలంబియా హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహాలను మదనపల్లి ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ఆదివారం బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రికి తరలించి అక్కడి మార్చురీలో భద్రపరుస్తారు. అ తర్వాత వారి మృతదేహాలను స్పెయిన్‌కు పంపనున్నారు. మదనపల్లి ఆస్పత్రి వద్ద ఆర్‌డిటి డైరెక్టర్ తిప్పేస్వామి తదితరముఖ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ గాయపడినవారికి ప్రత్యేక చికిత్సలు అందించేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సంఘటనపై స్పందించి తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

చిత్తూరు గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్‌కు అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం అనుమతి నిచ్చింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆర్థిక ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ప్రాజెక్టు పథకం కింద చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో 501.40 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. ఈ క్లస్టర్ ఏర్పాటుకు 339.80 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. ఈ క్లస్టర్ ఏర్పాటుకుగాను 111.43 కోట్ల రూపాయల గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆమోదం కొరకు ప్రతిపాదనలు పంపించింది. వీటిని పరిశీలించిన తదుపరి కేంద్రం ఈ క్లస్టర్ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ దానికి సంబంధించి శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది.

ఇష్టారాజ్యంగా సిఎం కార్యాలయం

చంద్రబాబుకు మాజీ చీఫ్‌సెక్రటరీ ఐవైఆర్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కార్యాలయం పనితీరుపై సీఎం చంద్రబాబునాయుడుకి రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు ఒక లేఖ రాశారు. గతంలో తెలుగుదేశం పాలన, మంత్రుల పనితీరును ప్రశ్నించిన ఆయన తాజాగా ముఖ్యమంత్రి కార్యాలయ వ్యవహారంపై ఆ లేఖ ద్వారా సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం రాజ్యాంగేతర శక్తిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాలకు విఘాతం కలిగించేలా సిఎం కార్యాలయం పని చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సిఎంఒ పాలనలో ఏమాత్రం పారదర్శకత కొనసాగడం లేదని, సంస్కరణలు అసలు అమలుచేయడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. సెక్రటేరియట్‌కు సమాంతరంగా సిఎం కార్యాలయం పనిచేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫైళ్లపై సిఎంఒ అధికారుల సంతకాలు లేకపోవడంతో ఇష్టారాజ్యమైందన్నారు. కార్యాలయంలో నిర్దేశించిన నిర్ణయాలకు అనుగుణంగా ప్రభుత్వ అధికారులు పనిచేయడం లేదని, ముఖ్యమంత్రి కార్యాలయంలోని రికార్డులన్నీ పదిలపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో సిఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంకోసం ప్రత్యేక మాన్యువల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఎండిగా పనిచేసిన సమయంలో తెలుగుదేశం పరిపాలనతోపాటు, రాష్ట్ర మంత్రుల పనితీరుపై సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో పలు పోస్టింగ్‌లుపెట్టారు. అప్పట్లో ఆ పోస్టింగ్‌లపై పెద్దఎత్తున దుమారంరేగింది. దీంతో కృష్ణారావు వ్యవహారశైలిపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు ఆయనను ఆ పదవి నుండి తప్పించారు. తాజాగా ముఖ్యమంత్రి కార్యాలయం వ్యవహరిస్తున్న తీరుపై సిఎం చంద్రబాబుకి లేఖ రాయడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

గిరిజన గురుకులాల్లో 330 పోస్టులు మంజూరు

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో 330 బోధనా, బోధనేతర పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 84 గిరిజన హాస్టల్స్‌ను 30 గిరిజన గురుకుల పాఠశాలలుగా మార్చిన ప్రభుత్వం వాటిలో 270 టీచింగ్, 60 నాన్ టీచింగ్ పోస్టులను మంజూరు చేసింది. ఇవి మైదాన ప్రాంతాలైన గుంటూరు, ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపూర్ జిల్లాల్లో ఉన్నాయి. వీటితో పాటు గిరిజన హాస్టళ్ల నుండి గురుకులాలుగా మార్చబడిన 50 గురుకులాల్లో 50 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసింది.

చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు అమానుషం

- పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన టిడిపి కార్యకర్తలు, నాయకులు
- హత్యా రాజకీయాలకు వారసత్వంగా వచ్చిన బుద్ధిమారలేదు
- ఆయన్ని చట్టపరంగా శిక్షించాలి: ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి



శనివారం విశాఖలో 'జగన్‌లో చనిపోయిన మానవత్వానికి అంతిమ యాత్ర' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త: నంద్యాలలో జరిగిన వైఎస్సార్‌సీపీ బహిరంగ సభలో సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చిచంపాలి అన్న ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిని చట్టపరంగా శిక్షించాలని ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి డిమాండ్ చేశారు. టీడీపీ అర్బన్ పార్టీ శనివారం ఉదయం జివిఎంసి కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద 'జగన్‌లో చనిపోయిన మానవత్వానికి అంతిమ యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరై నిరసన తెలిపారు. పోలీసులు అనుమతించకపోవడంతో శవయాత్ర నిరసనకు బదులుగా గాంధీ విగ్రహం నుంచి పాదయాత్ర నిర్వహించారు. జగన్ మాస్క్ ధరించి పెద్దఎత్తున నినాదాలు చేస్తూ దున్నపోతుతో సహా యమధర్మరాజు, చిత్రగుప్తుడు, యమభటులు వేషధారణలుతో ఊరేగింపు చేశారు. జగన్ కటౌట్‌పై టీడీపీ కార్యకర్తలు చెప్పులతో కొట్టి పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి మాట్లాడుతూ జగన్ విచక్షణారహితంగా సిఎంగా వున్న చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని అనడం దురదృష్టకరమన్నారు. తండ్రి వయస్సు వున్న చంద్రబాబుపై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. హత్యా రాజకీయాలకు వారసత్వంగా వచ్చిన జగన్ ఆ బుద్ధిపోనివ్వకుండా హత్యారాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. నంద్యాలలో ఎలాగైనా గెలవకపోతే రాజకీయంగా మనుగడ వుండదనే యోచనతోనే జగన్ పిచ్చికెక్కెలా మాట్లాడతున్నారని ఆరోపించారు. టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ హత్యా రాజకీయాలకు వారసత్వంగా వచ్చిన జగన్ ఆ బుద్ధి పోనివ్వకుండా హత్యారాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. కబ్జాలు, రౌడీయిజం ఆయనకే చెల్లుతాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అనేక అక్రమాలకు నిలయంగా మార్చుకుని జైలులో ఊచలు లెక్కపెట్టినా సిగ్గురాలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభాహైమావతి, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, టీడీపీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభిరామ్, ఎండి నజీర్, పీలా శ్రీను, అన్నంరెడ్డి వాణి, సనపల పాండురంగారావు, పుచ్చా విజయ్‌కుమార్, పుక్కళ్ళ అప్పన్న, సుజాత, కాకి గోవిందరెడ్డి, పరదేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

● మహిళా సంఘాల్లో 100శాతం అక్షరాస్యతకు కృషి చేయండి

● విఓఆర్‌ఒలకు నర్సరీల ఏర్పాటుతో ఆదాయం: జూపల్లి

● మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విఓఎలు



శనివారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న విఓఆర్‌ఒలు, విఓఎలు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్లకు రూ.3000గౌరవ వేతనం ఇస్తామన్న హామిని నిలుపుకున్నామని, విఓఏలు కూడా ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి జూపల్లి కృష్ణారావు విఓ ఏలను కోరారు. విఓఏలకు రూ.3వేల గౌరవ వేతనాన్ని ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఓల్డ్ ఎంఎల్ఏ క్వాటర్స్‌లో శనివారం మంత్రిని విఓఏలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈయేడాది ఏప్రిల్ నుంచి విఓఏలకు రూ.3000గౌరవ వేతనం ఇవ్వనున్నామన్నారు. గతంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఇచ్చిన హామి మేరకు మార దర్శకాలను విడుదల చేశామని, రాష్ట్రంలోని 18, 336 మంది విఓఏలకు ప్రయోజనం చేకూరు తుందన్నారు. గ్రామాలలో మహిళా చైతన్యంతో పాటు, సామాజిక రుగ్మతలు రూపు మాపడంలో, అక్షరాస్యతను పెంచడంలో విఓఏలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇలాగే ఉపాధి హామీ, హరితహారం లాంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు విఓఏలు పనిచేయాల న్నారు. ఇప్పటి వరకు విఓల మీటింగ్‌లు ఏర్పాటు చేయడం, బుక్ కీపింగ్ చేయ డమే విఓఏల బాధ్యతగా ఉండేదని, ఇక నుంచి ప్రభుత్వ కార్య క్రమాలను విజయవంతం చేయడంలోనూ బాధ్యతా యుతంగా పనిచేయాలనికోరారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లోని సభ్యుల్లోని సభ్యులందరినీ అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. అలాగే విఓల ఆదాయాన్ని పెంచు కునేం దుకు మార్గాలు అన్వేషించాలన్నారు. ఇందులో భాగంగానే విఓల ఆధ్వర్యంలో నర్స ఈరల ఏర్పాటుకు కూడా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏరా ్పటు చేస్తున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

ప్రొ.జయశంకర్ కన్న కలలు సాకారం చేస్తున్న ప్రభుత్వం

రాష్ట్ర జనవనరుల యాజమాన్య సంస్థ చైర్మన్ వి.ప్రకాష్‌రావు



శనివారం రాజేంద్రనగర్‌లో జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘట్టిస్తున్న వి.ప్రకాష్

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: ప్రొ. జయశంకర్ కన్న కలలను సాకారం చేసే దిశగా సిఎం కె.చంద్రశేఖర్‌రావు బంగారు తెలంగాణ నిర్మా ణం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర జనవనరుల యాజమాన్య సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ రావు అన్నారు. శనివారం రాజేంద్రనగర్‌లోని ప్రొ. జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాల యంలోని వ్యవసాయ కళాశాలలో నిర్వ హించిన ప్రొఫెసర్ జయశంకర్ 83వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసం గించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రావు మాట్లా డుతూ.. సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో నీళ్ల, నిధులు, నియా మకాలు, విద్యుత్‌లో తెలంగాణకు జరిగిన అన్యా యాలను వెలుగెత్తి చాటి, తెలంగాణ ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి ప్రొ. జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షతన వహించిన ఉపకులపతి డా. వి.ప్రవీణ్‌రావు మాట్లాడుతూ..వ్యవసాయ శాఖ నియామకాల్లో 1400 పోస్టులను భర్తీ చేశారని, మరో 500 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుండి అనుమతి లభిం చిందని, దీంతో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. 242 పోస్టుల భర్తీ కోసం వారం రోజులల్లో నోటిఫికేషన్ విడుదల చేయా నున్నామని, సాగునీటి విషయంలో ఏటా 25 వేల కోట్ల నిధులతో పెద్దఎత్తున ప్రాజె క్టులు చేపడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి రచనలో రూపొందించిన తెలంగాణ పితామహా స్పూర్తి గీతాల సీడీని ఉపకులపతి డా. వి.ప్రవీణ్‌రావుతో కలసి ప్రకాష్‌రావు ఆవిష్కరించారు. ప్రకాష్ రచించిన తెలంగాణ మూవ్‌మెంట్స్ గ్రంథా న్ని ఉపకులపతి ఆవిష్కరించారు. ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశా రు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఎస్.సుధీర్‌కుమార్, పాలక మండలి సభ్యులు డా. మనోహార్‌రావు, వ్యవసాయ కళాశాల అసోసి యేషన్ డా.జె.సత్యనారాయణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడి

మోడీ దిష్టిబొమ్మ దగ్ధం, యువజన నేతల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: రాహుల్‌గాంధీపై గుజరాత్‌లో జరిగిన దాడికి నిరసిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాల యంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ నేతలు మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. యువజన కాంగ్రెస్ నేతలు మొదట గాంధీభవన్ వద్ద ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేయాలని భావించగా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీంతో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దిష్టిబొమ్మతో సహా బిజెపి రాష్ట్ర కార్యాలయంవైపు పరుగులు పెట్టారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడించారు చేరుకుని గేటును దూకేందుకు ప్రయత్నించారు. అప్పటికే రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్‌నేతలు బిజెపి వ్యతిరేక నినాదాలు చేస్తూ మోడీ దిష్టిబొమ్మను దహసం చేశారు. పోలీసులు యువజన కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి గోషామహాల్‌కు తరలించారు. ఈ సందర్భంగా యువజన కా ంగ్రెస్ నేతలు మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై బిజెపి దాడులను తీవ్రంగా ఖండించారు. మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. బిజెపి పాలన నియంతృత్వంగా సాగుతోందని రాబోయే ఎన్ని కల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మోడీ తక్షణమే క్షమాపణ చెప్పాలని లేకపోతే రాబోయే బిజెపి నేతలపై దాడులు తప్పవని హెచ్చరించారు. సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రబాకర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, వెంకట్ గురజాల, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కోటం అనీల్‌కుమార్, ఉపాధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి రవి, మధుసూదన్, నాంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మెట్టు సాయి, హైదరాబాద్‌పార్లమెంట్ ప్రధానకార్యదర్శి నీరజ్, ఖైరతాబాద్ నియోజక వర్గం అధ్యక్షులు సాయిరాజ్, సికింద్రాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు అభిషేక్‌లతో పాటు పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ రోడ్లకు కెటిఆర్ ప్రశంసలు

హైదరాబాద్ ఆగస్టు 5, ప్రభాతవార్త: దేశ రాజధాని రోడ్లుపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కెటిఆర్ ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న ఆయన అక్కడి రోడ్ల తీరును చూసి, అక్కడ ఏర్పాటు చేసిన జంక్షన్లు, పార్క్లు వంటి వాటికి ముగ్ధుడయ్యారు. ఒక క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన జంక్షన్లు, పార్కులు చాలా బాగున్నాయి అంటూ ట్వీట్ చేశారు. ఇలాంటి రోడ్లను, జంక్షన్లను హైదరాబాద్‌లో కూడా చూడాలను కుంటున్నానని ట్వీట్‌లో పేర్కొన్నారు. అక్కడ తను బస చేసిన గది నుంచే ఢిల్లీ రోడ్ల ఫోటోలు తీసారు.

సిఎం హామీల పనులకోసం ఎస్‌డిఎఫ్ నిధుల విడుదల

హైదరాబాద్ ఆగస్టు 5, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేసింది. ఈమేరకు వీటి కోసం రూ.27.76కోట్లను మంజూరు చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.పి.ఆచార్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి తన పర్యటనల్లో భాగంగా కేశవరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సభలో తన దృష్టికి గ్రామస్థులు తీసుకువచ్చిన పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ పనుల పూర్తికి రూ.12.26కోట్లను ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే శామీరపేట మండలం లక్ష్మాపూర్ గ్రామ పర్యటనలోనూ పలు పనులను పూర్తి చేస్తానని సిఎం హామీ ఇవ్వగా వాటిని పూర్తి చేయడానికి రూ.15.50కోట్లను సర్కారు మంజూరు చేసింది.

జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ప్రమోషన్లు

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త: వైద్య ఆరోగ్య శాఖలో పలువురు జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పదోన్నతులుకల్పిస్తూప్రభుత్వం శని వారం ఉత్తర్వులు జారీ చేసింది. 2016-17 ప్యా నెల్ ఇయర్ స్క్రీనింగ్ కమిటి క్లియర్ చేసిన వారికి ఈ పదోన్నతులు కల్పించడం జరిగింది. అసోసి యేట్ ప్రొఫెసర్ డా.మొహమ్మద్ యూసుఫ్ ఖాన్ ను నిజామాబాద్ ప్రభుత్వం జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమించారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంహెచ్‌ఆర్‌డి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: మెరిట్ స్కాలర్‌షిప్‌ల కోసం నూతన విద్యార్థుల నుంచి ఎంహెచ్‌ఆర్‌డీ దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఇంటర్మీడియేట్ విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎ.అశోక్ తెలిపారు. అక్టోబర్ 31వ తేదీలోగా అర్హత కలిగిన అభ్యర్థులు దర ఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే వారు 2017 మార్చిలో ఇంటర్మీడియేట్ పూర్తి చేయడంతో పాటు అత్యధిక శాతం మార్కులను కలిగి ఉండాలన్నారు. 2017 -18 విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యను అభ్యసించే వారు ఈ స్కాలర్‌షిప్‌ల కోసం ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మెరిట్ స్కాలర్‌షిప్‌ల అర్హులైన వారి జాబితాను తెలంగాణ వెబ సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. నూతన దరఖాస్తులను అక్టోబర్ 31వ తేదీ వరకు ద రఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ఎంహెచ ఆర్‌డీ 2016-17 మొదటి, 2015-16రెండవ బ్యాచ్‌ల రెన్యూవల్‌కు ఆగస్టు 31వ తేదీని చివరి తేదీగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రానికి 2570 మందికి ఈ స్కాలర్‌షిప్‌లకు ఇచ్చేందుకు ఎంహెచ్‌ఆర్‌డీ అవకాశం కల్పించిందని తెలిపారు.

మార్కెట్ కమిటీల కాలపరిమితి పెంపు

హైదరాబాద్, అగస్టు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవీ కాలం ముగియడంతో, వాటిని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. వీటికి సంబంధించి వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారధి శనివారం వేర్వేరు ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా సాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ కాలాన్ని జూలై 22వ తేదీ నుండి ఆరు నెలల పాటు పొడిగించింది. అలాగే కామారెడ్డి జిల్లాలోని బాచికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీతోపాటు, మద్‌నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కాలపరిమితిని జూలై 22 నుండి ఆరు నెలల పాటు పొడిగించింది. వీటితోపాటు, ఇదే జిల్లాలోని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిట పదవీ కాలాన్ని ఈనెల 2వ తేదీ నుండి ఆరు నెలలపాటు ప్రభుత్వం పొడిగించింది.

జిఒ నం.30 కొట్టి వేయలేదు: కాపు న్యాయవాదుల సంఘం

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 5, ప్రభాతవార్త: ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కాపులకు రిజర్వేషన్‌లు అమలుచేయాల్సిందేనని, జీవో నెం.30ను కొట్టివేశారనడంలో వాస్తవం లేదని కాపు న్యాయవాదుల సమాఖ్య పేర్కొంది. ఈ మేరకు శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బార్ కౌన్సిల్ మెంబర్ చిదంబరం, శ్రీధర్, లక్ష్మణ్, కోటేశ్వరరావులు మాట్లాడుతూ కాపుల కోసం ముద్రగడ పోరా డుతున్న నేపథ్యంలో బీసీ సంఘాల నేత ఆర్. కృష్ణయ్య జీఓ 30ని కోర్టు కొట్టివేసిందని చెప్పడం సరికాదన్నారు.

జీవో నెం.30ని సవాల్ చేస్తూ కృష్ణయ్య కోర్టును ఆశ్రయించగా హైకోర్టు మెజార్టీ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విష యాన్ని గుర్తుచేశారు. ఎన్నో ఏళ్ళుగా అన్ని ప్రభు త్వాలు రిజర్వేషన్‌లు కల్పిస్తామంటూ కాపులను మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా ఎన్నికలకు ముందు మ్యాని ఫెస్టోలో రిజర్వేషన్‌లు అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. ఇప్పటికైనా చంద్ర బాబు తక్షణమే స్పందించి కాపులకు న్యాయం చేయక పోతే న్యాయవాదులు కూడా ఆందోళనకు సిద్దమవు తారని హెచ్చరించారు.

11వ పిఆర్‌సిని నియమించాలి

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

హైదరాబాద్, అగస్టు 5 ప్రభాతవార్త: ప్రస్తుత పిఆర్‌సి 2018 జూన్ నెలాఖరుకు ముగియనున్న దృష్ట్యా వెంటనే 11వ పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్ర సంఘం అత్యవసర కార్యవర్గ సమావేశం శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని గృహకల్పనందుగల సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేసిన తీర్మానాలను సెంట్రల్ కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి మమత, ఎం సత్యన్నారాయణ ఒక ప్రకటనలో విడుదల చేశారు. జోనల్ వ్యవస్థను రద్దు చేసి రెండంచెల విధానాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వ నిర్ణయాన్ని సమావేశం స్వాగతించింది. స్టేట్ క్యాడర్‌కు కేటాయించిన పోస్టుల్లో ఇతర రాష్ట్రాల నుంచి అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక అభ్యర్థులకు నష్టం జరుగకుండా 90 శాతం పోస్టులను స్థానికులతో నింపాలని తీర్మానించింది. అలాగే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినపుడు ఉన్న ఉద్యోగులను 31 జిల్లాలకు కేటాయించడం జరిగింది. పదవీ విరమణ మరియు అంతకుముందు ఉన్న ఖాళీల వల్ల ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరిగింది. దీన్న దృష్టిలోఉంచుకుని ఖాళీలన్నింటినీ ప్రమోషన్లు, నియామకాల ద్వారా భర్తీ చేయాలి. కాగా మహబూబ్‌నగర్ జాయింట్ కలెక్టరుగా పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన ఒక ఐఏఎస్ అధికారి రెవెన్యూ ఉద్యోగిపై చేయిచేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరింది. ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, జర్నలిస్టులకు వైద్య సదుపాయాన్ని సమకూర్చుతున్న వెల్‌నెస్ సెంటర్ల పనితీరును ప్రశంసిస్తూ అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఈ సెంటర్లను ఏర్పాటు చేయాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులైన వారికి పదవీ కాలాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ పొడిగించవద్దు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమావేశం తీర్మానించింది. అలాగే ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెంటనే స్వరాష్ట్రానికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరింది. 31 జిల్లాల టిజిఓస్ కార్యకలాపాలను చూసేందుకు 10 మంది కోఆర్డినేటర్లను నియమిస్తూ తీర్మానం చేసింది. అంతేకాకుండా రాష్ట్ర, సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌పై ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి అందులో ముఖ్య సంఘాలను భాగస్వాములను చేయడాన్ని సమావేశం స్వాగతిస్తూ తీర్మానించింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కోశాధికారి విష్ణువర్థన్‌రావు, సహాఅధ్యక్షులు కె.పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్ సహదేవ్, టి రవీందర్‌రావు, డా. మధుసూధన్‌గౌడ్, కార్యదర్శులు మిర్జాఆలీబేగ్, డి అరుణ్‌కుమార్, వి.సుజాత, బి.వెంకటయ్య, ఓంప్రకాష్, జి.నర్సింహులు, కార్యనిర్వాహక కార్యదర్శి డా. వి.ఉమాకాంత్, ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబి కృష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లుతోపాటు, కేంద్ర సంఘం కార్యవర్గం, రాష్ట్రంలోని 31 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల 54 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త: లైబ్రరి అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ తెలిపింది. ఐదు నెలల కాలవ్యవధిగల ఈ కోర్సును గుర్తింపు పొందిన ఇనిస్టిట్యూషన్స్‌లో ఆగష్టు 2017 నుండి డిసెంబర్ 2017 వరకు నిర్వహిస్తున్నారు. కాచిగూడ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల జ్ఞాన సాయి లైబ్రరీ సైన్స్ ఇనిస్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని నవీన్ వివేకానంద లైబ్రరీ సైన్స్ లలో ఈ కోర్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇనిస్టిట్యూట్‌లో ఆంగ్ల మాధ్యమంలో 40, తెలుగు మాధ్యమంలో 40 చొప్పున ఒక్కో సంస్థలో మొత్తం 80 సీట్లు ఉన్నాయని మూడు సంస్థల్లో కలిపి 120 సీట్లు ఉన్నట్లు తెలిపారు. లైబ్రరీ సైన్స్ కోర్సులో చేరడానికి ఇంటర్మీడియట్ విద్యార్హత గల వారు అర్హులు. ప్రవేశాలకు మెరిట్ ఆధారంగా జరుగుతుంది. ఇంటర్‌లో ఒకేషనల్‌తో చదివిన వారు దీనిని అర్హులకు కారు. డిగ్రీ అర్హత కలిగిన విద్యార్థులకు 5, పిజి అర్హత గల విద్యార్థులకు 10 మార్కులు కలుపడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశాలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ వర్తిస్తుంది. మహిళా అభ్యర్థులకు 33 1/3 శాతం సీట్లు రిజర్వ్ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, ప్రభుత్వ లైబ్రరీస్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ కార్యాలయంలో పనిచేసే వారి కోసం 10 శాతం సీట్లు రిజర్వు చేయడం జరిగింది. ఆసక్తి గల అభ్యర్థులు ఆయా సంస్థల నుండి దరఖాస్తు ఫారాలను పొందాలని తెలిపారు. దరఖాస్తు ఫారాల విక్రయం ఆగష్టు 4 నుండి ప్రారంభమయ్యింది. ఆగష్టు 9 దరఖాస్తు విక్రయానికి చివరితేది. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను 9వ తేదీలోగా అందజేయాలని కోరారు.



శనివారం కరీంనగర్‌లో జరిగిన దీక్షలో మాట్లాడుతున్న సిఎల్పీనేత జానారెడ్డి

మెడికల్ కళాశాల కెసిఆర్ ఇవ్వకుంటే మేము ఇస్తాం

❖ ఇచ్చిన హామీలపైఅడుగడుగునఆనిలదీయండి

❖ పొన్నంకు సంఘీబావం తెలిపిన సిఎల్పీ నేత జానారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

హామీ ఇచ్చిన మెడికల్ కళాశాలను సిఎం కెసిఆర్ ఇవ్వకుంటే రెండేళ్ల తర్వాత ప్రభుత్వంలోకి వచ్చి కాంగ్రెస్ ఇస్తుందని సిఎల్పీనేత జానారెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం మంకమ్మతోటలోని దీక్షా శిబిరంలో మాజీ ఎంపి పొన్నంను పరామర్శించారు. ప్రభుత్వం అమలు చేయాల్సిన కార్యక్రమాల్లో ముందుకు సాగకపోతే ప్రజలకు నమ్మకం సన్నగిల్లి ప్రజలకు నమ్మకం సన్నగిల్లి రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం సహజమని కిరన్‌కుమార్‌రెడ్డి ఎలాగూ ఇవ్వలేదు ఆ తర్వాత సిఎం హోదాలో చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ఆనాడు తెలంగాణ కోసం పార్లమెంట్‌లో పోరాడిన పొన్నం మెడికల్ కాలేజి కోసం కిరన్‌తో సంప్రదింపులు చేస్తానంటే తానే వారించానని తెలంగాణ తెచ్చుకున్నక మనమే సాధిద్దామని చెప్పానన్నారు. ఆనాడు అధిష్టానాన్ని ఎదిరించి తెలంగాణకు చెందిన ఎంపిలు ఎమ్మెల్యేలు ఒక్కటై కెసిఆర్ కోరిక మేరకు అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాజీనామాలు చేసి బాసటా నిలిచామని జెఎసి అంకురార్పణకు కీలక భూమిక పోషించామని అన్నారు. కెసిఆర్‌కు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పునాది మరిచిపోతే ముందుముందు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తాను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని ఇంకా అనేక హామీలు డబుల్ బెడ్‌రూం మూడెకరాల భూమి ఇవ్వాల్సి ఉన్నప్పటికి బాద్యతను గుర్తుచేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవడంలో వైఫల్యం పొంది నియంతృత్వ పోకడలకు పోతే ప్రజాస్వామిక విధానంలో ర్యాలీలు నిరసనలు దీక్షలు చేపట్టే ఆస్కారం ఏర్పడుతుంది ప్రజలకు వివరించే అవకాశం ప్రభుత్వం కల్పించాలి శాంతిబద్రతలకు భంగం విద్యాసంస్థల యజమానులకు బెదిరింపులు సరైంది కాదన్నారు. కాంగ్రెస్ దీక్ష సఫలీకృతం అవుతుందని ఆకాంక్షించారు. పొన్నం ప్రభాకర్‌కు సంఘీబావం తెలుపుతూనే ఆమరణకు బదులు నిరవధిక దీక్షగా మార్చి గ్రామగ్రామాన ఉద్యమాలు చేయాలని సూచించారు. అంతకు ముందు సిఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని కాంగ్రెస్ అధిష్టానం కిరన్‌కుమార్‌రెడ్డిని పక్కకు తప్పించి తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిందని కానీ ప్రజలను మోసం చేయలేదని గుర్తుచేసారు. కరీంనగర్ తర్వాత ప్రకటించిన సిద్దిపేటకు 715 కోట్లు నిధులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నిలదీసారు. చిత్తశుద్ది ఉంటే కరీంనగర్‌కు కూడా మెడికల్ కళాశాల ఇవ్వాలని డిమాండ్‌చేసారు. నూతన జిల్లా అయిన జగిత్యాలకు కూడా మంజూరుచేయాలని రోగులకు దూరభారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉదయం 10.15 గంటలకు పొన్నంకు పూలమాల వేసి ఆమరణ నిరాహార దీక్షను డిసిసి అధ్యక్షులు కటకం మృత్యుంజయం ప్రారంభించగా వేయి మంది కార్యకర్తలు దీక్షాశిబిరం చుట్టూ రక్షణ కవచంగా నిలిచారు. ఈ దీక్షలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపెల్లి మోహన్, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కటకం మృత్యుంజయం తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై దాడి ఘటనపై సిబిఐ విచారణ జరపాలి: పొంగులేటి

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: రాహుల్‌గాంధీపై గుజరాత్‌లో జరిగిన దాడిని శాసనమండలి ప్రతిపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో మోడీ ఈ ఘటనను ఖండించి విచారణకు ఆదేశించాలని అనుకున్నామని అయితే ఈ ఘటన మోడీ పాలనను స్పష్టం చేస్తుందన్నారు. దేశ ప్రజలకు ఎలాంటి సంకేతాలు పంపిస్తున్నారని విమర్శించారు. నెహ్రు,గాంధీ కుటుంబాలపై ఎందుకు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రశ్నించారు. ప్రజాసామ్య హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. గుజరాత్ ఘటనపై సిబిఐతో విచారణ జరిపించాలని

తుమ్మలను పరామర్శించిన పలువురు మంత్రులు, నేతలు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 5, ప్రభాతవార్త: తీవ్ర అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రోడ్డు, భవనాల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డిలు పరామర్శించారు. రక్తపువాతులు చేసుకున్న మంత్రి తుమ్మలను శుక్రవారం కుటుంబసభ్యులు సోమాజీగూడలోని యశోద ఆసుపత్రికి తరలించిన విషయం విదితమే. పొట్టలో అల్సర్ వల్ల రక్తపు వాంతులు అవుతున్నట్లు గుర్తించిన వైద్యులు ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆసుపత్రికి వెళ్ళిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు తుమ్మల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

టిఆర్‌ఎస్‌లో చేరనున్న అంబిక, రజినీష్

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ సెక్రటరీ ఎస్.రజినీష్, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ ఎస్.అంబికలు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. తమ జీవితాలను మొత్తం పార్టీకి దారదత్త చేసినప్పటికీ, ఎలాంటి గుర్తింపు లేదని, అందకే పార్టీ పదవులు, సభ్య త్వానికి రాజీనామా చేసి ఆదివారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్య మంత్రి కె.చంద్రశేఖరరావు చేస్తున్న కార్యక్రమాలు, లీడర్ షిప్‌లో కొనసాగనున్నట్లు తెలిపారు.

సాంఘిక సంక్షేమ బోర్డు ఉద్యోగులకు రాఖీ కట్టి హెల్మెట్ బహుకరించిన చైర్‌పర్సన్

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త: సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించుకునే రాఖీ పండుగను సామాజిక బాధ్యతగా హెల్మెట్ బహుకరించి జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఒరవడికి నాంది అని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాతా నాగేందర్ యాదవ్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత రాఖీ పండుగకు ఇచ్చిన పిలుపు మేరకు సిస్టర్ ఫర్ చేంజ్ పేరుతో శనివారం నాంపల్లిలోని సాంఘీక సంక్షేమ బోర్డు కార్యాలయంలో చైర్‌పర్సన్ రాగం సుజాతా యాదవ్ ఉద్యోగులకు రాఖీ కట్టి హెల్మెట్ ను బహుకరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశ్యంతో కవిత వినూత్నంగా సిస్టర్ ఫర్ ఛేంజ్ నినాదంతో రాఖీ పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు. అక్కా చెల్లెళ్లు సోదరులకు హెల్మెట్ బహుకరించాలని సూచించారు. కవితక్క పిలుపు మేరకు అందరూ సామాజిక బాధ్యతగా రాఖీ పండుగను వినూత్నంగా జరుపుకోవాలన్నారు. అందులో భాగంగానే సాంఘీక సంక్షేమ బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులకు రాఖీ కట్టి హెల్మెట్‌ను బహుకరించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జయశ్రీ, అకౌంటెంట్ సత్యనారాయణ, మురళి, కిరణ్, సురేష్, నరేందర్, నర్సింహా, వకుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దిక్కుతోచని స్థితిలో రైతులుంటే.. ప్రతిపక్షాలను దూషించడంలోనే పాలకులు బిజీ: రావుల

హైదరాబాద్ ఆగస్టు 5, ప్రభాతవార్త: తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వ పాలకులు వ్యక్తిగత ప్రచారం చేసుకుంటూ ప్రతిపక్షాలను దూషించడంతోనే కాలయాపన చేస్తున్నారని తెలంగాణ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని పంటల పరిస్థితులపై సమీక్ష చేసే సమయం కూడా దొరకడం లేదన్నారు. ఇక మంత్రులకయితే వ్యవసాయ పరిస్థితులపై అవగాహన లేదన్నారు. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో వరి పంట వేసే అవకాశం ఉండగా ముందస్థు వర్షాల కారణంగా 30లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేశారని తెలిపారు. ఆగస్టు ప్రారంభం నాటికి రాష్ట్రంలో 40శాతం వర్షం తక్కువ నమోదైందన్నారు. దీని ప్రభావం నుంచి ఎలా బయటపడాలో ఆలోచించక ప్రభుత్వం రోజుకో కొత్త ప్రాజెక్టు పేరు చెప్పడం, లేదంటే ప్రాజెక్టుల అంచనాలను పెంచుతూ పోవడం మాత్రమే చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో నీటి లభ్యత పట్ల ప్రభుత్వానికి అవగాహన ఉందా అనే అనుమానం కలుగుతోందన్నారు. కర్ణాటకలో అల్మట్టి, నారాయణపూర్ నిండినా జూరాలకు నీరు రావడం లేదన్నారు. రాయచూర్ వద్ద కర్ణాటక కొత్త ప్రాజెక్టు నిర్మిస్తున్నదని టిడిపి ప్రభుత్వం దృష్టికి తీసుకువెలితే అది పావు టిఎంసీ కూడా కాదని టిఆర్ఎస్ నేతలు ఎగతాలి చేశారన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసుల చేత కొట్టిస్తున్నారన్నారు. ఆగస్టు 15లోపు నేరెళ్ల సంఘటన బాదితులను ఆదుకోకపోతే ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా సిరిసిల్లలో ప్రజాసంఘాలతో కలిసి కార్యక్రమం చేపడతామన్నారు.

ఎంత మధురమోయి ఈ స్నేహం

స్నేహధనాన్ని మించిన ధనం లేదు. స్నేహితుడ్ని మించిన ఆప్తుడూ లేడు. వివిధ ప్రాంతాల వారి మధ్య చిగురించే స్నేహం వారి మధ్య ఎనలేని బంధాన్ని పెనవేస్తుంది. బ్రతుకు పోరాటం పయనం సాగించే బాటసారులకు స్నేహం అందిస్తుంది. అమృతహస్తాన్ని, ఆనందాల జల్లులను కురిపిస్తుంది. కులం, మతం, వర్గం కుళ్లులో కొట్టుమిట్టాడే జీవితాలకు తీరం చేర్చే నావ స్నేహం. యాంత్రిక జీవితాన్ని గడిపే జీవికి దొరికే కొండంత అండ స్నేహం.

చలిలో వెచ్చని స్పర్శలా ఉంటుందా ఆప్త హృదయం. ఎవరు ఎవరితో స్నేహం చేయవచ్చంటే మాత్రం సమాధానం అపరిమితం. ఫలానావారు ఫలానా వారితోనే స్నేహం చేయాలన్న నిబంధన ఏదీ లేదు. చిన్నా పెద్దా, తేడా, అసలే లేవు. అరవై ఏళ్లవారు పదహారేళ్లవారితో స్నేహం చేయవచ్చు. ధనం, హోదా లాంటివేవీ స్నేహసామ్రాజ్యంలో చోటులేదు. స్నేహం చేయడానికి కావలసింది ఒకరినొకరు అర్థం చేసుకోవడం, స్నేహితుని భావాలను పంచుకోవడం. ఇదే స్నేహానికి కనీస అర్హత.

తల్లిదండ్రులతో, అక్కాచెల్లెళ్లతో, అన్నదమ్ములతో పంచుకోలేని ఎన్నో విషయాలను స్నేహితులతో పంచుకుంటుంటారు. మనసును తేలిక పరచుకుంటుంటారు. ఒకరంటే ఒకరికి అవగాహనను కలిగించి,



ఒకరి మీద ఒకరికి నమ్మకం కుదిర్చి ఒకరిని విడిచి ఒకరు ఉండలేనట్లుగా చేసే శక్తి స్నేహానికుంది. మానవత్వ విలువలను ఎన్నింటినో స్నేహం ద్వారానే తెలుసుకుంటారు. స్నేహంలో త్యాగం, నమ్మకం గౌరవం ఉన్నాయి. అందుకే స్నేహానికి అంత విలువుంది. కష్టాల్లో సైతం ఓదార్పును ఇచ్చేది స్నేహం. బాధలైనా, సంతోషమైన ఎవరితో ఎక్కువగా పంచుకోగలం. ఇవన్నీ చెప్పుకునేందుకు దేవుడు మనకొక మనసు ఇచ్చాడు. ఆ మనసుకో స్నేహితుడినిచ్చాడు. **ఎ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఫ్రెండ్ ఇన్ డీడ్** అని అంటారు. ఆపదలో ఆదుకునేవాడే అసలైన మిత్రుడని దీనికి సందేశం.

మల్లెలా తెల్లనిది, మంచుకన్నా చల్లనిది స్నేహబంధం. మల్లెపూవులా స్వచ్ఛమైన మనస్సు కలిగి, మంచులా కరిగే దయార్ద్ర హృదయం కలిగి, నీతి నిజాయితీలతో ఉన్న స్నేహం కలకాలం నిలుస్తుంది. భగవంతుడికి, భక్తుడికి, గురువుకు, శిష్యుడికీ మధ్య ఉండే సంబంధం కూడా ఒక విధమైన స్నేహబంధమే. స్వార్థమెరుగని త్యాగానికి ప్రతీక అయిన స్నేహ సౌందర్యాన్ని ఆస్వాదించమని, అనుభవించని వ్యక్తి ఈలోకంలో ఉండడేమో! మన వ్యక్తిత్వం స్నేహంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది. లింగభేదాలు లేని స్నేహమే అసలైన స్నేహం. స్నేహితులను బట్టే వాతావరణం కూడా మారిపోతూ ఉంటుంది. స్నేహితులే ఒక వాతావరణంగా ఉంటారు. కెరీర్‌కు స్నేహం దోహదం చేస్తుంది. కాని ఈతరం కుర్రకారు స్నేహానికి కొత్త భాష్యం చెబుతున్నారు. స్నేహితులతో కాకుండా ఇంట్లో ఛానళ్ల మార్చడంలో ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. నవ్వుతూ పలకరించుకోవడం కన్నా నాలుగు డబ్బులు వెనకవేసుకోవడమే జీవన విధానమని భ్రమిస్తున్నారు. చివరికి పొందే దానికన్నా పోగొట్టుకునేదే ఎక్కువ. ఇంత పరుగు తీశాక ఎప్పుడో బతుకు మలిసంధ్యలో ఇంటి వరండాలో వాలుకుర్చీ వేసుకుని, వెనక్కు వాలితే, ఏమీ ఉండదు. నెమరువేసుకునేందుకు మన గురించి మనం చెప్పుకునేందుకు ఎంతకీ ఎడతెగని ఈ పరుగు ఏ దరికి? నిన్ను నిన్నుగా ఆదరించి, అక్కున చేర్చుకొనే మనిషి ఒక్కరూ లేకపోతే ఇక ఇంత పరుగు దేనికి? సంపాదన నీ సామర్థ్యానికి గీటురాయి, అదే నీ జీవనశైలి కాకూడదు. ఆనందం ఎక్కడో లేదు నీలో తప్ప. ప్రతి చిన్నదానికీ బాధపడటం కాదు ఆనందించడం నేర్చుకుందాం.

ఎలాంటి వారితో స్నేహం చేస్తే అలాంటి ఫలితాలే వస్తాయి. సముద్రంలోని ఆల్చిప్పల్లో కురిసిన స్వాతి చినుకు ముత్యంగా మారుతుంది. అదే స్వాతి చినుకు విషసర్పం నోట్లో పడితే విషంగా మారుతుంది. ముత్యమా, విషమా అన్నది స్వాతి చినుకు కురిసే ప్రదేశాన్ని బట్టి ఉంటుంది. చందన వృక్షంతో స్నేహం చేసినా పాము బుసకొట్టడం మానదు. సుఖం, దుఃఖం, సంతోషం, విషాదం, ఆశ, నిరాశ ఇలా మనోభావాలు ఏదైనా స్నేహితునితో పంచుకుంటాం. నేస్తాన్ని ఎన్నుకోవడమూ మన చేతుల్లోనే ఉంటుంది. కెజిస్థాయి నుండి పిజి స్థాయి వరకూ ఎన్నో పరిచయాలు వాటిలో కొన్ని స్నేహాలుగా మారితే వాటిలో చివరిదాకా నిలబడగలిగే స్నేహాలు ఏ కొన్నో. స్నేహితుల మధ్య ఉన్న అవగాహనపై ఆ



నేడు స్నేహితుల దినోత్సవం

విషయం ఆధారపడి ఉంటుంది. అలా నిలిచిన స్నేహాలు పటిష్టమైనవి.

బంధుత్వాలలోని ఆప్యాయతల కన్నా స్నేహంలోని అనురాగాలే జీవితంలో మరపురానివిగా నిలుస్తాయి. స్నేహమహత్యాన్ని మాటల్లో చెప్పలేము. మనసుతో చదవాలి. చెడ్డవారి స్నేహం ఉదయం వచ్చే నీడలా మొదట పెద్దదిగా ఉండి క్రమంగా తగ్గిపోతుంది. మంచివారి స్నేహం మిట్ట మధ్యాహ్నపు నీడలా మొదట చిన్నదిగా ఉండి క్రమంగా పెరుగు తుంది. కాలక్రమంలో కొత్త స్నేహితులు దొరకడం సహజం. అలా అని పాతవారిని మరువకూడదు. కొత్తస్నేహం వెండి వెలుగులైతే పాత స్నేహం పసిడి కాంతి. ఒకరోజును ప్రత్యేకంగా మిత్రుల కోసం కేటాయించడం అనే సంప్రదాయం అమెరికాలో మొట్టమొదట 1935లో ప్రారంభమైంది. క్రమంగా ఇది దేశమంతటా పాపులర్ కావడమే కాదు. భారత్ సహా అనేక ఇతర దేశాలకు ఈ సంప్రదాయం పాకింది. ఐక్యరాజ్య సమితి సైతం ఈ ఫ్రెండ్‌షిప్‌డేను గుర్తించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారంను ఫ్రెండ్‌షిప్‌డేగా నేటి యువతీయువకులే కాదు, వృద్ధులు సైతం ఆరోజు తమ మిత్రులను కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొంటున్నారు. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లతో, అందాల బొకేలతో, పార్టీలతో పండుగ వాతావరణంతో ఫ్రెండ్స్ అంతా ఎంతో ఆహ్లాదంగా గడుపుతారు. ముఖ్యంగా యువతరం ఈ స్నేహితుల రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారు.

ఒకప్పుడు స్నేహితులను కలం స్నేహం ద్వారా పొందేవారు. కాని నేడు మీడియా ద్వారా ప్రపంచం మన గుప్పెట్లోనే ఉన్నందున ఇంటర్‌నెట్ ద్వారా దేశ విదేశాలలో ఉన్న యువతీయువకుల్లో స్నేహ సంబంధాలు ఏర్పడుతున్నాయి.

- వనిత విజయకుమార్ ద్యాప

టాయ్‌లెట్లతో జాగ్రత్త

ఒక మనిషి సగటున సంవత్సరానికి 2500 సార్లు టాయ్‌లెట్లను ఉపయోగిస్తాడని ఒక అంచనా. అంటే దాదాపు జీవిత కాలంలో మూడు సంవత్సరాల కాలం టాయ్‌లెట్స్‌లో గడపాలన్నమాట. అలాంటప్పుడు ఆ ప్రదేశాన్ని ఎంత పరిశుభ్రంగా ఉంచుకోవాలో కదా!

పట్టణాల్లో ముఖ్యంగా ఈ టాయ్‌లెట్ల విషయంలో బహుజాగ్రత్త అవసరం. డయేరియా, కలరా, టైఫాయిడ్, షిజెల్లా, పోలియో, హెపటైటిస్-ఎ, ఇ వంటి భయంకరమైన వ్యాధులు ప్రధానంగా ఈ టాయ్‌లెట్స్ అపరిశుభ్రతవల్లే వస్తాయనే విషయం ముందు ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఈ విషయాలు తెలియకపోతే రోజూ నామమాత్రంగా శుభ్రపరచినా టాయ్‌లెట్స్ కారణంగా ఇటువంటి వ్యాధులు సోకే అవకాశం ఎక్కువ.

టాయ్‌లెట్ బౌల్, రిమ్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే కుటుంబసభ్యులందరికీ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలు విసర్జించే ఈ ప్రదేశంలో అనేక రకాల బ్యాక్టీరియాలు చేరి ఉంటాయి. వీటికి సరైన నివారణ ఎప్పటికప్పుడు అశ్రద్ధ చేయకుండా చేయకపోతే ఒకరినుండి ఒకరికి ఈ బ్యాక్టీరియాల ప్రభావం సోకే ప్రమాదం ఉంది. ఒక్కోసారి అకస్మాత్తుగా ఇంట్లో చిన్న పిల్లలకు వచ్చే అనారోగ్యాలు అంతుపట్టవు. ఇప్పటిదాకా బాగానే ఆడుకున్నాడు, ఇంతలో ఏమైందో అని చాలా సార్లు పెద్దవాళ్ళు అయోమయానికి లోనైతారు. అంతేకాని ఇంట్లోనే ఉన్న అపరిశుభ్రతపై దృష్టి మళ్లదు. అదే కారణమని కూడా ఊహించరు. టాయ్‌లెట్స్ డోర్స్ తీసి ఉంచటం, పిల్లలు లోపలకు వెళ్లేటపుడు పట్టించుకోక పోవటం అంత మంచిదికాదు. ఆటలాడుకునే సమయంలో ఏదైనా ఆటవస్తువు వెళ్ళి బేసిన్‌లో పడినా పిల్లలు తెచ్చేస్తుంటారు. అలాంటప్పుడు ఒక్కసారి వారి కాళ్ళకుకానీ, చేతులకు కానీ బ్యాక్టీరియా తాకితే చాలు, (మరికొద్ది సమయంలోనే పిల్లలు ఆ చేతులను నోటికి తాకించే అవకాశం కూడా ఎక్కువగానే ఉంటుంది) దానిప్రభావం చాలా తొందరగా ఆరోగ్యంపై కనిపిస్తుంది.

నాచు కట్టినా ప్రమాదమే...

టాయ్‌లెట్స్, బాత్‌రూమ్‌లలో నాచుపడితే రోజు రోజుకూ శుభ్రంచేద్దాంలే.. అని అశ్రద్ధ చేస్తూ ఉంటారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు నిలయమ వుతుంది. ఎందుకంటే



ఇటువంటి ప్రదేశాలు ఎప్పుడూ పరిశుభ్రంగా, ఎటువంటి జిగురు, జిడ్డు పట్టకుండా ఉండాలి. నాచు పట్టడం, టాయ్‌లెట్ బౌల్‌పై గోధుమరంగులో ఒకపొరలా పేరుకు పోవటం లాంటివి బ్యాక్టీరియాకు నిలయాలుగా మారతాయి. పైపైన అప్పుడప్పుడు స్ప్రే లాంటివి చేసినా దాని ప్రభావం బ్యాక్టీరియాను తాకదు. కారణం జిడ్డుగా, నాచు పట్టిన పైపొర బ్యాక్టీరియాకు రక్షణ కవచంగా మారటమే. అందుకని ప్రతిరోజూ ఉదయం సాయంత్రం ఈప్రదేశాల్ని పరిశుభ్రపరచుకోవాలి.

దంత వైద్యులు ఏమంటున్నారు?

పళ్లకు వచ్చే రోగాలకు టాయ్‌లెట్స్‌కు దగ్గర సంబంధమే ఉందని డెంటిస్టులు అంటున్నారు. టాయ్‌లెట్‌కు కనీసం ఆరేడు అడుగుల దూరం వరకూ టూత్ బ్రష్‌లు పెట్టవద్దని చెబుతున్నారు. అంతేకాదు, ఆయా ప్రదేశానికి దగ్గరలో బ్రష్ చేయటం కూడా మంచిది కాదని అందువల్ల నోటినుంచి వచ్చే నురుగు ద్వారా అక్కడున్న బ్యాక్టీరియా శరీరంలోనికి చాలా సులువుగా ప్రవేశిస్తుందని అంటున్నారు. అయితే ముఖ్యంగా టూత్ బ్రష్‌ల 2వంటివి టాయ్‌లెట్స్‌కు ఎంత దూరంలో పెట్టుకుంటే అంత మంచిది.

కొన్ని ముఖ్య సూచనలు

- క్రిమిసంహారక మందులతో ప్రతిరోజూ టాయ్‌లెట్స్‌ను శుభ్రపరచుకోవాలి.
- వాడిన అనంతరం ప్రతిసారీ పూర్తిగా టాయ్‌లెట్‌ను శుభ్రపరచాలి. వాలైనంత ఎక్కువ వాటర్‌ను వాడాలి.
- వీలైనంత మేరకు మీ టాయ్‌లెట్స్‌ను ఎక్కువ వెలుతురు ప్రసరించే విధంగా ఏర్పరచుకోవాలి. ఎప్పటికప్పుడు సాధ్యమైనంత వరకు గాలి వచ్చిపోయేలా ఉంటే చాలా వరకు చెడువాసన పోతుంది. క్రిమికీటకాలుకూడా నశిస్తాయి.

టాయ్‌లెట్ చుట్టూ ఉన్న నేల పరిశుభ్రంగా ఉంచుకోవటమూ ముఖ్యమే, లేదంటే జారిపడే ప్రమాదం కూడా ఉంటుంది.

- కాలు ఎట్టిపరిస్థితుల్లోనూ పాదరక్షలు లేకుండా టాయ్‌లెట్స్‌లో అడుగుపెట్టకూడదు. అంతేకాదు కొంతమంది కాలి మడమతో అటూ ఇటూ తోముతూ శుభ్రం చేస్తుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. టాయ్‌లెట్ క్లీనర్స్‌ను తప్పకుండా ఉపయోగించాలి.

ఉల్లికారం మసాలా వంకాయ



కావలసినవి

వంకాయలు-కొంచెం లావు, లేతవి పావుకిలో
ఉల్లిపాయలు-రెండు పెద్దవి
కారం-రెండు పెద్దస్పూన్లు
నూనె-50గ్రా,
ఉప్పు-తగినంత
కరివేపాకు-2 రెమ్మలు
కొత్తిమీర-సన్నగా తరిగినది
పసుపు-చిటికెడు.

తయారుచేసే విధానం

లేతవిగా, కొంచెం లావుగా ఉన్న వంకాయలు, శుభ్రం చేసి నీళ్లలో కడిగి ఉంచుకోవాలి. కాయల తొడెం వైపును, కాయలు అన్ని నాలుగు పక్షాలుగా చీల్చాలి. ఉల్లిపాయల్ని నాలుగు ముక్కలుగా కోసి, కారం, ఉప్పు, పసుపు వేసి మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. నాలుగు పక్షాలుగా చేసిన లేత వంకాయల్లో ఈ మిశ్రమాన్ని కూర్చి పక్షాలు విడిపోకుండా జాగ్రత్తపడండి. స్టవ్ మీద బాండీ ఉంచి నూనెపోసి బాగా కాగాక ఒక్కొక్క వంకాయని జాగ్రత్తగా నూనెలోకి జారవిడిచి మూతపెట్టండి.

ఓవెన్‌కాని, మైక్రో ఓవెన్ గాని ఉన్నవాళ్లు ముందుగా వంకాయల్ని ఓవెన్‌లో వేసి కొంచెం మగ్గాక తీసి నూనెలో వేస్తే ఇంకా బాగుంటుంది. వంకాయలు ఒక పక్కనే గాక జాగ్రత్తగా రెండో వైపు కూడా తిప్పి కాయల్ని వేగనివ్వాలి. ❐

మీ పిల్లల్లో ఏకాగ్రత పెంచండి



ఏకాగ్రత ఒక గొప్పశక్తి. దీనివలన ఎన్నో ప్రయోజనాలున్నాయని గ్రహించండి.
ఈ ప్రశ్నను మీరు మీకై వేసుకోవచ్చు. "నా పిల్లవానికి ఏకాగ్రత ఎందుకంత చాలా ముఖ్యమైనది?" అని.
స్వతహాగా, సహజంగా పిల్లలు చక్కని ఏకాగ్రత కలిగినవారు.
ఈ ఏకాగ్రత వలన వారిలో ఉత్తమమైన గ్రహణశక్తి ఏర్పడుతుంది.
ఏ విషయం మీద పిల్లవాడు ఎక్కువ ఏకాగ్రత కలిగి ఉన్నాడో గ్రహించాలి.
ఈ ఏకాగ్రత వలన పిల్లవాడు మంచి అనుభవం, అనుభూతిని అవగాహన పొంది, పెద్దయిన తరువాత జీవితంలో అన్ని విషయాలపై పట్టు, విజయాన్ని సాధిస్తారు.
కాబట్టి పిల్లల అభివృద్ధికి ఏకాగ్రత ఎంతో అత్యవసరమైనది. అద్భుతమైనది కూడా. ❐

కానుక

- వెన్న కాచేటప్పుడు తాజా బంగాళాదుంప ముక్క,కొంచెం కరివేపాకు వేస్తే నెయ్యి సువాసనా భరితంగా ఉంటుంది.
- చేపలు బురదవాసన, నీచు వాసన రాకుండా ఉండాలంటే వాటిని తరగటానికి ముందు ఉప్పునీటిలో వేస్తే వాసన పోతుంది.
- పప్పుధాన్యాలు నిలువ ఉంచిన పాత్రల కింద తాజా వేపాకులు వేస్తే పురుగులు చేరవు.
- బెల్లంతో వేరుశనగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి. ఇలాచేస్తే శనక్కాయ పప్పు ఉండలు త్వరగా మెత్తబడవు.
- బీట్‌రూట్‌ను సన్నగా తురిమి ఎండబెట్టి మెత్తడి పొడరుగా చేసుకొని ఫుడ్‌కలర్‌గా ఉపయోగించుకోవచ్చు.
- కొబ్బరికాయను ఖచ్చితంగా మధ్యకు పగులకొట్టాలంటే కాయను కాసేపు నీళ్లలో ఉంచి ఆ తర్వాత కొడితే రెండు ముక్కలు సమానంగా పగులుతాయి.
- ప్రతి వేపుడుకూరలలోను కొబ్బరికోరు వేసుకుంటే మంచి రుచి వస్తుంది. పిల్లలు ఇష్టంగా తింటారు.
- చలికాలంలో వెన్నగడ్డ కట్టడం వలన నెయ్యి రుచి తగ్గుతుంది. వెన్న ఎండిపోకుండా ఉండాలంటే ఓ చెంచా చక్కెర వెన్న ఉన్న గిన్నెలో వేయండి.
- ఎండుకొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచితే పని సులువుగా అయిపోతుంది. ❐

ప్రభువువైపు చూస్తూ సాగిపోదాం

అంతర్వాణి

'గుండె చెదరిన వారిని ఆయన బాగుచేయువాడు వారి గాయములు కట్టువాడు' (కీర్త 147:3). దేవుడిని వెంబడించేవారికి నిరంతరం ఒక పోరాటమే. జీవితమే ఒక పోరాటం అయితే అందులో ప్రభువును వెంబడించేవారు మరింత పోరాటం, హింస, కష్టాలు, వేదనల గుండా పయనించాల్సిందే. ***'క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు' (2 తిమోతి 3:12)*** అనే వాక్యాన్ని గమనిస్తే ప్రభువులో ఎవరైతే నమ్మకంగా వృద్ధిచెందాలనే తపన, యదార్థమైన జీవనవిధానంతో జీవించాలని ఆశిస్తారో వారంతా హింసలతో, కష్టాలతో తమ బతుకును సాగించాల్సిందే. దేవుడు నిత్యం మనల్ని పరీక్షిస్తుంటాడు. కారణం మనం ఆయనకు దూరంగా జీవించాలని కాదుకానీ, ఆయనలో వృద్ధి చెందాలని, మరింత ఆధ్యాత్మిక లోతుల్లో జీవించాలని ప్రభువు ఆకాంక్ష. అందుకే ఆయన మనల్ని గాయపరుస్తాడు. ఆయన హస్తాలే తిరిగి మన గాయాలను బాగుచేస్తాడు. ఆదరిస్తాడు, సాయం చేసేందుకు ఆయన చేతులు నిరంతరం మనవైపు చాచివుంటాడు.

కొన్నిసార్లు శోధనలు మనలో వుండే దురాశల వల్ల వస్తాయని యాకోబు పత్రిక తెలియచేస్తుంది. కొన్నిసార్లు దేవుడే మనకు శోధనగుండా వెళ్లేందుకు అపవాదికి అధికారం ఇస్తాడు. వాడి కోరల్లో చిక్కుకుని, ఊపిరి పీల్చుకునేందుకు కూడా వీలులేనంత వేదనా నదుల్లో, సెలయేరు సుడిగుండాల్లో మునిగిపోయేలా చేస్తాడు. మన విశ్వాసబలాన్ని చివరి నిమిషం వరకు ఆయన వేచిచూస్తాడు. మనం సణుగుతూ, ప్రభువుకు దూరంగా వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామా! లేక దేవుడిపై విశ్వాసంతో మరింత పట్టుదలతో ముందుకు సాగేందుకు మొండివైఖరిని ప్రదర్శిస్తున్నామా! అని దేవుడు గమనిస్తుంటాడు. ఆయన యందు మనకున్న ఆసక్తిని బట్టి, దేవుడు దినదినం మనల్ని వృద్ధి చేస్తుంటాడు.

కాబట్టి కష్టాలు, కన్నీరు, ఇబ్బందులు, అనారోగ్యం ఏవైనా వచ్చినప్పుడు వ్యసనపడుతూ, వెనుతిరిగి వెళ్లకుండా, పట్టుదలతో దేవుడివైపు చూడాలి. విశ్వాసాన్ని కాపాడుకోవాలి. మనకోసం ప్రాణం ఇచ్చిన దేవుడు మనల్ని మధ్యలోనే వదిలేసే తండ్రి కాడు. మనల్ని అంతం వరకు నడిపించే నమ్మకమైన ప్రేమమూర్తి. అంతేకాదు కష్టాలు, ఇబ్బందులు, కన్నీటిగాయాలు మనల్ని నిత్యం దేవుడిపై ఆధారపడేలా చేస్తాయి. మనల్ని మనం తగ్గించుకుని, విధేయతతో దేవుడిని సేవించేందుకు దోహదపడతాయి. ఇదెంత ధన్యకరమైనదో అర్థం చేసుకోవాలి.

అపొస్తలుడైన పౌలు పొందిన కష్టాలు, ఇబ్బందులు మనకు తెలుసు. అయినా ఆయన మరణం వరకు దేవుడికి నమ్మకంగా జీవించాడు. తన ప్రాణాన్ని త్యాగం చేశాడు. ప్రభువుతోపాటు దినదినం మరణిస్తూ, జీవించాడు. ఆయన మరణానుభవంలోనే ప్రతి పత్రిక రూపుదిద్దుకుని, నేడు పౌలు రాసిన 14 పత్రికలు మనల్ని ముందుకు నడిపించేందుకు దోహదం చేస్తున్నాయి.

ఆధునిక సంఘాలకు ఈ పత్రికలే పునాదులుగా ఉన్నాయి. దావీదును మరణభయం వెంటాడుతున్నపుడు, ఆ భయభీతిల్లోనే అనేక కీర్తనలు వెలువడ్డాయి. అవి మనల్ని ఆదరిస్తున్నాయి. యోబు పొందిన శ్రమలు, నష్టాలు మనల్ని చైతన్యపరుస్తున్నాయి.

విశ్వాసంలో బలంగా జీవించిన పౌలు, దావీదు, యోబు వంటివారి అనుభవాల్లే మనకు ఆదరణ, బలం. కాబట్టి శ్రమలెందుకు, బాధలెందుకు, మార్పులేని కుటుంబ సభ్యుల ప్రవర్తనలతో విసిగి, వేసారి జీవిస్తున్న వారు ఎవరైనా అధైర్యపడకుండా, విశ్వాసంలో బలహీనంగా వుండకుండా, బలపరిచే దేవుడిపై నమ్మకంగా ముందుకు సాగిపోయేందుకు దేవుడు మీకు సాయం చేయునుగాక..

- పి.వాణీపుష్ప

వార్తాఫలం

మేషం: కొత్త వస్తు సామాగ్రి కొనుట, గౌరవాభివృద్ధిని పొందుతారు. కార్యసాధన, మనోల్లాసం. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు కొంతవరకు తీరుస్తారు. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృషభం: కీర్తిభంగం, ప్రయాణాల్లో ప్రమాదాలకు అవకాశం. కావున వాహనాన్ని జాగ్రత్తగా నడపడం మంచిది. ఆరోగ్య భంగం. మానసిక బాధలకు అవకాశం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమైన ఊరట చెందుతారు. నూతన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు.

మిథునం: సంతానాభివృద్ధి, ధర్మ రక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు. మిత్రులు, బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

కర్కాటకం: సమస్యలకు అవకాశం. రుణ యోగం, ఆదాయాన్ని పొందుతారు. సంతాన విషయ చర్చలు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభం పొందుతారు.

సింహం: ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. ధనలాభాలను పొందుతారు. వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

కన్య: రుణాల బాధ, సామాజిక సంఘర్షణలకు అవకాశం. దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంతోషకరమైన వార్తలు వింటారు.

తుల:(సెప్టెం) వృత్తియందు ధనలాభాలను పొందుతారు. యత్నకార్య సిద్ధి. శారీరక మానసిక బాధలకు అవకాశం. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో మంచి మార్పులు ఉంటాయి.

వృశ్చికం: దూరప్రయాణాలు చేస్తారు. క్రొంగొత్త సామాగ్రి. ధనప్రాప్తి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది. వివాదాలకు దూరంగా ఉండడం మంచిది.

ధనుస్సు: విద్యా వినోదాలతో సౌఖ్యాన్ని పొందుతారు. జాయింటు తగాదాలకు అవకాశం. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

మకరం: వృత్తియందు లాభాలను పొందుతారు. అధికార సందర్శనం. దీర్ఘకాలిక సమస్యల నుండి గట్టెక్కుతారు. ఆర్థికస్థితి ఆశాజనకంగా ఉంటుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

కుంభం: మానసిక ఆందోళనలకు అవకాశం. వృధా కాలక్షేపం చేస్తారు. కొత్త సామాగ్రి కొనుట. పనులలో విజయం సాధిస్తారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. సన్నిహితుల నుండి ధనలాభం.

మీనం: అధికమైన ఫలితాలు పొందే అవకాశం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



అల్లుడు శీను నటుడిగా పర్వాలేదనిపించినా స్పీడున్నోడు మాత్రం నిరాశపర్చింది. దాంతో తీవ్ర నిరాశకు గురయ్యాను. బయటకు రావాలంటే భయమే సేది. సినిమా రంగంలో జయాపజయాలు మామూలే అనుకున్నా. ప్రాక్టికల్‌గా చాలా తేడా ఉంది. ఓ సందర్భంలో ఏడ్చేశాను. ఆ సమయంలో నా చిన్ననాటి స్నేహితులు, కుటుంబసభ్యులు ఇచ్చిన మనోధైర్యంతోనే బయటపడాను అని వర్ధమాన కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ తెలియజేశారు. ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు అయినందుకు గర్వంగా ఉందనీ, నా గోల్‌ను ఆయన గోల్‌గా భావించి నాన్నగారు ప్రోత్సహించండం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో శ్రీనివాస్‌నటించిన సినిమా జయజానకి నాయక. మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మాత. ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్ చెప్పిన విషయాలు.

నీ వెనుక నేనున్నా అన్నారు

జయజానకి నాయక అంటే ఏమిటి?
లంకలోని సీతాదేవిని గెలుచుకున్న శ్రీరాముడు అని అర్థం. తను జయంతో జానకితో రాజ్యానికి వస్తుండగా ప్రజలు అన్నమాటలవి. దాన్ని చిత్ర కథకు అనుగుణంగా దర్శకుడు టైటిల్ నిర్ణయించారు. ఇందులో లంక ఏదని తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. నా మూడో సినిమాకే అలా కుదరడం అదృష్టం అనొచ్చు.

సినిమాపై భారీ అంచనాలుండటంతో టెన్షన్ ఫీలవుతున్నారా?
భారీ అంచనాలు రావడం మంచిదే. ఇంత అంచనాలతో థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుడు పూర్తి సంతృప్తి పొందుతాడు. నేను, యోయపాటి మాత్రమే సినిమా చేశాం.

ఈ సినిమాలో కొత్తగా నేర్చుకున్న విషయాలేంటి?
అభ్యసించడం అనేది నిరంతర ప్రక్రియ. వంద సినిమాలు చేసినా, తర్వాత సినిమాకు ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాను.

బోయపాటితో రెండో సినిమానే చెయాల్సింది కదా...ఎందుకు గ్యాప్ వచ్చింది?
మంచి కథ కుదరకపోవడంతోనే, రెండో సినిమాగా స్పీడున్నోడు సినిమా చేశాను. నా రెండో సినిమా ఫిబ్రవరిలో రిలీజ్ అయితే బోయపాటి సినిమా ఏప్రిల్‌లో రిలీజ్ అయ్యింది. తర్వాత మంచి కథ కోసం ఆయన మూడు నెలలుపాటు వర్క్‌చేశారు. నవంబర్‌లో సినిమా మొదలయింది. సినిమాలను ఏదో త్వరత్వరగా చేసేయాలనే ఆలోచనలేవీ లేవు. మంచి కథలతోనే ప్రేక్షకుల ముందుకు రావాలనుకుంటున్నాను.

మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చేసే ప్రయత్నం ఎంత వరకు కరెక్ట్ అనుకుంటున్నారు?
బోయపాటి మాస్ ఇమేజ్‌ను ఉన్న దర్శకుడు. ఆయన సినిమాలో కేవలం మాస్‌ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ కంటెంట్ కూడా ఉంటుంది. ఈ సినిమాలో కూడా లవ్‌స్టోరీ ప్రధానంగా సాగుతుంది.

పాత్రపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?
లుక్‌కోసం పాతిక కిలోలు వరకు పెరిగాను.పది కిలోలు వరకు తగ్గాను.

స్పీడున్నోడు పరాజయం ఏ ప్రభావం చూపింది?
నేను సాధారణంగా ఏడవను. కానీ స్పీడున్నోడు పరాజయం నన్ను బాగా క్రుంగదీసింది. దాంతో బాగా ఏడ్చేశాను.

మీ నాన్న మీ కెరీర్ పట్ల చాలా కేర్ తీసుకుంటునట్టున్నారు? హీరో కావాలనేది నా కల. నా కలను ఆయన కలలాగా తీసుకుని పూర్తిచేయడంలో సపోర్ట్ చేస్తున్నారు. మంచి కథల ఎంపికలో తన అభిప్రాయాలను చెబుతున్నారు. సినిమా రంగంలోనే కాదు, ఏ రంగంలో కూడా మా నాన్నంత మంచి నాన్న ఉంటారకుకోవడం లేదు.

బోయపాటి పనివిధానం ఎలా ఉంది? ఆయన సొంత అన్నలా ట్రీట్ చేశారు. ఈ సినిమా విషయంలో ఆయనిచ్చిన నమ్మకం మరచిపోలేను. అంత పెద్ద డైరెక్టర్‌కు నా గురించి ఇంతలా ఆలోచించాల్సిన అవసరం లేదు. నీకేంకాదు, నీ వెనుక నేనున్నాను. నీతో మరో సినిమా కూడా చేస్తానని ధైర్యం ఇచ్చారు.

సీనియర్ నటీనటులతో చేయడం ఎలా అనిపించింది? రకుల్, సమంత, జగపతిబాబు, శరత్‌కుమార్ అందరూ మంచి నటులే. ఎదుటివాళ్ళు బాగా చేసినప్పుడు మనం కూడా బాగా చేయాలనిపిస్తుంది. సీనియర్స్ అందరూ నాకు కంఫర్ట్ జోన్ ఇచ్చారు.

తదుపరి చిత్రం విశేషాలు ? శ్రీవాస్ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌లో చేస్తున్నాను. ఇప్పటివరకు టాలీవుడ్‌లో రాని కొత్త పాయింట్ అది. ఇప్పటవరకు రాని యాక్షన్ ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. పీటర్ హెయిన్స్‌గారు యాక్షన్ సన్నివేశాలను కంపోజ్ చేస్తున్నారు. ఈ నెల 17 నుంచి ఈ సినిమాకు సంబంధించిన రెండో షెడ్యూల్ ప్రారంభం అవుతుంది.



మెగాస్టార్‌తో సెల్ఫీ

నిజామాబాద్ ఎంపి, తెలంగాణ సిఎం కెసిఆర్ కుమార్తె కవిత, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో సెల్ఫీ ఫదిగి దాన్ని ట్విట్టర పోస్ట్ చేసితన అభిమానాన్ని చాటుకున్నారు.. అప్పట్లో తెలంగాణ సాధనకోసం జరుగుతున్నపోరాటం తరుణంలో కవిత 'నేను చిరంజీవిగారి అభిమానినని, చిరంజీవి డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టమని' పేర్కొన్న విషయం విదితమే.. ఇపుడు ఆ అభిమానాన్ని ఇలా సెల్ఫీరూపంలో ప్రదర్శించారని అంటున్నారు.. విషయానికొస్తే శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వెళ్లిన ఎంపి కవిత అక్కడకే అదేపనిలో వచ్చిన చిరంజీవితో ఇలా సెల్ఫీ దిగి ఫ్యాన్ మూమెంట్ విత్ మెగాస్టార్ అంటూ తన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్‌చేశారామె.. ఈ సెల్ఫీ ఇపుడు హాట్ టాపిక్ అవ్వటమే కాకుండా ఇంటర్నెట్ మాయాజాలంలో విపరీతంగా హల్‌చల్‌చేస్తోంది.. రాజకీయాలు ఎలా ఉన్నా మెగా అభిమానులు మాత్రం ఇపుడు యమా ఎంజాయ్ చేస్తున్నారు.

సప్తగిరి సూపర్‌స్టార్ ఫాస్ట్



సప్తగిరి ఎక్స్‌ప్రెస్ చిత్రంతో సప్తగిరి హీరోగా తనలో మరో కోణాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే సప్తగిరి హీరోగా తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఆ సక్సెస్ సప్తగిరికి మంచి బూస్ట్‌నిచ్చింది. ఆ వెంటనే హీరోగా మరో సినిమా సప్తగిరి ఎల్‌ఎల్‌బిని సెట్స్‌పైకి తీసుకెళ్ళి ఔరా అనిపించాడు. దీంతో సప్తగిరి అనే పేరు మార్కెట్‌లో ఓ బ్రాండ్ అయింది. ప్రస్తుతం ఈ యంగ్ హీరో రెటి ంచిన ఉత్సాహంతో ఉన్నాడు. ఆ ఉత్సాహంలోనే తాజాగా తన పేరుతో సప్తగిరి సూపర్‌ఫాస్ట్ అనే టైటిల్‌తో రో సినిమాను నుడు ప్రారంభించేశాడు. ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి నూతన అధ్యక్షుడు పర్వతనేని కిరణ్‌క్లాప్‌నివ్వగా, సీనియర్ రచయిత విజయేంద్రప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. సినిమా దర్శకుడు బి.గోపాల్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ద్వారా నిర్మాతలుగా నట్టి కరుణ, నట్టి క్రాంతి, నిర్మాతలుగా పరిచయం అవుతున్నారు. నట్టీస్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై జొన్నాడ రమణమూర్తి సమర్పణలో నట్టి కరుణ, నట్టి క్రాంతి నిర్మిస్తున్నారు. అనంతరం జరిగిన పాత్రకేయుల సమావేశంలో మంచి కథ. సప్తగిరికి 100పర్సంట్ యాప్ట్ అయిన స్టోరీ ఇది అన్నారు. సీనియర్ దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ హర్షవర్ధన్ మంచి టెక్నీషియన్. చాలాకాలం తర్వాత మళ్లీ మంచి కథతో సినిమా చేస్తున్నాడు. సినిమా విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలి అన్నారు. నిర్మాతలు క్రాంతి, కరుణ మాట్లాడుతూ మా నాన్నగారు మమ్మల్ని ఈ రంగంలో ప్రోత్సహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయన పేరును నిలబెడుతాం. మమ్మల్ని మాటీమ్ ను నమ్మి సప్తగిరిగారు సినిమా చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అన్నారు.

మేడమీద అబ్బాయి టీజర్



వినోదాత్మక చిత్రాల కథానాయకుడు అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీమతి నీలిమ సమర్పణలో బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. నిఖిల విమల్ కథనాయిక. జి.ప్రజిత్ దర్శకత్వం వహిస్తునానరు. చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ చిత్రం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి. కాగా ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం హీరో అల్లరి నరేస్‌తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా విడుదల చేశారు. తప్పకుడా చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. ఈ మేడమీద అబ్బాయిని అందరూ మీ ఇంటిఅబ్బాయిగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిర్మాత చిత్ర విశేషాలను తెలియజేస్తూ నవ్యమైన కథ కథానాలతో దర్శకుడు చిత్రాన్ని చక్కగా రూపొందిస్తున్నాడు. గమ్యం శంబో శివ శంబో తర్వాత ఆ తరహా సున్నితమైన కథతో నరేష చేస్తున్న చిత్రమిది. విడుదల ఏసిన 12గంటల్లోనే టీజర్ 5లక్షల జెన్యూన్ వ్యూస్‌ను సాధించింది. సెప్టెంబరు మొదటివారంలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకుతీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు. జయప్రకాష్, తులసి, సుధ, సత్యం రాజేష్, మధునందన్, జబర్దస్త్ ఆది, పద్మ జయంతి, రవిప్రకాష్, వెన్నెల రామారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఉన్ని ఎస్‌కుమార్, సంగీతం: షాన్ రెహమాన్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: నందమూరి హరి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎం.ఎస్.కుమార్, సమర్పణ: శ్రీమతి నీలిమ, నిర్మాత: బొప్పన చంద్రశేఖర్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:జి.ప్రజిత్.



అందరికీ మత్తెక్కించిన దిశా

దిశా పటాని అంటే ఇపుడు నేషనల్ యూత్‌లో మంచి క్రేజ్ ఉంది.. ఎం యెస్ ధోనీ సినిమాతో మొత్తం దేశమంతా ఫేమస్ అయ్యింది.. హిందీలో చేసింది ఒక్క సినిమానే అయినా కాబోయే స్టార్ హీరోయిన ఉన్నంత ఫాలోయింగ్ ఉంది దిశాకు.. ఆమె చేస్తున్న అన్నీ ఫ్యాషన్ ఫొటోషూట్స్ బీచ్ విహారాలు ఇపుడు వస్తున్న మరే హీరోయిన్ చేసి ఉండదు.. తన అందాలను పోస్ట్‌చేసి సోషల్‌మీడియా పౌరులకు బాగా దగ్గరైంది.. ఈ మధ్య అమ్మడు ఒక మ్యాగజైన్ కవర్ కోసం ఫొటోషూట్ చేసింది.. ఈ ఫొటోషూట్‌కి ఒక స్పెషల్ ఉంది.. అది ఏంటంటే.. ప్రతి షూట్ లోనూ దిశా అందంతో అందర్నీ ఆకట్టుకుంటే ఈ మ్యాగజైన్ కవర్ ఫొటోలో ఆమె వేసుకున్న దుస్తులతో ఆకట్టుకుంది.. తన సెక్సీ చూపులతో అందరికీ మత్తు ఇచ్చింది..తాజాగా బాఘీ-2 సినిమాలో టైగర్ ష్రాఫ్‌తో జంటగా నటిస్తోంది.

కథకి సరిపోయేలా లవ్



ఆదిసాయికుమార్ హీరోగా, ప్రభాకర్.పిని దర్శకుడిగా పరిచయం చేస్తూ వి4 మూవీస్ బ్యానర్‌లో ప్రముఖ నిర్మాత బన్నివాసు నిర్మిస్తున్న చిత్ర ఇటీవలే షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి కథకి సరిపోయే విధంగా నెక్ట్స్‌నువ్వే అనే టైటిల్‌ని ఖరారు చేశారు. హీలేరియస్ కామెడి థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో వైభవి, రష్మిలు హీరోయిన్స్‌గా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి కానుకగా విడుదల చేయడానికి నిర్మాత బన్నివాసు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రోజు ఈ చిత్రం యొక్క మొదటి లుక్‌ని విడుదల చేస్తున్నారు. కాన్సెప్ట్ చిత్రాలతో వరుస సక్సస్‌లు సాధిస్తున్న బన్నివాసు ప్రముఖ నిరామత అల్లు అరవింద్ గారి బ్లెస్సింగ్స్‌ఓ నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు బన్నివాసు. తన మొదటి చిత్రం సుకుమార్ దర్శకత్వంలో 100లవ్‌అనే చిత్రాన్ని చక్కటి కాన్సెప్ట్‌తో క్వాలిటి చిత్రంగా సక్సస్‌ని సాధించారు. ఆ తరువాతం సుప్రీమ్‌హీరో సాయధరమ్ తేజ్ హీరోగా పిల్లానువ్వులేని జీవితం అనే మరో కమర్షియల్ కాన్సెప్ట్ చిత్రంతో సక్సెస్‌ని సాధించారు. మారుతి దర్శకుడిగా అల్లు శిరీష్ హీరోగా కొత్తజంట అనే కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని అలరించాడు. ఆ తరువాతవచ్చిన నాని హీరోగా మారుతి దర్శకుడిగా భలేభలేమగాడివోయ్ చిత్రం సూపర్‌బ్లాక్‌బస్టర్ చిత్రంగా రికార్డులు క్రియేట్ చేసింది. ఈ చిత్రం విజయానికి ముఖ్యకారణం కాన్సెప్ట్ కావడం విశేషం. ఇలా మంచి కమర్షియల్ కాన్సెప్ట్స్‌తో చిత్రాలు చేస్తూ విజయాల్ని సాధించడంలో ఎక్సపర్ట్ బన్నివాసు. ప్రభాకర్.పి, ఆదిసాయికుమార్ కాంబినేషన్ ఇప్పటకే హీరోగా తనకంటూ మంచి ఇమేజ్‌ని సక్సెస్‌ని సాధించిన ఆది సాయికుమార్ దర్శకుడు ప్రభాకర్.పిచెప్పిన కాన్సెప్ట్ నచ్చి ఏ మాత్రం ఆలోచించకుండా అంగీకరించారు. దానికి తోడు సౌత్‌ఇండియాలో అతిపెద్ద నిర్మాణ సంస్థగా ప్రారంభమైన వి4 మూవీస్‌లో ఈ చిత్రాన్ని బన్నివాసు నిర్మించడం ఈ ప్రాజెక్ట్‌కి ట్రేడ్‌లో హ్యూజ్ క్రేజ్‌వచ్చింది.అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి సందర్భంగా విడుదల చేస్తున్నారు. నిర్మాత బన్నివాసు మాట్లాడుతూ వి4మూవీస్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నం1గా తెరకెక్కిస్తున్న చిత్రానికి నెక్ట్స్ నువ్వే అనే టైటిల్‌ని ఖరారు చేశాము. ఈ చిత్రంతో ప్రభాకర్.పి.దర్శకుఇగా పరిచయం అవుతున్నాడు. మంచి కాన్సెప్ట్ ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్‌చేయడమే లక్ష్యంగా చేశాము. ఆదిసాయికుమార్ పాత్ర చాలా బాగుంటుంది. ఆదిసాయికుమార్ కెరీర్‌లో ఇది మంచి విజయంగా నిలుస్తుంది. నటీనటులు: ఆది సాయికుమార్, వైభవి, రేష్మి, బ్రహ్మాజి, అవసరాల శ్రీనివాస్, హిమజ, జయప్రకాశ్‌రెడ్డి, పృథ్వీ, ఎల్.బి.శ్రీరామ్, రఘుబాబు, పోసాని కృష్ణమురళి, రఘు, బెనర్జి, తాగుబోతు రమేష్, ముమైత్‌ఖాన్, రజిత, సత్యకృష్ణ, దువ్వాసి మోహన్, రామ్‌జగన్, గెటప్‌శ్రీను, శ్రీచరణ్, రాఘవ, అనురాగ్, సుభాష్, మన్నన కోటేశ్వరరావు, ల్యాబ్ శరత్, రమాదేవి, అనిత, కళ్యాణి, రమణి, ఆర్‌జెరాజు, ప్రేంసాగర్, సందీప్, సంజయ్, శివ, విక్రమ్, రోహిణి, షాన్, సాత్విక్, మాధవి, ప్రియ, భాషా, షా, సత్యశ్రీ, సుకుమార్, మహతి, శ్రీధర్, దావూద్, మాస్టర్ లికిత్ ఉన్నారు.

సెప్టెంబర్ 8న ఒక్కడు మిగిలాడు



వైవిధ్యమైన కథలను ఎంచుకోంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకొన్న కథానాకుడు మంచు మనోజ్. తాజాగా ఎల్‌టిటి. ఈ మిలిటెంట్ చీఫ్ ప్రభాకరన్ పాత్ర పోషించనున్నాడు. అజయ్ ఆండ్రూస్ నూతక్కి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎస్.ఎన్.రెడ్డి లక్ష్మీ కాంత్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు 8న ప్రపంచవ్యాప్తగా విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాతలు ఎస్.ఎన్.రెడ్డి లక్ష్మీకాంత్‌లు మాట్లాడుతూ మునుపెన్నడూ భారతదేశ చలనచిత్ర చరిత్రలో చూడని సరికొత్త కథాంశాన్ని ఒక్కడు మిలిలాడు చిత్రంతో ప్రేక్షకులు చూడనున్నారు. మంచుమనోజ్ యాంగ్రీ యంగ్‌మేన్‌గా ఆశ్యర్యపరుస్తున్నారని, ఈ చిత్రం ట్రైలర్, పాటలు త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

యాప్‌లు, ఎటిఎంలలో రుణాలు

స్టార్టప్ ఫిన్‌టెక్ కంపెనీల తహతహ!

చెన్నై, ఆగస్టు 5: బ్యాంకులు, ఇతర నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల చుట్టూ అప్పులకోసం తిరిగి అలిసిపోయారా ఇకపై ఆపనిచేయనవసరం లేదు. మీరు ఉద్యోగస్తులు అయితే, మీ జీతం వివరాలు ఏదేని బ్యాంకు ఖాతాకు జమ అవుతుంటేచాలు మీకు రుణం సులువుగా లభిస్తుంది. అందులోనూ ఎటిఎంలు, యాప్‌ల సాయంతో కూడా తక్షణమే రుణాలు అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. కొన్ని ప్రైవేటు వ్యాపార సంస్థలు ఈ తరహా రుణపరపతిని మంజూరుచేసేందుకు ముందుకువచ్చాయి. అయితే ఈ సంస్థల పనేమిటంటే కేవలం బ్యాంకులు, దరఖాస్తుదారులకు మధ్యవర్తుల్లాపనిచేసి తక్షణమేక్రెడిట్ స్కోరును పరిశీలించి రుణాలను మంజూరుచేస్తాయి. అదికూడా దరఖాస్తుదారుని బ్యాంకు ఖాతాకే జమచేస్తాయి. స్వల్పకాల వ్యవధితోపాటు గరిష్టంగా36నెలలు దాటకుండా అప్పు మొత్తం రూ.10 లక్షలకుమించని రుణాలు అందిస్తున్నాయి. ఈ విధానం ముందుగానే పసిగట్టిన ప్రైవేటు బ్యాంకులు ఎటిఎం ద్వారాను, ఆన్‌లైన్‌అకౌంట్స్‌ద్వారా వ్యక్తిగతరుణాలు మంజూరు చేస్తున్నాయి. మరోవైపుప్రభుత్వరంగ బ్యాంకులుసైతం ఇపుడిపుడే ఈతరహా సేవలు ఆఫర్‌చేయాలనినిర్ణయించాయి. అయితే ఆర్థికసాంకేతికసేవల స్టార్టప్ కంపెనీలు ఈ వ్యక్తిగత రుణ పద్ధతులను సమూలంగా మార్చేస్తున్నాయి. ప్రైవేటురంగంలోని అతిపెద్దబ్యాంకు అయిన ఐసిఐసిఐబ్యాంకు తమ బ్యాంకులో జీతాలఖాతా నిర్వహిస్తున్న కస్టమర్లకు ఎటిఎంల ద్వారానే వ్యక్తిగతరుణాలను ఆఫర్‌చేయడం ప్రారంభించింది. క్రెడిట్‌స్కోర్ ఆధారంగా ముందస్తుగా ఎంపికచేసిన కస్టమర్లు ఈ సౌకర్యం వినియోగించుకోవచ్చు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అయితే నెట్ బ్యాంకింగ్ ద్వారా ఇన్‌స్టంట్ వ్యక్తిగతరుణాలు అమలుచేస్తోంది. అయితే మీకు క్రెడిట్ హిస్టరీ లేకపోయినా, బ్యాంకుతో దీర్ఘకాలంగా అనుబంధం లేకపోయినా కొన్ని ప్రైవేటు స్టార్టప్‌ల ద్వారా రుణాలుపొందే అవకాశంఉంటుంది. ఇందుకు ఎర్లీశాలరీ డాట్‌కామ్, లోన్‌ట్యాప్‌వంటి స్టార్టప్ సంస్థలు రుణాలిస్తున్నాయి. ఈ స్టార్టప్ సంస్థలు ముందుగా ఎలాంటిక్రెడిట్ హిస్టరీ లేని వ్యక్తులేలక్ష్యంగా సాగుతోంది. కస్టమర్‌ప్రొఫైల్‌ను పరిశీలించేందుకు ఇవి అనేక ప్రమాణాలుపాటిస్తాయి. దరఖాస్తుదారుని సోషల్ మీడియా అకౌంట్, అకౌంట్‌లోని స్నేహితుల జాబితా, లొకేషన్ వంటివాటిని పరిశీలిస్తున్నాయి. అలాగే కస్టమర్ బ్యాంక్ అకౌంట్ స్టేట్‌మెంట్‌ను పరిశీలించడం ద్వారా కూడా ఖర్చు అలవాట్లను పరిశీలిస్తున్నాయి. ఒకరోజు నుంచి నెల వరకూ వ్యక్తిగత రుణాలు, ఎర్లీశాలరీ ఆఫర్‌చేస్తోంది. కంపెనీ



యాప్‌లో రుణదరఖాస్తును పూర్తిచేసేందుకు సుమారుగా ఐదు నిమిషాలు పడుతున్నది. కెవైసి, దస్తావేజులపై సంతకాల తర్వాత కొన్ని గంటల్లోనే రుణం మంజూరుజరుగుతుంది. ఆ తర్వాతనుంచి అయితే ఇలా రుణాన్ని జారీచేయడం తక్షణమే జరుగుతుంది. తమ దగ్గర కస్టమర్లలో 35శాతంమంది కొత్తగా రుణదరఖాస్తు చేసినవారేనని సంస్థ సిఇఒ సహ వ్యవస్థాపకులు అక్షయ్‌మెహరోత్రా చెపుతున్నారు. ఒకరోజు నుంచి ఐదేళ్ల కాల వ్యవధికి ఐదులక్షల రుణాన్నిలోన్‌ట్యాప్ ఆఫర్‌చేస్తోంది. అయితే వీరి రుణవిధానం క్రెడిట్‌కార్డు మాదిరిగాపనిచేస్తుంది. మీరు కనీసమొత్తాని లేదా మొత్తం రుణాన్ని వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని సంస్థ సిఇఒ సత్యంకుమార్ వెల్లడించారు. క్యుబేరా డాట్‌కామ్, పేసెన్స్ వంటి మధ్యవర్తిత్వం వహించే కంపెనీలు కూడా ఉన్నాయి. ఆర్‌బిఎల్ బ్యాంకుతో క్యుబేరా జట్టుకడితే, ఇండియా ఇన్ఫోలైన్ ఫైనాన్స్‌తో పేసెన్స్ కలిసి పనిచేస్తోంది. ఈ ఫిన్‌టెక్ స్టార్టప్ తమభాగస్వామ్య రుణదాతలకోసం రుణాలను పరిశీలిస్తాయి. ఎగవేతల విషయంలో కూడా ఇవి రిస్క్‌భరిస్తాయి. మేం చెపుతున్నట్లుగానే ఆయా కంపెనీలు కూడా రుణాలు మంజూరు చేయడం సిద్ధాంతపరంగా సాధ్యమేఅవుతుందని, చిన్నపాటి రుణాలు ఇవ్వడంలో రుణదాతలకు నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువవుతాయని అందుకే ఎక్కువమొత్తం ఆశిస్తారని కుబేరా సిఇఒ వ్యవస్థాపకులు ఆదిత్యకుమార్ వెల్లడించారు. ఎలాంటి క్రెడిట్ హిస్టరీ లేనివారికి కూడా ఈ రెండుసంస్థలు సేవలందిస్తున్నాయి. తమ దగ్గర రుణం తీసుకుని రిలేషన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత మరుసటిసారినుంచి మాత్రం రుణాలను తక్షణమే మంజూరు చేస్తామని పేసెన్స్ సహ వ్యవస్థాపకులు సిఒఒ సయాలి కరన్జ్‌కుమార్ వెల్లడించారు. అయితే అధీకృత ఆర్థిక ప్రణాళికలు అందించే నిపుణులు మాత్రం వ్యక్తిగత రుణాలు ఇపుడు సులువవ్వాయని ఇలాంటి మనీట్రాప్‌లో పడకూడదని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ బకాయిపడితే ఈ సంస్థలు క్రెడిట్‌బ్యూరోలకు సమాచారం ఇస్తాయి. అలాంటి సమయాల్లో గృహరుణాలు పొందడమే కస్టమర్‌కు అసాధ్యం అవుతుందని హెచ్చరిస్తున్నారు. అత్యవసర సమయాల్లో మాత్రమే ఇలాంటి రుణాలు పొందాలి. రోజువారి ఖర్చుల కోసం వీటిని తీసుకోడం సరికాదనే విషయాన్ని గుర్తించాలి. ఖర్చులను నియంత్రించలేని సమయంలోనే ఆయా వ్యక్తులు ఆర్థిక ఉపద్రవ పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అధీకృత ప్లానర్లు చేసిన హెచ్చరికల్లో వాస్తవం లేకపోలేదు.

భారత్-22లో కీలకరంగాల ప్రభుత్వ సంస్థలు!

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన భారత్ 22 ఎక్ఛేంజిట్రేడెడ్‌ఫండ్‌లో ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వరంగ బ్యాంకులు,ప్రభుత్వ సంస్థల్లో వాటాలున్నప్రైవేటు కంపెనీలు సైతం పాల్గొనేందుకు వీలుగా ఇటిఎఫ్‌ను ఏర్పాటుచేసింది. ప్రభుత్వం ప్రకటించిన సిపిఎస్ఇ ఇటిఎఫ్‌కు భారత్-22గా నామకరణం చేసింది. ఆరు రంగాలనుంచి కంపెనీలు ఈ కొత్త ఇటిఎఫ్‌లో ఉన్నాయి. నాల్కో, ఒఎన్‌జిసి, ఇండియన్ ఆయిల్, భారత్‌పెట్రోలియం, కోల్ ఇండియా, భారతీయ స్టేట్‌బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్‌బరోడా, గ్రామీణ విద్యుదీకరణసంస్థ, పవర్‌ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండియన్‌బ్యాంకు, ఐటిసి, ఎల్‌అండ్‌టి, భారత్ ఎలక్ట్రిక్స్, ఇంజనీర్స్ ఇండియా, ఎన్‌బిసిసి ఇండియా, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి, గెయిల్ ఇండియా, ఎన్‌హెచ్‌పిసి, ఎన్ఎల్‌సి ఇండియా ఎస్‌జెవిఎన్ సంస్థలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వరంగసంస్థల రెండో ఇటిఎఫ్‌గా పేర్కొనవచ్చు. మొత్తం ఆరురంగాలున్నాయి. ఇంధనం, ఎఫ్‌ఎంసిజి, ఆర్థికరంగం, బేసిక్‌మెటీరియల్స్, పారిశ్రామికరంగం, యుటిలిటీస్‌రంగాలున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు. మొదటి సిపిఎస్ఇ ఇటిఎఫ్‌ను 2014 లో ప్రారంభించిన కేంద్రం అప్పట్లో పది కంపెనీ లను చేర్చింది. వివిధ రూపాల్లో వస్తున్న సంస్కరణలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ రంగాలను ఎంపికచేస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. రెండోవిడత జారీచేసిన ఇటిఎఫ్ ఖచ్చితంగా విజయవంతం అవుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రస్తుత భారత్-22 ఇటిఎఫ్‌లో ఎల్‌అండ్‌టి 17.1శాతం వాటాలు,ఐటిసి 15.2శాతం వాటాలు, ఎస్‌బిఐ 8.6శాతం, పవర్‌గ్రిడ్ 7.9శాతం, యాక్సిస్ బ్యాంకు 7.7శాతం, ఎన్‌టిపిసి 67.7 శాతం వాటాలను చేర్చింది. ఇతర కంపెనీల స్టాక్స్ 5.3శాతం నుంచి 0.2శాతం కనిష్టంగా ఉన్నాయి. కేంద్రం ఇప్పటికీ యాక్సిస్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐటిసి కంపెనీల్లో సూటీ వాటాలను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ నిబంధనలను అను



సరించి ఇటిఎఫ్ యూనిట్లు విడతలవారీగా ఉంటాయని ఆ శాఖ కార్యదర్శి నీరజ్‌గుప్తా వెల్లడించారు. మొదటి విడతలో కొత్త ఫండ్ ఆఫర్లు, ఆ తర్వాత ఫాలో ఆన్‌ఆఫర్లు ఉంటాయి. భారత్ 22 ఇటిఎఫ్ విభిన్న రంగాల సంస్థల షేర్ల కలయికతో ఉందని, మంచి రిటర్నులు, రాబడులు కూడా ఇన్వెస్టర్లకు తెస్తాయని ప్రభుత్వం జాతా నిర్వహిస్తోంది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే మూడు బ్యాంకులను ఈ కొత్త ఇటిఎఫ్‌లో చేర్చింది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కేంద్రం తన వాటాను 52శాతానికి తగ్గించాలని నిర్ణయించింది. కొత్త ఇటిఎఫ్‌కు అసెట్ మేనేజర్‌గా ఐసిఐసిఐప్రుడెన్షియల్ అసెట్‌మేనేజ్‌మెంట్ వ్యవహస్తోంది. సలహాదారుగా కోటక్ మహీంద్ర కేపిటల్ వ్యవహరిస్తున్నది. మొదటి ఇటిఎఫ్‌ను 2014 మార్చిలో విడుదలచేసింది. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్, నిర్వహించిన ఈ ఫండ్‌కు 11,500 కోట్లు మొత్తం మూడు విడతల్లో వచ్చింది. నాలుగో విడత ఈ ఏడాది సత్వరమే విడుదల చేయనున్నది. అన్ని విభాగాల్లోను 20శాతానికి మించకుండా ప్రతికంపెనీ షేర్లు జారీచేస్తుంది. మొదటి ఇటిఎఫ్ తరహాలోనే కేంద్రం భారత్-22 ఇటిఎఫ్‌కు భారీఎత్తున ప్రచారం కల్పిస్తోంది. ఇక ఈ కొత్త ఇటిఎఫ్‌లోఇంధనం, కంపెనీలు,ఒఎన్‌జిసి, ఐఒసి, భిపిసి, కోల్ ఇండియా సంస్థలు 17.5శాతం వాటాలుంటాయి. ఎఫ్‌ఎంసిజి కంపెనీ ఐటిసి 15.2 శాతం, బేసిక్‌మెటీరియల్స్ కంపెనీ నాల్కో 4.4శాతం, ఇండస్ట్రియల్స్ నుంచి ఎల్అండ్‌టి, భారత్‌ఎలక్ట్రానిక్స్,ఇంజినీర్స్ ఇండియా, ఎన్‌బిసిసిల వాటా 22.6శాతం, ఆర్థికరంగం నుంచి ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, గ్రామీణ విద్యుదీకరణసంస్థ, పవర్‌ఫైనాన్స్ కార్ప్, ఇండియన్ బ్యాంకుల వాటా ఉంటుంది. యుటిలిటీస్‌పరంగా పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, గెయిల్, ఎన్‌హెచ్‌పిసి, ఎస్‌జెవిఎన్, ఎన్ఎల్‌సి ఇండియాలు 20శాతం వాటాను అందిస్తాయని తేలింది.

ఎస్‌బిఐ రూటులోనే బ్యాంక్ ఆఫ్ బరోడా

పొదుపుఖాతాలపై వడ్డీ తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: వడ్డీరేట్ల తగ్గింపులో ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులు భారతీయస్టేట్‌బ్యాంకు మార్గాన్నే అనుసరిస్తున్నాయి. ఎస్‌బిఐ వడ్డీరేట్లను తగ్గించని సంగతి తెలిసిందే. అదేదారిలో ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా 3.5 శాతం డిపాజిట్లపై తగ్గిఇంచింది. రూ.50లక్షలలోపు ఉన్న డాపిజట్లపై ఈ వడ్డీని అమలుచేస్తోంది. ఈనెల ఐదవ తేదీనుంచి రెండంచల పొదుపుబ్యాంకు ఖాతాలకు వడ్డీ విధానం అమలుచేస్తున్నట్లు



బ్యాంకు స్టాక్‌ఎక్ఛేంజిలకు సమాచారం ఇచ్చింది. రూ.50లక్షల వరకూ ఉన్న పొదుపుఖాతాలకు వడ్డీరేటు 3.5శాతంగా వెల్లడించింది. ప్రస్తుతం నాలుగుశాతం చెల్లిస్తోంది. రూ.50లక్షలకు పైబడిన పొదుపుఖాతాలపై నాలుగుశాతం వడ్డీని ఇస్తుంది. ఎస్‌బిఐ మాత్రం ఒకకోటి పరిమితిని విధించింది. రూ.కోటిదాటిన ఖాతాలపై నాలుగు శాతం వడ్డీఇస్తుంటే బ్యాంక్ ఆఫ్ బరోడా మాత్రం డిపాజిట్ల పరిధిని రూ.50లక్షలకు కుదించింది.

30వేల కేసులపై ఐటిశాఖ సమగ్ర దర్యాప్తు!

న్యూఢిల్లీ, ఆగస్టు 5: కేంద్ర ప్రభుత్వం పన్నుచెల్లింపుదారుల్లో 30వేల కేసులను సునిశిత పరిశీలన చేయాలని నిర్ణయించింది. వీరిలో వ్యక్తులు, సంస్థలు వంటివి కూడా ఉన్నాయి. ఎవరైతే వారి లెక్కలు తేలని ఖాతాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఐటిఆర్‌లు దాఖలుచేస్తున్నారో అటువంటి ఐటిఆర్‌లు 30వేలవరకూ ఉన్నట్లు ఐటిశాఖ గుర్తించింది. అయితే ఆన్‌లైన్ పన్ను రిటర్నుల దాఖలులో 21శాతం వృద్ధి కనిపించింది. ఆగస్టు ఒకటవ తేదీనాటికి 23.3 మిలియన్ల వ్యక్తులు ఐటిఆర్‌లు గత సంవత్సరానికి దాఖలుచేసారు. అంతకుముందు ఏడాది అయితే 19.2 మిలియన్ల మంది మాత్రమే దాఖలు చేసారు. వృద్ధి పదిశాతంగా ఉంది. పెద్దనోట్ల రద్దుకారణంగానే ఈ వృద్ధి ఉన్నట్లు అంచనా. వీటికితోడు జిఎస్‌టి అమలు కూడా మరింత మద్దతునిచ్చిందని, నల్లధనం కట్టడి, పన్నుల ఎగవేతను ఈ ఐటిఆర్‌లు,జిఎస్‌టి రిటర్నులు సమూలంగా మార్చివేస్తాయని అంచనా. వీటికితోడు పాన్ ఆధార్ లింకింగ్ కూడా మరో కీలక రూపకల్పన అని చెప్పాలి. ఆదాయపు పన్నుశాఖవీరిఖాతాల్లో నగదు నిల్వలు ఒక్కసారిగా పెరిగాయా ఎలా మూలవనరులు ఏమిటి అన్న అంశాన్ని పరిశీలనచేస్తుంది. అనేక కేసుల్లో చేతిలో ఉన్న నగదు నిల్వలు, రిటర్నుల్లో చూపించిన నగదుమొత్తాలకు పొంతన లేకుండా ఉంటాయని అటువంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని వెల్లడించారు. కొందరు వ్యక్తులు తమ రిటర్నుల్లో మొదటిసారిగా రూ.10 లక్షలు, లేదా రూ.20 లక్షలు ఉన్నట్లు చూపుతున్నారని ఒకేసారి ఇంతపెద్దమొత్తం ఎలా వచ్చిందన్న అనుమానాలు ఐటిశాఖకు వస్తున్నట్లు ఒక సీనియర్ అధికారి వెల్లడించారు. ఐటిశాఖ పన్నులరూపంలో



9.8 లక్షల కోట్లు వసూలుచేయాలని 15.7శాతం వృద్ధిని నమోదు చేయాలని నిర్ణయించింది. గత ఏడాది 14.3శాతం మాత్రమే వృద్ధిరేటు ఉంది. ఐటి రేట్ ఆదాయపరిమితి 2.5 లక్షలు, ఐదులక్షల నుంచి కేటగిరీలో పదిశాతం నుంచి ఐదుశాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. ఈ ఆర్థిక సంవత్సరం తొలిత్రైమాసికంలో అడ్వాన్సు పన్నుచెల్లింపులు 40శాతంగా ఉన్నాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత నాన్ కార్పొరేట్లు తమ ఎక్కువ ఆదాయాలను రికార్డుల్లో చూపించకపోవడం వంటివి కొంతమేర కట్టడి అయింది. పెద్దనోట్ల రద్దు తర్వాతనే పన్నులశాఖ 900 గ్రూపులకు సంబంధించిన వ్యక్తులను పరిశీలించింది. దీనిద్వారా రూ.900 కోట్లు రాబట్టింది. వారి లెక్కలుతేలని ఆదాయవనరులు 7961 కోట్లుగా ఉన్నట్లు వీరంతా అంగీకరించారు. మరోపక్క అదనంగా 8239 సర్వేలను పరిశీలించారు. లెక్కలుతేలని ఆదాయవనరులు 6745కోట్లను మినహాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నులశాఖ 103 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. 102 గ్రూప్‌లకు చెందినవ్యక్తులు తమ వద్దరూ.2670 కోట్ల ఆదాయవనరులున్నట్లు అంగీకరించారు. అలాగే ఐటిశాఖ 2-02 కేసుల్లో సర్వేలు నిర్వమించింది. రూ.150కోట్ల నల్లధనం ఉన్నట్లు గుర్తించింది. స్వచ్ఛంద ఆదాయ వెల్లడిపథకం ద్వారా ప్రభుత్వం గత ఏడాది రూ.12వేల కోట్లు సమీకరిస్తే అదనంగా ఈ ఏడాది మరో పదివేల కోట్లు వస్తుందని భావిస్తోంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	75
డ్రెస్డ్	(Dressed)	89
విత్ స్కిన్	(with skin)	125
స్కిన్‌లెస్	(Skinless)	147

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు 6 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	313	Hyderabad
(రిటైల్ ధర రూ.3.75		(Retail Price Rs.3.75)
విజయవాడ	316	Vijayawada
గోదావరి	316	Godavari
విశాఖపట్నం	323	Visakha
వరంగల్	315	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	363	Mumbai
న్యూఢిల్లీ	315	New Delhi
కోల్‌కతా	348	Kolkata
బెంగళూరు	360	Bangalore
నమక్కల్	360	Namakkal

బులియన్ ధరలు

	5 ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29020	29140
22 క్యారెట్లు (10గ్రా)99.5	27140	27260
వెండి .999 (కేజీ)	40953	40953
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29000	29130
22 క్యారెట్లు (10గ్రా)99.5	27120	27250
వెండి .999 (కేజీ)	40948	40948
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	28990	29150
22 క్యారెట్లు	27110	27300
వెండి బార్ (కేజీ)	40966	41266
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29040	29210
22 క్యారెట్లు (10గ్రా)	27160	27300
వెండి (కేజీ)	40983	40983
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	28990	29150
22 క్యారెట్లు (10గ్రా)99.5	27110	27270
వెండి .999 (కేజీ)	40953	40953
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29990	29150
22 క్యారెట్లు	27110	27270
వెండి బార్ (కేజీ)	40953	40953

ఐటిఆర్ గడువుదాటితే రూ.5వేలు జరిమానా

ఆగస్టు ఐదుతో ముగిసిన గడువు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఆదాయపు పన్నురిటర్నులు దాఖలుచేసేందుకు పొడిగించిన గడువు కూడా పూర్తయింది. శనివారం ఒక్కరోజే చివరి తేదీ కావడంతో రిటర్నులు దాఖలులో ఆన్‌లైన్‌కు రద్దీపెరిగింది. చివరినిమిషంలో పెరిగిన ఆన్‌లైన్ ట్రాఫిక్ రద్దీకి వెబ్‌సైట్‌క్రాష్ అవుతున్న దృష్ట్యాఐటిశాఖ మరో ఐదురోజులు గడువు పొడిగించింది. ఐదులక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్న వారు పన్నురిటర్నులు దాఖలుచేసుకునే అవకాశం ఉంది. జాప్యం జరిగితే అసెస్సింగ్ అధికారికి రూ.5వేల వరకూ జరిమానా అపరాధ వడ్డీతో సహా వసూలు చేసే అధికారాలున్నాయి. ఆన్‌లైన్ ఫైలింగ్‌ద్వారా ఆదాయపు పన్ను రిటర్నులు మరింత సులభతరం అయ్యాయి. ఐటిఆర్‌ను ఆన్‌లైన్ దాఖలుచేసేందుకు రెండు విధానాలున్నాయి. ఒక విధానంలో దరఖాస్తును డౌన్‌లోడ్‌చేసుకుని ఆఫ్‌లైన్‌లో పూర్తిచేసి సేవ్‌చేసుకోవాలి. కొత్తగా ఒక ఎక్స్‌ఎంఎల్‌ఫైల్‌ను తయారుచేసుకుని వాటిని అప్‌లోడ్‌చేయాలి. రెండోవిధానంలో ఐటిఆర్ ఆన్‌లైన్‌లోనే పూర్తిచేసి సబ్‌మిట్ బటన్ నొక్కాలి. రెండో విదానం ఐటిఆర్ వన్, ఐటిఆర్4లకు మాత్రమే వర్తింపచేసారు. ఆధార్‌నెంబరును పాన్‌నంబరుతో లింకుచేయడం ద్వారాపన్ను చెల్లింపుదారు తప్పనిసరిగా ఐటిఆర్‌ను జూలై ఒకటవ తేదీనాటికి దాఖలుచేయాల్సి ఉంటుంది. జూలై 31వ తేదీలోపు కానివారు ఆగస్టు ఐదులోపే ఆధార్ పాన్ లింకింగ్‌ను చేసుకోవాలి. లేనిపక్షంలో ఈనెల 31వ తేదీవరకూ కూడా లింక్‌చేసేందుకు ఐటిశాఖ గడువు పొడిగించింది.ఇ-ఫైలింగ్ రిటర్నుల దరఖాస్తులకోసం ఇటీవల ఆధార్‌నంబరు కాని, ఆధార్‌కోసం దరఖాస్తుచేసిన ఇఫైలింగ్ వెబ్‌సైట్ రసీదు కాని జతచేయాల్సి ఉంటుంది. ఆధార్ పాన్ లింకేజి పూర్తికానిపక్షంలో ఐటిశాఖ రిటర్నులను ప్రాసెస్‌చేసేందుకు వీలుండదని హెచ్చరించింది. ఈ ఏడాది ఐటిశాఖ పన్ను చెల్లింపుదారులను నగదు డిపాజిట్లు మొత్తం బ్యాంకుల్లో ఉన్నవాటిని వెల్లడించాలని కోరింది. ఇవన్నీ కూడా రెండు లక్షలకుపైబడి ఉన్నవి మాత్రమే. పెద్దనోట్ల రద్దు తర్వాత అంటేనవంబరు 9 నుంచి డిసెంబరు 30 చివరితేదీ లోపు ఉన్నవాటికి వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. హచ్‌ఆర్ఎ ప్రయోజనాలు క్లెయిం చేయడంలో పన్ను చెల్లింపుదారులు మరింత అప్రమత్తంగా ఉంటారని, హెచ్‌ఆర్ఎ క్లెయిమ్‌లను నిశితంగా పరిశీలించాలని నిపుణులు చెపుతున్నారు.




ఫారమ్16లో క్లెయిం కనిపించకపోతే పన్ను రిటర్నుల్లో కనిపించాల్సి ఉంటుందని అన్నారు. ఇఫైలింగ్ ఐటిర్‌ను ఈ ఏడాదే పూర్తిగా మార్చేశారు. ఆదాయపు పన్నుశాఖ కొత్త ఫారాలను ఐటిఆర్‌కు రూపకల్పనచేసింది. ఒకేపేజీ ఫారమ్ ఐటిఆర్-1 సహజ్ వంటివి ప్రవేశపెట్టింది. జీతాలు, పెన్షన్, ఒక స్థిరాస్థి కొనుగోలు వంటి ఆదాయం ఉన్న వారికి ఈ ఫారంవర్తిస్తుంది. పన్నుశాఖపరంగా కొన్ని కాలమ్‌లను కూడా ఎత్తివేసింది. ఐటిఆర్‌ను నివేదించిన తర్వాత వాటిని సంపూర్ణంగా పరిశీలించాలి. ప్రస్తుత పన్నుచట్టాలకు అనుగుణంగా ఈ రిటర్ను ఉన్నదీలేనిదీ పరిశీలించాలి. ఒకసారి ఇఫైలింగ్ జరిగిన ఐటిఆర్ ఆదాయపు పన్నుశాఖ వీటినిఐటిఆర్-విపేరిట రిజిస్టరు ఇమెయిల్ ఐడికి పంపిస్తుంది. వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత వాటిని తిరిగి పన్నులశాఖకు పంపించాలి. ఆన్‌లైన్ తనిఖీ విధానం మరింత సులభతరం అయింది. ఆధార్ ఒటిపి ఇంటర్నెట్ బ్యాంకింగ్ విధానాల్లోను ఇతర పద్ధతుల్లో కూడా ఉన్నట్లు అంచనా. సకాలంలో ఐటిఆర్‌లు దాఖలుచేయడం ఎంతోమంచిదని, ఆగస్టు ఐదవ తేదీ తుదిగడువు దాటితే వడ్డీపై జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుంది. అదనపు పన్ను డిమాండ్‌ను జారీచేస్తే అపరాధ వడ్డీతోసహా చెల్లించాల్సి ఉంటుంది. అయినప్పటికీ ఐదవ తేదీ తుదిగడువునుదాటిపోతే గతఏడాదికి మనం ఐటిఆర్ దాఖలుచేయలేకపోయామనికాదు. వెనువెంటనే ఆలస్యంగా మార్చి 2018వరకూ ఐటిఆర్‌ను దాఖలు చేయవచ్చు. అయితే దీనివల్ల కొన్ని పన్నుప్రయోజనాలు నష్టపోవాల్సి ఉంటుంది. మూలధన నష్టాలు ముందు సంవత్సరానికి బదిలీచేయడం వంటివి ఉండవు. ఐటిచట్టం సెక్షన్ 271ఎఫ్‌ప్రకారం అసెస్సింగ్ అధికారి రిటర్నుల్లో జాప్యానికి రూ.5వేల వరకూ జరిమానా విధించే అవకాశం ఉంది. చివరి తేదీ కావడంతో ఆదాయపు పన్నుశాఖ క్షేత్రస్థాయి కార్యాలయాలన్నీ అర్ధరాత్రి వరకూ పనిచేస్తాయి. సీనియర్ సిటిజన్లకు ఐదులక్షల వరకూ ఉన్నవారికి ఐటిఆర్‌లు దాఖలు చేసుకోవచ్చు. 80 ఏళ్లకుపైబడి, వారి ఆదాయం ఐదులక్షలలోపు ఉంటే వారు ఇఫైలింగ్ చేయాల్సినపనిలేదు. 80ఏళ్లకుపైబడిన వారు వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు ఐదులక్షల ఆదాయం మించనివారు ఎలాంటి రిఫండ్ క్లెయించేయనివారు ఐటిఆర్-1(సహజ్) లేదా ఐటిఆర్-4(సుగమ్)ను లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించింది.

ఇన్వెస్టర్లకు కలిసొచ్చిన స్టాక్ మార్కెట్లు

ఆర్‌బిఐ వడ్డీరేట్లు, కార్పొరేట్ ఫలితాలే కీలకం

ముంబయి, ఆగస్టు 5: స్టాక్ మార్కెట్లు గత వారం మొత్తం ఇన్వెస్టర్లకు కొత్త ఉత్సాహం కలిగించాయి. మధ్యలో రిజర్వుబ్యాంకు రుణపరపతి విధాన పాలసీ ఆశించినస్థాయిలో లేకపోయినా గరిష్టస్థాయిని మాత్రం వదులుకోలేదు. 25 బేసిస్ పాయింట్ల వరకూ రివర్స్‌రెపో, రెపోరేట్లలో వడ్డీరేట్లను సవరించింది. బ్యాంకింగ్ రంగ స్టాక్స్ తర్వాతరోజు ట్రేడింగ్‌లో దీనివల్ల తీవ్ర నష్టాలు చవిచూసాయి. అయినా తర్వాత ట్రేడింగ్‌లలో కొంత కోలుకున్నాయి. వారంలో ట్రేడింగ్‌జరిగిన ఐదురోజుల్లోను పదివేల మార్క్‌పైనే స్టాక్స్ ముగిసాయి. అంతర్జాతీయంగాను, దేశీయంగాను ఎలాంటి ఒడిదుడుకులు పట్టించుకోకుండా వచ్చేవారం మరో కొత్త గరిష్టాలను తాకేందుకు పునాదులు వేసుకున్నాయి. నిఫ్టీ వారం చివరిలో 10,066 పాయింట్లవద్ద ముగిస్తే సెన్సెక్స్ 32వేల 325పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. మొత్తంగా చూస్తే నిఫ్టీ, సెన్సెక్స్‌లు స్వల్పంగా మాత్రమే లాభపడ్డాయని చెప్పాలి. సెక్టారలవారీగాచూస్తే ఫార్మా సూచి 4శాతం పతనం అయితే ఎఫ్ఎంసిజి 2శాతం నష్టపోయింది. పిఎస్‌యుసూచి రెండుశాతం పెరిగింది. నిఫ్టీ గెయినర్ల విషయానికి వస్తే ఐఒసి 13శాతం పెరిగి రికార్డులు సృష్టించింది. మార్కెట్ విలువల్లో కూడా రూ.2లక్షల కోట్ల మార్కును దాటేసింది. హీరోమోటోకార్ప్ 8.99శాతం, ఎన్టీపిసి 8.21శాతంపెరిగాయి. ఆటో



రంగానికి చెందిన ఐషర్‌మోటార్స్‌లో ఈ వారం ర్యాలీ నడవడంతో ఏకంగా ఏడుశాతానికిపైగా పెరిగింది. దీనితో షేరుధర రూ.31వేల 637ను తాకింది. తొలిత్రైమాసిక ఫలితాలు అందతో టెక్ మహీంద్ర కూడా 7.26శాతం పెరిగి టాప్ లాభాల సంస్థల్లో నిలిచింది. ఇక ఈ వారంలో నష్టాలపరంగాచూస్తే ఫార్మారంగం అధ్వాన్నంగా తయారయింది. డా.రెడ్డీస్ 9.14శాతం, సన్‌ఫార్మా 8.06శాతం, లూపిన్‌ఫార్మా 6.68శాతం పతనం అయ్యాయి. తర్వాత నష్టాలసంస్థల్లో ఐటిసి 3.70శాతం, హెచ్‌డిఎఫ్‌సి 3.02శాతం నష్టపోయాయి. ఫార్మారంగపరంగా ఎక్కువగా దేశీయ సంస్థలకు అమెరికా రాబడులే కీలకం. వాటిలోను ధరల పోటీమరింత ఎక్కువయింది. వీటికితోడు దేశీయ ఫార్మాకంపెనీల ఉత్పత్తి యూనిట్లపై అమెరికా ఎఫ్‌డిఎ నిర్వహించినతనిఖీల్లో వెల్లడయిన లోపాలు, సాంకేతిక లోటుపాట్లు నాణ్యతా ప్రమాణాలు కీలకం అయ్యాయి. పలుకంపెనీలకు హెచ్చరికలు జారీ చేయడంతో ఫార్మారంగం ఈ వారంలో కుదేలయిందనే చెప్పాలి.

ఎసిసిఎతో స్ట్రాటెజెమ్ ఒడంబడిక

హైదరాబాద్,ఆగస్టు 5: ఆర్థికసేవల రంగంలో అగ్రగామిగా నిలిచిన స్ట్రాటజెమ్ సంస్థ కొత్తగా అసోసియేషన్ ఆఫ్ ఛార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఎసిసిఎ)తో అవగాహన ఒప్పందానికి వచ్చింది. భారత్‌కు అంతర్జాతీయ ఆర్థికసేవల కెరీర్ అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని స్ట్రాటజెమ్ వెల్లడించింది. అంతర్జాతీయ అవకాశాలు, అంతర్జాతీయ గుర్తింపు, అంతర్జాతీయ ప్రభావం, సౌకర్యవంతమైన అభ్యాసం, విస్తృత స్థాయి విద్యార్థి సహకార వ్యవస్థ ఉంటుందని సంస్థ వెల్లడించింది. అకౌంటెన్సీ ఫైనాన్స్, మేనేజ్‌మెంట్‌లలో మంచి కెరీర్‌అవకాశాలు అందిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఆచార్య నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ ఎ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రభుత్వ బాధ్యత అని కొన్ని ప్రైవేటు సంస్థలు ఉన్నతవిద్యలో కూడా నాణ్యతను పాటిస్తున్నాయన్నారు స్ట్రాటెజెమ్ సిఇఒ మహేష్ మాట్లాడుతూ యువ వృత్తినిపుణులు వేగంగా వృద్ధిచెందడంతోపాటు పలురంగాల్లో తమ ప్రతిభను వెల్లడిస్తూ అంతర్జాతీయంగా పనిచేసేందుకు కోరుకుంటున్నార న్నారు. అదేసమయంలో తాము నిరంతరం నేర్చుకునేందుకు తగిన అవకాశాలు కోరుకుంటూనే ఉద్యోగంలో పైకిరావాలనుకుంటారని అటువంటి వారికి కొత్త ఎంఒయు ఎంతగానో లాభిస్తుందన్నారు. దక్షిణభారత దేశంలో సిఐఎంఎ, సిఎఫ్‌పి అభ్యాసానికి తగిన వేదిక అందించిన మొదటిసంస్థ స్ట్రాటజెమ్ అని అన్నారు. నాలుగువేల మంది విద్యార్థులు ఇక్కడ ఉన్నారని 2016-17 సంవత్సరానికి కన్సల్టెంట్ ఆఫ్‌ద ఇయర్ అవార్డును సిఇఒ మ్యాగజైన్ నుంచి అందుకున్నట్లు వెల్లడించారు. భారత్ విద్య అవార్డులు 2017నుంచి బెస్ట్ ఎమర్జింగ్ ఫైనాన్షియల్ స్కూల్‌ఇన్ సౌత్ ఇండియా అవార్డును రాబట్టిందని మహేష్ తెలిపారు.



ఆర్సేసియమ్-నాస్కామ్ ఫౌండేషన్ డిజిటల్ అక్షరాస్యత

హైదరాబాద్, ఆగస్టు 5: ఆర్‌కెసిమ్ నాస్కామ్ ఫౌండేషన్లు సంయుక్తంగా తెలంగాణలో తమ మొదటి గ్రామీణ డిజిటల్ అక్షరాస్యతకేంద్రాన్ని ప్రారంభించాయి. ఈ కేంద్రం పెద్దషాపూర్‌లో ఉన్న వెయ్యికుటుంబాలపై ప్రభావం చూపిస్తుందని ప్రతి ఇంటినుంచి ఒకసభ్యుడు శిక్షణ పొందుతారన్నారు. ప్రధాని డిజిటల్ అక్షరాస్యత అభియాన్ మద్దతుతో నాస్కామ్ ప్రోత్సాహంతో ఈ కేంద్రం నడుస్తుంది. కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్లను ఉపయోగించేప్రాథమిక అవగాహనసైతం ఏర్పరుస్తామని ఆర్‌సేసిమ్ వెల్లడించింది. లబ్ధిదారులు ఆధార్‌రేషన్, పాన్‌కార్డులకోసం రిజిస్టరు చేసుకోవడం ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించడం, ఇ-మెయిల్స్ పంపడం, ఆర్థికవిద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్ అవసరాలకు ఇంటర్నెట్‌నువినియోగించుకోగలుగుతారన్నారు. నిర్వహణ భాగస్వామి నిర్మల్ సంస్థ ద్వారా పెద్దషాపూర్‌ప్రాంతంలో నిరుపేదల్లోని వెయ్యిమంది లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చే సదుపాయాలు కలిగి ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు తమనైపుణ్యం పెంచుకునేందుకు ఇదొక చక్కని అవకాశంగా వెల్లడించారు. ఆర్సేసిమ్ కంట్రీ హెడ్ రాజీవ్‌లాంబా మాట్లాడుతూ టెక్నాలజీసంస్థగా ఆర్సేసిమ్ సంవృద్ధిని అందించే డిజిటల్ అక్షరాస్యతనుప్రోత్సహిస్తుందని అన్నారు. నాస్కామ్‌ఫౌండేషన్ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్‌మాట్లాడుతూ దేశపౌరులుగా దేశవ్యాప్తంగా సానుకూలమార్పుతెచ్చేందుకు ఆర్‌సేసిమ్ బాధ్యతనునెరవేర్చేందుకు పూర్తి మద్దతునిస్తున్నట్లు తెలిపారు గ్రామీణ తెలంగాణలో నాస్కామ్‌ఫౌండేషన్ మొదటి డిజిటల్ అక్షరాస్యత కేంద్రమని అన్నారు. వెయ్యినుండి 1200 మంది యువతకు శిక్షణ ఇస్తామని, నగర కేంద్రాల్లో ఇప్పటివరకూ ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. పదిరోజులపాటు రోజుకు రెండుగంటలు చొప్పున డిజిటల్ అక్షరాస్యత పాఠ్యాంశాలను రూపొందించినట్లు వివరించారు.

చైనాలో తాజాగా ఏడు ఐపిఒలు

షాంఘై,ఆగస్టు 5: చైనా సెక్యూరిటీస్ పర్యవేక్షణ సంస్థ మొత్తం ఏడు ఐపిఒలను ఆమోదించింది. ఈ ఏడు ఐపిఒలద్వారా కంపెనీలు 2.8 బిలియన్ యువాన్ అంటే 416.22 మిలియన్ డాలర్ల నిధులు సమీకరిస్తాయని అంచనా. ఐపిఒలుప్రస్తుతం షాంఘై ఎక్ఛేంజిపై, మరో రెండు షెన్‌జెన్ స్మాల్ అండ్ మీడియం బోర్డు, మరోరెండు స్టార్టప్ చినెక్స్ట్‌బోర్డులో నమోదయ్యాయి. చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ తన అధికారిక మైక్రోబ్లాగ్‌లో ఈ అంశాలను స్పష్టంచేసింది.

రాహుల్‌పై రాళ్లదాడి కేసులో
బిజెపి యువమోర్చానేత అరెస్ట్
ఘటనపై గుజరాత్ సిఎం రూపానీ విచారం
ఎడిజిపి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు



గాంధీనగర్, ఆగస్టు5 : కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ కాన్వాయ్‌పై రాళ్లు రువ్విన ఘటనలో భారతీయ జనతాపార్టీ యువమోర్చ నేత ఒకరిని అరెస్టు చేసినట్లు గుజరాత్ పోలీసులు ప్రకటించారు. శనివారం బస్కాంత సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నీరజ్ బాడ్గుర్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, రాహుల్‌గాంధీ కాన్వాయ్‌పై బనస్కాంత జిల్లా బిజెపి యువమోర్చ కార్యదర్శిగా పనిచేస్తున్న జయేష్ దార్జిని అదుపులోనికి తీసుకున్నామని, ఈయనే ఈ కేసులో ప్రధాన నిందుతుడని చెప్పారు. వరద బాధితుల పరామర్శలకు వచ్చిన రాహుల్‌గాంధీ కాన్వాయ్‌ని వెంబడించి ఆతని కారు వెనుక భాగంవైపు దార్జీ రాళ్లురువ్వాడని, అయితే ఈ సమయంలో రాహుల్ ముందు సీటులో కూర్చొని ప్రయాణిస్తున్నందున దాడి నుంచి తప్పించుకున్నట్లు వివరించారు. అయితే ఈ దాడిలో కారు వెనుక వైపు ఉన్న అద్వాల పగలటంతో పాటు రాహుల్ రక్షకుడిగా వ్యవహరిస్తున్న ఎస్‌జిజి గార్డు తీవ్రంగా గాయడ్డారని తెలిపారు.

ప్రత్యేక దర్యాప్తు: మరోవైపు రాహుల్‌గాంధీపై రాళ్ల దాడి ఘటనని ముఖ్యమంత్రి విజయ్‌రూపానీతో సహా అన్ని పార్టీలు ఖండిచాయి. ఉత్తర గుజరాత్‌లో జరిగిన ఈ ఘటనపై ప్రత్యేక విచారణ జరిపేందుకు రాష్ట్ర అదనపు డిజిపి మోహన్ ఝూ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమిస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. ఝూ నివేదిక మేరకు స్పష్టమైన చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి అరెస్టులు ప్రారంభమైనట్లు వారు మీడియాకు చెప్పారు.

రూ.10 నాణేలు తీసుకోకుంటే కఠిన చర్యలు
ఆర్‌బిఐ రీజనల్ డైరెక్టర్

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 10 రూపాయల నాణేలను ఎవరైనా తీసుకోకపోయినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రీజినల్ డైర్కక్టర్ సుబ్రహ్మణ్యన్ హెచ్చరించారు. ఈమేరకు శనివారం ఆయన మాట్లాడుతూ 10 రూపాయల నాణేలు చెల్లడం లేదంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని, వాటిని రద్దు చేయలేదని స్పష్టం చేశారు. 10రూపాయల నాణేలను చలామణి అయ్యేలా చూడాలని ఆయన బ్యాంకు అధికారులను ఆదేశించారు. 10 రూపాయల నాణేలు చెల్లడంలేదని, ఎవరైనా తీసుకోపోయినట్లయితే వారిపై చర్చలు తప్పవని తేల్చిచెప్పారు. ఈవిషయంలో ఏదైనా బ్యాంకు, లేక ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే ఆర్‌బిఐకు ఫిర్యాదు చేయాలని రీజినల్ డైర్కక్టర్ విజ్ఞప్తి చేశారు.

గంజాయి స్మగ్లర్లపై రైల్వే శాఖ ఉక్కుపాదం
మూడు వారాలుగా రాష్ట్ర వ్యాప్తంగా దాడులు
13 కేసులు నమోదు, 18 మంది అరెస్టు
రూ.55 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో వెలుగు చూసిన మాదకద్రవ్యాల మాఫియా వరుసగా సంచలనాలు సృష్టిస్తున్న నేపథ్యంలో గంజాయి స్మగ్లర్లపై కఠిన చ ర్యలకు రైల్వే శాఖ నడుం బిగించింది. రాష్ట్రం గుండా ఇతర రాష్ట్రాలకు వెళుతున్న రైళ్లలో స్మగ్లర్లు గంజాయి రవాణా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రైల్వే పోలీసు విభాగం గత నెల 18వ తేదీ నుంచి ఈ నెల ఐదవ తేదీ వరకు నిర్వహించిన వరుస దాడుల్లో మొత్తం 13 కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా 18 మంది గంజాయి స్మగ్లర్లు అరెస్టయ్యారు. వీరి నుంచి 55 లక్షల రూపాయల విలువచేసే 392 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా ఎక్కువగా వికారాబాద్, సికింద్రాబాద్, వరంగల్, కాజీపేట్, డోర్నకల్ ప్రాంతాల మీదుగా ముంబాయి, ఢిల్లీకి జరుగుతుందని తేలినట్లు రాష్ట్ర రైల్వే, రోడ్ సేఫ్టీ డిజి టి.కృష్ణ ప్రసాద్ శనివారం మీడియాకు తెలిపారు. పట్టుబడ్డ నిందితులంతా ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన వారుగా తేలిందని ఆయన తెలిపారు. ఈ దాడుల సందర్భంగా పట్టుబడ్డ వారిని రిమాండుకు తరలించి దీనిపై విచారణ చేబట్టామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో అన్ని ప్రాంతాల రైల్వే పోలీసులు పాల్గొన్నా రని ఆయన వెల్లడించారు. రైల్లలో అసాంఘీక శక్తుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా వుంచుతామని కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రజలు, ప్రయాణీకులు ఈ విషయంలో తమకు సహకరించాలని ఆయన కోరారు.

వంటగ్యాస్ సిలిండర్ ధర పెంపును ఉపసంహారించుకోవాలి:ఎఐటియుసి

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: దేశంలో కార్మికులకు కనీస వేతనాలను పెంచేందుకు నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై విపరీతమైన భారం మోపేందుకు కేంద్రం కుట్రపూరితమైన చర్యలు తీసుకుంటుందని ఎఐటీయుసీ ఆరోపిం చింది. ఒకవైపు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా అందించే నిత్యావసర సరుకులను కుదిస్తునూ మరోవైపు వంటగ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధరలను పెంచడం ద్వారా పేదలు, కార్మికులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే దుస్థితి దాపురించనుందని యూనియన్ రాష్ట్ర అధక్షుడు టి.నరసింహన్ మండిపడ్డారు. పెట్రోల్, డీజల్ ధరలను రోజువారీగా పెంచడం వల్ల పెట్రోల్ ధర లీటరకు 70, డీజల్ 61రూపాయలకు పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 8న ఢిల్లీలో కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా దేశవ్యాప్త సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు కార్మికులు అత్యధిక హాజరై కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పిలు పునిచ్చారు. ఆమ్ ఆద్మీగా చెప్పుకుంటున్న నరేంద్రమోడీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు మరింత భారం మోపేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. వంటగ్యాస్ సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా ఎత్తివేయడం ఇందులో బాగమేనన్నారు. నెలకు రూ.4ల చొప్పున గ్యాస్ సిలిండర్‌పై ధర పెంచాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. గతంలో 14.2 కేజీల సబ్సిడీ సిలిండర్‌పై నెలకురూ.2ల చొప్పున పెంచాలని కేంద్రం పెట్రోలియం సంస్థలను ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇప్పుడు దీన్ని రెట్టింపుచేసి రూ.4లకుపెంచడాన్ని దుర్మార్గపు చర్యగా నరసింహన్ అభివర్ణించారు.

ఉద్యాన విద్యార్థుల సమ్మె విరమణ

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: రాజేంద్రనగర్‌లోని శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో గత నెల రోజులుగా ఉద్యాన కోర్సు చదువుతున్న విద్యార్థులు చేపట్టిన ఆందోళనను శనివారం విరమించారు. విద్యార్థులు మండలానికి ఉద్యాన అధికారి, ముగ్గురు ఉద్యాన విస్తరణ అధికారులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన ముప్పయి రోజులుగా కోనసాగింది. విద్యార్థుల డిమాండ్‌లను విశ్వవిద్యాలయం ఉపకులపతికి లిఖితపూర్వకంగా విద్యార్థులు ప్రభుత్వం నుంచి తమ డిమాండ్లకు సానుకూలంగా హామీ రావడంతో పత్రాన్ని ఇచ్చారు. ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లను పరిశీలించి న్యాయం చేస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఉపకులపతి పార్థసారథి తమకు స్పష్టమైన హామీ ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యాన రంగం అభివృద్ధికి మానవ వనరులు అవసరమని ఆ మేరకు సిఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని విసి పార్థసారథి తెలిపారు. ఉద్యాన రైతులకు క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఉద్యాన విద్యార్థులను త్వరలోనే వివిధ హోదాలలో నియమించనుందన్నారు. నైపుణ్యమైన మానవ వనరుల అభివృద్ధే ధ్యేయంగా విశ్వవిద్యాలయం బోధన, శిక్షణ చేపట్టాలని రైతులకు క్షేత్రస్థాయిలో సమస్యలు ఆధ్యాయనం చేయాలని కోరారు. విద్యార్థులు ఆందోళన విరమించిన నేపథ్యంలో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ప్రిపరేషన్ హాలీడేస్ ఇస్తున్నట్లు యూనివర్సిటి రిజిస్ట్రార్ ప్రకటించారు. 7వ తేది నుంచి యూజి, పిజి, పిహెచ్‌డీ పరిక్షలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు.

వలసదారులకు ట్రంప్ షాక్

వాషింగ్టన్ : ప్రతిభ ఆధారంగా వలస (ఇమ్మిగ్రేషన్) విధానానికి మద్దతు తెలిపిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా విదేశీ వలసదారులకు షాక్ ఇచ్చేలా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు వచ్చే వలసదారులు ఐదేళ్ళ వరకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందబోరని చెప్పారు. మా దేశానికి వచ్చినపుడు ఐదేళ్ళపాటు మీరు సంక్షేమ పథకాలను పొందలేరు. గతంలో లాగా ఇపుడు అమెరికాలోకి రాగానే సంక్షేమ పథకాలను పొందలేరు, అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రతివారం నిర్వహించే వెబ్ రేడియో కార్యక్రమంలో భాగంగా ఆయన దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఐదేళ్ళపాటు మా సంక్షేమ పథకాలను అడగటం కాని, వినియోగించుకోవడం కాని చేయబోమని మీరు చెప్పాల్సి ఉంటుంది. కాంగ్రెస్‌లో చేసిన నా ప్రసంగంలో చెప్పినట్లు అమెరికా ఉన్నతంగా కలలు కంటోంది. సాహసోపేతంగా ముందుకు వెళుతోంది, అని ట్రంప్ అన్నారు. ప్రతిభ ప్రాతిపదికన గ్రీన్ కార్డులు జారీ చేయాలంటూ రూపొందించిన రైజ్ బిల్లుకు ట్రంప్ ఇటీవల మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే. ఇన్నాళ్లూ గ్రీన్ కార్డుల జారీకి అనుసరించిన లాటరీ విధానానికి స్వస్తి పలికి ఇక నుంచి ఆంగ్ల భాషా నైపుణ్యం, ఉన్నత విద్య, అధిక వేతనం, వయస్సు ప్రాతిపదికన కార్డులు జారీ చేయనుంది. ఇందుకోసం ఉద్దేశించిన రైజ్ బిల్లు ఆమోదాన్ని ప్రస్తావిస్తూ అమెరికా సరైన దిశలో సాగుతున్నదని ట్రంప్ అన్నారు. ఈ నూతన విధానం భారతీయులకు వరమేనని భావిస్తున్నా ట్రంప్ మాత్రం వలసదారులపై మరిన్ని ఆంక్షలు తప్పవంటూ సంకేతాలు ఇస్తున్నారు.

‘చర్చలతోనే సమస్యలకు పరిష్కారం’
‘సంవాద్’కు ప్రధాని మోడీ వీడియో సందేశం
‘తర్కం’ మన ప్రాచీన భారతీయ సంప్రదాయం
రాముడు, కృష్ణుడు అనుసరించిన సారమిది



న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రపంచంలోని ప్రతి సమస్యకు చర్చలే ద్వారా పరిష్కారాలు లభిస్తాయని స్పష్టం చేసారు ప్రధాని నరేంద్ర మోడీ. శనివారం యంగోలో ‘సంఘర్-గ్లోబల్ ఇనియేటివ్ ఆన్ కాన్ఫ్లిక్ట్ అవాయిడెన్స్ అండ్ ఎన్వారాన్మెంట్ కాన్సియన్నెస్’ నేతృత్వంలో జరుగుతున్న పర్యావరణ అవగాహన, ఘర్షణ నివారణలపై జరిగిన అంతర్జాతీయ ‘సంవాద్’ రెండో సంచిక కార్యక్రమానికి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచాన్ని ఉగ్రవాదంతో పాటు పర్యావరణంలో వస్తున్న మార్పులు యావత్ ప్రజల పాలిట శాపంగా పరిగమించాయని, ఈ సవాళ్లని సైతం పరిష్కరించుకోవటానికి చర్చలే మధ్యేమార్గమని స్పష్టం చేసారాయన. ప్రాచీన భారతావనిలో చర్చలతోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేయటం సంప్రదాయమని, మతపరంగా ఎంత లోతైన విధానాలతో నెలకొన్న పరిస్థితులు ఎన్ని ఉన్నా, భిన్నమైన వాతావరణంలోని సంఘర్షణలను పరిష్కరించుకునేందుకు అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకోవటం ద్వారానే సాధ్యమని, ఇందుకు చర్చలు ఉపయుక్తమవుతాయని అన్నారు. రామాయణంలో రాముడు, మహాభారతంలో శ్రీకృష్ణుడు సహా బుద్ధుడు చర్చలకే ప్రాధాన్యత ఇచ్చారని, ఆ సనాతన ధర్మాన్ని ప్రాచీన కాలం నుంచి నేటి ఆధునిక కాలం వరకు భారత్‌లో కొనసాగుతునే ఉందని వ్యాఖ్యానించారు ప్రధాని మోడీ. 21వ శతాబ్దంలో ప్రపంచ మానవాళి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోందని, అయితే చర్చలలో ఒకరి ఆలోచనల్ని మరొకరు పంచుకోవటం ద్వారా సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకుని పరిష్కారాలు లభ్యం అవుతాయని అన్నారు. సంఘర్షణలను నిలువరించేందుకు దశ, దిశ నిర్ధారణకు సుదీర్ఘ సంప్రదాయాల నడుమ జరిగే చర్చలు ‘తర్కశాస్త్ర’ మూలాలేనని ఇది భారతీయ పురాతన నాగరికతలలో, వివిధ మతాల ఆధ్యాత్మిక ప్రవాహంలో ఓ భాగమన్నారు. యుగయుగాలుగా, తరతరాలుగా భారత దేశం ఈ ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తునే ఉంది. ప్రపంచదేశాలకు సైతం ఈ ధర్మం అనుసరణీయం, ఆచరణీయమని వ్యాఖ్యానించారు ప్రధాని.

మనిషికి భగవంతుడు ఇచ్చిన వరం ఈ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ గురించి ఆయన మాట్లాడుతూ ప్రకృతి మానవాళికి భగవంతుడు ఇచ్చిన వరం. దీనికి హాని కలిగించడమంటే మనకు మనం హాని చేసుకోవటమేనని అన్నారు. పర్యావరణలో కాలుష్య నివారణని నిలువరించుకోవటం ద్వారా ప్రజల ఆయుష్షు మనమే పెంచుకోగలుగుతామని లేకుంటే ఆ ప్రభావం మనమీదే పడి విపరీత పరిస్థితి ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు ప్రధాని. ప్రకృతిని రక్షించుకునేందుకు పర్యావరణ చట్టాలు, నియమాలను ప్రభుత్వాలు చేసినా, ప్రజలు సామాజికంగా చైతన్యవంతం కావటం ద్వారానే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు ప్రధాని మోడీ. ప్రకృతిపై మనిషి తన స్వభావాన్ని మార్చుకోకుంటే ప్రకృతి వాతావరణ మార్పుతో ప్రతిస్పందించి, తన ప్రకోపాన్ని చూపిస్తుందని గ్రహించాలని హెచ్చరిస్తూ, చిన్న చిన్న మొక్కలను నాటుతూ, సంరక్షించడం ద్వారా పర్యావరణ స్పృహని భవిష్య తరాలకు అందించి ప్రకృతిని ప్రసన్నం చేసుకోవాల్సిన అవసరం మానవాళిపై ఉందని అన్నారు ప్రధాని.

మిథనాల్ ఇంధన ఉత్పత్తిలో చైనాతో పోటీ పడాలి
అవకాశాలను వినియోగించుకొని పరిశోధనలను పెంచాలని విజయ్‌కుమార్ సారస్వత్ శాస్త్రవేత్తలకు పిలుపు

హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 5 ప్రభాతవార్త: రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ఇంధన దిగుమతులను తగ్గించేందుకు కాలుష్యరహితమైన ఇంధన వనరు మిథానాల్ ఉత్పత్తిపై శాస్త్రవేత్తలు మరింత దృష్టి సారించాలని పద్మభూషణ్, నీత్ ఆయోగ్ మెంబర్ డాక్టర్ విజయ్‌కుమార్ సరస్వత్ పేర్కొన్నారు. తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటి) 74వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ ఆడిటోరియంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సారస్వత్ మిథానాల్ ప్రాముఖ్యత, వినియోగంపై ప్రసంగించారు. మిథనాల్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న చైనాను అదిగమించే దిశగా మనం ముందుకు సాగాలన్నారు. పెట్రోల్, డిజిల్ వంటి ఇందనాలతో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గిం చాలంటే మిథనాల్‌ను ప్రజలందరికి అందుబాటులోకి తేవడం ఒక్కటే మార్గం అన్నారు.

మన దేశం ప్రజా అవసరాల కోసం ప్రతి సంవత్సరం 80 బిలియన్ డాలర్లను పెట్రోల్, డిజిల్, క్రూ డాయిల్ వంటి వాటికి ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ దిగుమతితో మన దేశ ఆర్థిక వ్యవస్థపై ఎంతో భారం పడుతుం దన్నారు. మన నిత్య జీవిత అవసరాలకు వినియోగించే



ఐఐసీటిలో డైరెక్టర్ చంద్రశేకర్‌తో మాట్లాడుతున్న పద్మభూషణ్ విజయకుమార్ సరస్వత్

పెట్రోల్ డిజిల్, ఎల్ పీజీ వంటి వంట గ్యాస్ స్థానంలో మిథనాల్‌ను ఉపయోగించ డంవల్ల ఆర్థిక భారాన్ని ఎంతో తగ్గించవచ్చ న్నారు. ప్రస్తుతం చైనా దేశం 70శాతం మిథనా యిల్‌ను ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. చైనా ప్రతి యేటా 47 మిలియన్ టన్నుల మిథనాల్‌ను తయారు చేసి అక్కడ వినియోగించడంతో పాటు ప్రపంచ దేశాలకు సైతం ఎగుమతి చేస్తుందన్నారు. ఆ దిశగా మన దేశంలో కూడ ఈ రంగంలో మరింత ముందుకు సాగాలని అందుకు శాస్త్రవేత్తలు కూడ కృషి చేయాలన్నారు. బొగ్గు, బయోగ్యాస్ వంటి వాటి నుంచి మిథనాల్‌ను తయారు చేయవచ్చన్నారు. మన దేశంలో 200 ఏళ్లకు సరపడా బొగ్గు నిలువలు ఉన్నాయని వాటితో మిథనాల్‌ను తయారు చేయవచ్చన్నారు. వీటి తయారికి కొదవ లేదన్నారు. ప్రతియేటా పెరుగుతున్న గ్రీన్ హౌజ్ సమస్యలు, గ్లోబల్ వార్మింగ్ సమస్యకు మిథనాల్ వినియోగమే పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతి ఇంట్లో వంట గ్యాస్ పొయ్యి ఉండాలనే నినాదంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మనం ప్రస్తుతం వినియోగిస్తున్న ఎల్‌పీజీ గ్యాస్‌లో 50 శాతం మిథనాల్‌ను డైమిథి నాల్ ఈథర్ రూపంలో కలిపి(డీఎంఈ) వినియోగిస్తే కాలుష్య ఎంతో తగ్గుతుందని దీనితో పాటుఖర్చుకూడా బాగా తగ్గుతుందన్నారు. డిజీల్, పెట్రోల్ వంటి ఇంధనాల్లో మిథనాల్‌ను కలిపి వినియోగించడం వల్ల 30నుంచి 35శాతం కాలుష్యాన్ని తగ్గించ వచ్చన్నారు. రోజుకు వంద టన్నుల మిథినాల్ తయారు చేసేందుకు ఏర్పాటు చేసే ప్లాంటుకు కనీసం రూ.300 కోట్ల ఖర్చు అవుతుందని, అలాగే 1600 టన్నుల తయారీకి ఏర్పాటు సేసే ప్లాంటుకు రూ.1200ల కోట్లు వెచ్చించాల్సి వస్తుందన్నారు.

ఐఐసీటి వంటి పరిశోధనా సంస్థల్లో ఇప్పటికే బొగ్గుపై అనేక రకాల ప్రయోగాలు చేస్తూ ఇందనాలను తయారు చేస్తుందని ఇలాంటి పరిశోధనలు చేసే సైంటిస్టులకు ఇది మరింత సులభం అవుతుందన్నారు. ఇదే క్రమంలో బొగ్గును వినియోగించి మిథనాల్ తయారీకి కృషిచేస్తే దేశానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐసీటి డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, సీసీఎంబి డైరెక్టర్ డాక్టర్ రాఖేష్ మిశ్ర,మాజీ డైరెక్టర్ జెఎస్ యాదవ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు.

గ్రామసీమల్లోని సమస్యలను ఒడిసి పట్టాలి
తద్వారానే పోరాటాలకు రూపకల్పన చేయాలి: సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని గ్రామసీమల్లోని సమస్యలను ఒడిసి పట్టేందుకు కమ్యూనిస్టు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు సూచించారు. వచ్చే ఏడాది పార్టీ అఖిల భారత, రాష్ట్ర మహాసభలు జరగనున్న నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై మరింత లోతైన అధ్యయనం చేయాలన్నారు. వీటి ద్వారా సమస్యల పరిష్కారానికి అవసరమైన పోరాటాలకు రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ రైతు నాయకులు, సీపీఎం శాసనసభపక్ష మాజీ నేత బోడెపూడి వెంకటేశ్వరరావు 20వ వర్ధంతి సభను శనివారం సీపీఎం ప్రధాన కార్యాలయం ఎంబీ భవన్‌లో నిర్వహించారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు బి.వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాఘవులుతో పాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రాఘ వులు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా బోడెపూడి రాష్ట్రానికి విశేషమైన సేవలను అందించారని తెలిపారు. రైతు సమస్యలు పలు రూపాలుగా మారుతున్నాయని అన్నారు. ప్రధానంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో ఒక విధంగా, స్వాతంత్ర్య అనంతర కాలంలో మరో విధంగా, సరళీకృత విధానాల తర్వాత ఇంకో విధంగా రూపాంతరం చెందాయని ఆయన వివరించారు. బోడెపూడి లాంటి నాయకులు సందర్భానికి తగ్గట్టుగా రైతులు, వ్యవసాయ కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలకు రూపకల్పన చేశారని చెప్పారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం గ్రామ సీమల్లో నెలకొన్న వివిధ రకాల సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టు అనే వాడికి ప్రజలతో సంబంధాలే కీలకమన్నారు.

అది లేనప్పుడు ఎన్ని రకాల పదవులు అనుభవించినా పలు రకాల హోదాల్లో పనిచేసినా యాం త్రికంగానే తయారవుతారే తప్ప మంచి నాయకులుగా ఎదగలేరన్నారు. బోడెపూడి లాంటి నాయకులు ఇళ్ళు, ఆఫీసుల్లో ఉండకుండా ప్రజలతోనే ఎక్కువ సమయం గడిపేవారన్నారు. అందుకే బోడెపూడి ప్రజా నాయకడు అయ్యాడని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి ప్రసంగించారు.

చెన్నై ఎగ్మోర్ నుంచి తాంబరం వరకు పలు రైళ్ల పొడగింపు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: చెన్నైఎగ్మోర్ నుంచి తాంబరం వరకు నాలుగు ఎక్స్‌ప్రెస్ రైళ్లను పొడిగించారు. ఈ నెల 7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈ రైళ్ల పొడిగింపు కొనసాగుతుందని తెలిపారు. ప్రయోగాత్మకంగా ఈ రైళ్ల పొడిగింపును చేపడుతు న్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. పొడిగించిన రైళ్ల వివరాలను అధికారులు శనివారం వెల్లడించారు.

- గౌహతి - తాంబరం (15630) వారంతపు ఎక్స్‌ప్రెస్ రైల్ చెన్నయ్ ఎగ్మోరేకు 20:05 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుంచి 20:40 గంటలకు బయలుదేరి 21:15 గంటలకు తంబారం చేరుకుంటుంది.
- తాంబరం - గౌహతి (15629) వారంతపు ఎక్స్‌ప్రెస్ రైల్ తంబారం నుంచి 21:45 గంటలకు బయలుదేరి చెన్నయ్ ఎగ్మోరేకు 22:15 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుంచి 22:30 గంటలకు చేరుకుంటుంది.
- డిబ్రూఘర్ - తాంబరం (15930) వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైల్ 20:05 గంటలకు చెన్నయ్ ఎగ్మోరేకు చేరుకుంటుంది. అక్కడ నుంచి 20:40 గంటలకు బయలుదేరి 21:15 గంటలకు తాంబరం చేరుకుంటుంది.
- తాంబరం - డిబ్రూఘర్ (15929) వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైల్ 21:45 గంటలకు తంబారం నుంచి బయలుదేరి 22:15 చెన్నయ్ ఎగ్మోరేకు చేరుకుంటుంది. అక్కడ నుంచి 22:30 గంటలకు తిరిగి బయలుదేరుతుంది.

ట్రాఫిక్ రద్దీకి పుల్‌స్టాప్.... యధావిధిగా రైళ్ళ నిర్వహణ: ట్రాఫిక్ రద్దీ కారణంగా పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరిన్ని రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్ళించారు. అయితే ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీకి పుట్‌స్టాప్ పెట్టడంతో ఆయా రైళ్ల నిర్వహణను యధావిధిగా సమయాలు, రూట్లతో నడపనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్దరించారు. సౌత్రౌన్ రైల్వే జోన్ పరిధిలోని గూడూరు - చెన్నయ్ సెక్షన్‌కు చెందిన నాయుడుపేట, ఒడూరు యార్డుల్లో పలు లైన్లను ఆగస్టు 7, 8వ తేదీలతో పాటు 15వ తేదీలలో రద్దు చేశారు. వాటిని రైల్వే అధికారులు తిరిగి పునరుద్దరించనున్నారు. ఆగస్టు 8న రద్దు చేసిన సూళ్లూరు పేట - నెల్లూరు (66031), నెల్లూరు - సూళ్ళూరుపేట (660 32), 15వ తేదీన రద్దు చేసిన సూళ్లూరుపేట - నెల్లూరు (66029), నెల్లూరు-సూళ్ళూరుపేట (66030) యధావిధిగా కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా పాక్షిక ప్రాతిపదికన రద్దు చేసిన నెల్లూరు - చెన్నయ్ మోరే మార్కెట్ (66036) రైలును తిరిగి యధావిధిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. అదే విధంగా దారి మళ్ళించిన హౌరా-కన్యాకుమారి(12665), హెచ్.నిజాముద్దీన్ -చెన్నయ్‌సెంట్రల్ (12612) గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్, ఇండోర్ -తిరువనంతపురం (22645), ధన్‌బాద్ -అల్లాపూజా (13351),హౌరా -చెన్నయ్ సెంట్రల్ (12841), చెన్నయ్ సెంట్రల్ - లక్నో (16093), ఎర్నాకులం -పాట్నా (22643), చెన్నయ్ ఎగ్మోరే- గయా(12612) రైళ్లను తిరిగి యధావిధిగా వాటి సమయాలు,రూట్లలోనే రాకపోకలు సాగించనున్నాయని రైల్వే అధికారులు వివరించారు.

పార్లమెంటు వద్ద బిసిల భారీ ప్రదర్శన
చట్టసభలో 50% రిజర్వేషన్లు కల్పించాలని, బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5 ప్రభాతవార్త: అసెంబ్లీ- పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు 50% రిజర్వేషన్ కల్పించాలనీ, ఇంతవరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించని కులాలకు 20శాతం అదనంగా సృష్టించి ఆంగ్లో ఇండియన్ల మాదిరిగా నామినేట్ చేయాలని, అలాగే ప్రస్తుత పార్లమెంట సమావేశాల్లోనే జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగహోదా కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘంకు చెందిన వందలాది మంది పార్లమెంటు వద్ద శనివారం ప్రదర్శన జరిపారు. ఈసందర్భంగా జరిగిన సభలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చట్టసభల్లో 50% రిజర్వేషన్లు పెట్టేవరకు పోరాటం ఆగదన్నారు. ఏపి, తెలంగాణ సిఎంలు అఖిలపక్షాలతో ప్రతినిధి బృందం వెళ్లి ప్రధాని మోడీని కలిసి పార్లమెంటులో బిసి బిల్లు పెట్టించాలనీ ఆయన కోరారు. తెలంగాణ, ఏపి అసెంబ్లీల్లో చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలనీ తీర్మానాలు చేశారన్నారు. పార్లమెంటులో 36 రాజకీయపార్టీలు ఉన్నాయనీ ఏపార్టీ కూడా పార్లమెంటులో బిసిల పక్షాన నోరెత్తి మాట్లాడటం లేదన్నారు. అనేక సమస్యలు పార్లమెంటులో ప్రస్తావనకు వస్తున్నాయనీ కానీ 72 కోట్ల మంది బిసిల సమస్యలుగురించి మాట్లాడటం లేదన్నారు. కనీసం బిసి పార్లమెంటుసభ్యులు కూడానోరెత్తడం లేదని, విదేశీయులకున్న గౌరవం బిసిలకు లేదని విమర్శించారు. కేంద్రమంత్రివర్గంలో రాష్ట్రమంత్రివర్గంలో లోక్‌సభ, రాజ్యసభ రాష్ట్ర అసెంబ్లీలు కౌన్సిల్లో 70 ఏళ్లలో బిసిలకు ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా 14% దాటలేదంటే బిసిలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిందన్నారు. ఈదేశంలో రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14% దాటలేదని ఇటీవల ప్రభుత్వం సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందన్నారు. పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బిసిలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేన్లు కల్పించాలనీ, అందుకు రాజ్యాంగ సవరణచేయాలన్నారు. పంచాయతీ రాజ్, సంస్థలో బిసి రిజర్వేషన్లను 34% నుండి 50% పెంచాలనీ, ఈరిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రతకల్పించాలని, బిసిల ఉద్యోగ, రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని కృష్ణయ్య కోరారు.ప్రదర్శనలో నాయకులు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, జి.మల్లేష్‌యాదవ్, రమేష్, సాధం వెంకటేష్, కర్రి వేణుమాధవ్, శారదగౌడ్, కృష్ణుడు, వెంకటేష్, బిక్షపతి, అఖిలాష్‌యాదవ్, ఆర్. నరేష్, భూపేష్ సాగర్, బర్క కృష్ణయాదవ్, రమేష్‌గౌడ్,రవీందర్,కోటేశ్వరరావు పాల్గొన్నారు.



శనివారం పార్లమెంట్ భవనం వద్ద ధర్నా నిర్వహిస్తున్న బిసి నేతలు

డాక్టర్ సూర్యకుమారి కథ విషాదాంతం

విజయవాడ క్రైం,ఆగస్టు 5,ప్రభాతవార్త: ఈ నెల 5న అదృశ్యమైన, కృష్ణాజిల్లా, విస్సన్నపేట, పిహెచ్‌సిలో డాక్టర్‌గా పనిచేస్తున్న, కర్నాటక రాష్ట్రంలో ఐఎఎస్ అధికారిగా భాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి సోదరి, సూర్యకుమారి కథ విషాందాంత మైంది. ఆమె మృతదేహం శనివారం విజయ



వాడలోని రైవస్ కాలువలో గుర్తు పట్టలేని పరిస్థితిలో ఎన్‌జిఆర్‌ఐ అధికారు లకు లభ్యమైంది. గతనెల 31న సూర్యకుమారి అదృశ్యమైన విషయం పాఠకులకు విదితమే. ఈనేపథ్యంలో ఆమె అదృశ్యానికి కారణం మాజీ శాసనసభ్యుడైన జయరాజ్ కుమారుడు విద్యాసాగర్ అని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ విజయవాడ, మాచవరం పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు మేరకు తొలుత అదృశ్యం కేసుగా నమోదు చేసిన మాచవరం పోలీసులు అనుమానితుడైన విద్యా సాగర్‌ని స్టేషన్‌కు తీసుకువచ్చి తమదైన శైలిలో విచారించారు. అయిన ప్పటికి ఫలితం కానరాకపోవడంతో అతనిని విడిచిపెట్టారు. గత నెల 31న ఆమె తన ఇంటికి వచ్చిందని, సెల్‌ఫోన్ మర్చిపోయిందని, తానే తిరిగి ఆమె సెల్‌ఫోన్‌ను ఆమె కుటుంబ సభ్యులకు తిరిగి ఇచ్చానని విద్యాసాగర్ పోలీసుల దర్యాప్తులో పేర్కొన్నాడు. అంతేకాక ఆమెకు ఢిల్లీలో పిజి సీటు వచ్చిందని పేర్కొందని, ఆమె అక్కడికే వెళ్లి ఉంటుందని, లేదా ఆమె బంధు వులే ఆమెను ఎక్కడో దాచి తమపైకి నెపం నెట్టుతున్నారని విద్యాసాగర్ ఆరోపించాడు. అయితే అతని మాటలపై నమ్మకం లేని పోలీసులు సిసి పుటేజిలను పరిశీలించారు. విద్యాసాగర్ ఇంటి నుండి సూర్యకుమారి బయలుదేరి వెళ్తునపుడు సిసి కెమేరాలో రికార్డయ్యింది. కొంత సేపటికి ఆమె రైవస్ కాల్వకు సమీపంలోని ఒక సిసి టివికెమేరాలో దర్శన మిచ్చింది. ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న పోలీసులు లోతుగా ప్రత్యేక బృందాలచే దర్యాప్తు చేయించగా,రైవస్ కాలువ ఒడ్డున ఆమె వాడిన స్కూటీ వాహనం కంటబడింది. దాంతో అనుమానం వచ్చి రైవస్ కాలువ మొత్తాన్ని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంచే పోలీసులు జల్లెడ పట్టించారు. ఈ వెతుకులాటలో సూర్యకుమారి మృత

కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్న వైనం

రైవస్ కాలువలో మృతదేహం లభ్యం

పోలీసులు అదుపులో 'విద్యాసాగర్'

దేహం పూర్తిగా ఉబ్బిపోయి,గుర్తుపట్టలేని పరిస్థితిలో నిడమానూరు వద్ద రైవస్ కాల్వలో పోలీసులకు లభించింది. దాంతో పోలీసులు ఆమె బంధువులను పిలిపించి సదరు మృతదేహాన్ని వారికి చూపించారు. మృతదేహంపై ఉన్న దుస్తులు, ఆభరణాలను చూచి ఆమె బంధువులు మృత దేహాన్ని గుర్తించారు. అయితే మృతదేహం ఒంటిపై గాయాలు కూడ ఉన్నట్లు ప్రాథమికంగా పోలీసులు గమనించారు. పోస్టుమార్టంలో మరిన్ని విషయాలు వెలుగు చూస్తా యని పోలీసులు పేర్కొంటున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. సూర్యకుమారి విద్యా సాగర్‌ను ప్రేమించిందని, ప్రేమ విఫల మవ్వడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావిస్తున్నామని, ఇతరత్రా కారణాలు కూడ ఏమన్నా ఉన్నాయేమో దర్యాప్తులో తేలుతుందని, ప్రస్తుతం విద్యాసాగర్ తమ అదుపులోనే ఉన్నాడని విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషనర్ రమణ కుమార్ పేర్కొన్నారు.అయితే గత నెల 31వ తేదీ రాత్రి సూర్యకుమారి తన ఇంటికి వచ్చిందని పేర్కొన్న విద్యా సాగర్ ఆమెను కొంత దూరం సాగనంపి వచ్చానని పేర్కొనడంతో పాటు అతని భార్య కూడ తన భర్త ఆమెతో పాటు బయటకు వెళ్ళి కొంత సేపటి తర్వాత ఇంటివచ్చాడని పత్రికా మాధ్యమాలతో పేర్కొనడం కూడ పోలీసులకు ఒకింత అనుమానం కల్గించింది.

మాజీ శాసన సభ్యుని జయరాజ్ కుమారుడు విద్యాసాగర్ తమ కుమార్తె సూర్యకుమారిని హత్యచేసి దానిని ఆత్మ హత్యగా చిత్రీకరిస్తున్నాడని మృతు రాలైన సూర్య కుమారి తల్లిదండ్రులతో పాటు బంధువులు కూడ ఆరోపిస్తు న్నారు. ఇంకా ఇంకా ఇంటికి వస్తుందని ఎదురు చూసిన సూర్యకుమారి తల్లిదండ్రులు సూర్యకుమారి మృతదేహాన్ని పోలీసులు చూపిం చగానే అక్కడే కుప్పకూలిపోయారు. వారి రోదన వర్ణనాతీతంగా ఉంది. అక్కడకు చేరిన వారి హృద యాలను కలిచివేసింది. సూర్యకుమారి మృతదేహంపై గాయాలుండటం కూడ గమనించిన ఆమె బంధువులు ఇది ముమ్మాటికే హత్యేనని, కారణమైన విద్యాసాగర్‌పై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు.

కీలకంగా మారిన సెల్‌ఫోన్

తొలుత విద్యాసాగర్‌పై సూర్యకుమారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేసినప్పటికి సూర్యకుమారి సెల్‌ఫోన్ నుండి విద్యాసాగర్‌కు ఇంట్లో తల్లిదండ్రులు వివాహం చేసుకోమని ఒత్తిడి చేస్తున్నారని, తాను బయటకు వస్తానని తనను ఎక్కడకైనా తీసుకెళ్ళి వివాహం చేసుకోమని సెల్‌ఫోన్‌లో విద్యాసాగర్‌కు మెసేజ్ పంపించిన విషయం దర్యాప్తులో వెల్లడవడంతో విద్యాసాగర్‌పై పోలీసులు ఒక కన్నేసిఉంచారు. అంతేకాక ఆమె అదృశ్యమైన రోజు రాత్రి విద్యాసాగర్ ఇంటికి ఆమె రావడం,ఆమెతో పాటు అతను కూడ బయటకు వెళ్ళడం కూడ అనుమానం మరింత బలపడేలా చేసింది. ఇక దర్యాప్తులో ప్రత్యేక పోలీసు బృందాలకు రైవస్ కాలువ ఒడ్డున వంతెన సమీపంలో సూర్యకుమారి వాహనం కంటబడటంతో ఆమె మృతదేహంపై గాయాలుండటంతో దీని వెనుక విద్యాసాగర్ హస్తముండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రస్తుతానికి అను మానాస్పద మృతిగా కేసును మార్పు చేసినట్లు మాచవరం పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో పోస్టుమార్టం నివేదిక కీలకం కానుంది. ఆనివేదిక బయటకు వస్తే సూర్యకుమారిది హత్యా, ఆత్మహత్యా అనే నిజం వెలుగుచూస్తుందని పోలీసులు భావిస్తు న్నారు. విద్యాసాగర్‌కు వివాహంఅయ్యి, ఇద్దరు పిల్లలునప్పటికి మాయ మాటలతో సూర్యకుమారిని మోసం చేసి ఉంటా డని, ఆ మోసాన్ని తట్టుకోలేకే సూర్యకుమారి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని ప్రస్తుతానికి పోలీసులు భావిసు న్నారు. అయితే ఆమె ఒంటిపై ఉన్న గాయాలను బట్టి ఆమె బంధువులు మాత్రం ఇది హత్యే అని విద్యాసాగరే హత్య చేసి దానిని మసి పూజి మారేడు కాయ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి పోస్టుమార్టం నివేదిక వచ్చే లోపు పోలీసుల అదుపులో ఉన్న విద్యాసాగర్‌ను లోతుగా విచారిస్తే మరిన్ని నిజాలు వెలుగు చూసే అవకాశం ఉందని సూర్యకుమారి బంధువులు ఆరోపిస్తు న్నారు. ఆ దిశగా పోలీసులు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో ఈ మిస్టరీని కూడ పోలీసులు ఛేధించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తు తానికి ప్రేమ విఫలమైన కారణంగానే సూర్యకుమారి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు భావిస్తున్నారు.



శనివారం హైదరాబాద్‌లో డా. తిరుమల శ్రీనివాసాచార్య రచించిన 'కాకతీయ వైభవం పద్యకావ్యాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి టి.హరీష్‌రావుకు గ్రంథాన్ని అంకితమిచ్చిన దృశ్యం. చిత్రంలో ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, సాహిత్యఅకాడెమి చైర్మన్ నందినీ సిధారెడ్డి తదితరులున్నారు

తెలంగాణ ప్రజల బతుకుదెరువు చెరువులతోనే ముడిపడి ఉంది: మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త: యావత్ తెలంగాణ బతుకుదెరువు చెరువులతోనే ముడిపడి ఉందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో సత్కళాభారతి ఆధ్వర్యంలో ప్రముఖ కవి, సాహితీ సుధానిధి, తెలుగు రుబాయి కవి సమ్రాట్ డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య రచించిన 'కాకతీయ వైభవం' పద్యకావ్య ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ఈ గ్రంథాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ డాక్టర్ నందినీ సిధారెడ్డి ఆవిష్కరించగా, ఈ గ్రంథాన్ని నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు అంకితమిచ్చారు. ఈ ందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చెరువులకు పూర్వవైభవం తీసుకురావాలనే మంచి ఆశయంతో మిషన్ కాకతీయ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, ఫలితంగా చెరువుల తవ్వకాలు కూడా మూడవ దశలో దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేయడం మూలంగా భూగర్భజలాలు కూడా ప్రస్తుతం పెరిగాయని, గతంలో పోల్చిచూసుకుంటే నాలుగ్నర అడుగుల మేరకు పెరిగిందన్నారు. దీంతో పాటు 15 నుంచి 16 లక్షల ఆయకట్టు పెరిగినట్లయిందన్నారు. డాక్టర్ నందినీ సిధారెడ్డి మాట్లాడుతూ మిషన్ కాకతీయగా తన పద్యాల ద్వారా ప్రజలకు వివరించే ప్రయత్నం రచయిత డాక్టర్ శ్రీనివాసాచార్య చేశారన్నారు. మలిదశల తెలంగాణ ఉద్యమంలో నీటి పరిస్థితి ఏ విధంగా ఉందో పద్యాల రూపంలో అందించారన్నారు. నీటికి, కళకు ఏ విధంగా ఉందో ఇందులో ఉందన్నారు. డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ తెలుగు రుబాయి సృష్టికర్త ఆచార్య తిరుమల శ్రీనివాసాచార్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, రామ్‌నగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, గిరిజామనోహర్, నిర్వాహక సంస్థ అధినేత సత్కళాభారతి సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ గాయకుడు రామాచారి బృందం నిర్వహించిన సంగీత కార్యక్రమం అందరిని అలరించింది.

పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుపై 10న సెమినార్

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టు- పెట్టుబడులు అనే అంశంపై సెట్విన్ సంస్థ ఆగష్టు 10న సెమినార్ నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్టును సెట్విన్ త్వరలోనే ప్రారంభించనుందని ఆ సంస్థ చైర్మన్ ఇనాయత్ ఆలీ బాక్రీ తెలిపారు. సెట్విన్ కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సెమినార్‌లో ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టినట్లైతే ఎలాంటి ప్రయోజనం ఉంటుందనే విషయంలో చర్చ జరుగుతుందని బాక్రీ తెలిపారు. చిన్న చిన్న పెట్టుబడులే భవిష్యత్తులో పెద్ద ఆస్తులుగా మారుతాయని అన్నారు. మంచి లాభదాయకమైన ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన ఎన్నారైలకు కూడా పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎల్ఇడి బల్బులు, ట్యూబులు తయారీ, సోలార్ పెనెల్స్ తయారి, ఇన్‌స్టాలేషన్, ఫుడ్ స్టాల్స్, ఫుడ్ మొబైల్ వ్యాన్స్, అడ్వాన్స్డ్ బ్యూటీ పార్లర్స్, న్యూట్రీషన్ బిస్కెట్స్, సెట్విన్ క్యాబ్స్ బ్యాటరీ, ఆటో రిక్షా తదితర వాటిలో పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9849097758 నబంర్‌కు సంప్రదించాలన్నారు.

కల్తీపాల తయారీకేంద్రంపై పోలీసులదాడులు

- పాలలో ఆయిల్ కలుపుతూ పట్టుబడిన నిందితుడు
- పూర్తివివరాలు నేడు వెల్లడిస్తామన్న సిఐ గోవింద్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం,ఆగస్టు 5,ప్రభాతవార్త: కల్తీపాలతయారీకేంద్రంపై ఎస్ఓటి, ఆదిభట్ల పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయసమాచారంతో ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మమ్మరాజుగూడలో శనివారం సాయంత్రం జరిపిన ఈదాడుల్లో ఓవ్యక్తి పోలీసులకు పట్టుబడినట్లు సిఐగోవింద్‌రెడ్డి తెలిపారు.అక్రమార్జనే లక్ష్యంగా పాలలో ఆయిల్ కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఆయిల్‌ను కలపడంద్వారా అధికమొత్తంలో ఫ్యాట్ తోడై పాలకు అధికధరపలుకుతుందన్న దురాలోచనతో ఇలాంటి చర్యలకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.నిందితుడి వద్ద లభించిన పాలు,అయిల్ శాంపిల్స్‌ను పరీక్షలనిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు సమాచారం.ఈఘటనకు సంబందించి పూర్తివివరాలను నేడు వెల్లడిస్తామని సిఐ గోవింద్‌రెడ్డి తెలిపారు.ఇలాంటి చర్యలకు పాల్పడటం చట్టరిత్యా నేరమని అయన అన్నారు.అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని అయన హెచ్చరించారు.

మరో మైలు రాయిని అధిగమించిన టీట

వంద శాతం లిటరసీ గుజ్జ గ్రామం

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామీణులను సాంకేతిక అక్షరాస్యులను చేసే క్రమంలో వేగంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీట) మరో మైలు రాయిని అధిగమించింది. యాదాద్రి జిల్లాలోని గుజ్జ గ్రామాన్ని వందశాతం సాంకేతిక అక్షరాస్యత పూర్తిచేసుకున్న గ్రామంగా నిలిపింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ స్వయంగా ఈ విషయాన్ని గ్రామస్తుల ముందుకు ప్రకటించారు. గుజ్జ గ్రామాన్ని కాలిఫోర్నియాలో నివసిస్తున్న ఎన్నారై రాంబాబు మంచికంటి దత్తత తీసుకున్నారు. అనంతరం వాలంటీర్ల గ్రామంలోని 135 మందికి డిజిటల్ టూల్స్‌పై శిక్షణ అందించారు. స్థానిక శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం జరిగిన కార్యక్రమంలో ఉత్తీర్ణులైన వారికి ధృవీకర పత్రాలను అందించారు. డిజిథాన్ ప్రయత్నాన్ని ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ ప్రయత్నంలో గ్రామీణులను ఎంతో మేలు చేస్తుందని, నగర రహిత లావాదేవీలు నిర్వహిం చడంతో పాటు సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులకు తగిన రీతిలో సన్నద్ధం అయ్యేందుకు ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. తాను దద్తత తీసుకున్న సర్వేల్ గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సంద ర్భంగా రాంబాబు మంచికట్ల తల్లిందండ్రులను ఎంఎల్ఏతో పాటు టీటీ సభ్యుల బృందం సన్మానించింది. టీటా ఉపాధ్యక్షులు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి అశ్విన్ చంద్ర, సయుక్త కార్యదర్శి విశ్వక్ లక్కిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్ మడిపోజు, టీట వాలంటీర్లు పాల్గొన్నారు.

గద్వాల సెగ్మెంట్‌లోని అన్ని ఆవాసాలకు త్వరలో సురక్షిత నీరు: ఆర్‌డబ్ల్యూఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: గద్వాల్ సెగ్మెంట్ అన్ని ఆవాసాలకు త్వరలోనే సురక్షిత మంచినీటిని అందిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే సెగ్మెంట్‌లోని అన్ని ఆవాసాలకు భగీరథ నీటిని అందిస్తున్నామని తెలిపారు. శనివారం మిషన్ భగీరథ గద్వాల సెగ్మెంట్‌లో ఈఎస్‌సి పర్యటించారు. గద్వాల జిల్లా రాజోలి దగ్గర సిపిడబ్ల్యు స్కిలో భాగంగా నిర్మించిన ఇంటెక్ వెల్‌న పరిశీలించారు. ఈ పథకాన్ని త్వరలో భగీరథలో ఇంటిగ్రేడ్ చేయాలని అధికారును ఆదేశించారు. ఆ తరువాత కొరుకొండయ్య గుట్ట మీద నిర్మిస్తున్న జిఎల్‌బిఆర్‌ను తనిఖీ చేశారు. అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న 70ఎంఎల్‌డి వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. నీటి శుద్దీకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. గద్వాల సెగ్మెంట్‌కు సంబంధించిన భగీరథ ఇంజనీర్లు, వర్క్ ఏజెన్సీ ప్రతినిధులతో అక్కడ సమీక్షా సమావేశం నిర్వహించారు. తక్కువ సమయంలోనే వాటర్ ట్రీట్‌మెంట్ పనులను నాణ్యతతో పూర్తిచేశారని భగీరథ ఇంజనీర్లు, వర్క్ ఏజెన్సీ ప్రతినిధులను ప్రశంసించారు. ఇదే పట్టుదలతో పనిచేసి చివరి ఆవాసంలోని ఇంటికి కూడా తాగునీటిని అందించాలని సూచించారు. కష్టపడి పనిచేస్తున్న ఇంజనీర్లతో ప్రోత్సహించడంలో ఆర్‌డబ్లు యఎస్ శాఖ ఎప్పుడూ ముందుటుందన్నారు. నాణ్యత విషయంలో జాగ్రత ఉండాలన్నారు. సెగ్మెంట్‌లో జరుగుతున్న ఇంట్రా విలేజ్ పనుల స్థితిని ఈఎన్‌సి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఓహెచ్ఎస్ఆర్, అంతర్గత పైప్‌లైన్ పనులకు నాణ్యమైన మెటిరియల్‌ను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలన్నారు ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో నిర్వహించిన హరితహారంలో పాల్గొన్న ఈఎన్‌సి, భగీరథ నిర్మాణాల వద్ద పచ్చదనాన్ని పెంచాలన్నారు. ఈ పర్యటనలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కృపాకర్ రెడ్డి, ఎస్‌ఈలు చిన్నారెడ్డి, జగన్‌లు పాల్గొన్నారు.

దళిత, గిరిజన నియోజకవర్గాలో నాయకత్వ బలోపేతానికి కృషి: ఎఐసిసి కార్యదర్శి ప్రసాద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 5. ప్రభాతవార్త: రాష్ట్రంలో దళిత, గిరిజనులకు కేటాయించిన నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంను బలోపేతం చేసేందుకు కేంద్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కృషి చేస్తుందని ఎఐసిసి కార్యదర్శి, ఎల్‌డిఎంఆర్‌సి కన్వీనర్ డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని నాగేష్‌గుప్త గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా దళిత, గిరిజనులకు కేయాయించిన పార్లమెంట్, శాసన సభ నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంను బలోపేతం చేసే విధంగా నాయకులకు, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, దళిత విభాగం అధ్యక్షులు కొప్పుల రాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవేళ్ల, వికారాబాద్ నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి సారిగా ఈ శిక్షణ తరగతులను పంజాబ్ రాష్ట్రం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రయోగాత్మకంగా పంజాబ్ రాష్ట్రంలో చేసిన శిక్షణ తరగతులు 33 నియోజకవర్గాలో 23 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఈ ప్రక్రియను తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనుకు కేటాయించిన 31 నియోజకవర్గాల్లో 19, ఎస్సీ, 12 ఎస్టీ నియోజకవర్గాల్లో మే మాసం నుంచి శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో పరిచయాలు, అభిప్రాయాల సేకరణ, రాజకీయ సమీకరణలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పిసిసి అధ్యక్షులు ఉత్తమ్ ఆధ్వర్యంలో సమన్వయ కర్తలను నియమించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదు జిల్లాల్లోని ఏడు నియోజకవర్గాల్లో శిక్షణ తరగతులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని రెండు నియోజకవర్గాలో (వికారాబాద్, చేవేళ్ళ) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని పార్టీ సమన్వయ కర్తలు నివేదికను వెల్లడించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారిక నివేదికలు, స్థానిక సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందని వెల్లడౌతుందని పేర్కొన్నారు.

రాచకొండ కమిషనరేట్ తాత్కాలిక హెడ్ క్వార్టర్స్‌గా విఎం హోం

జిఒ జారీకి సర్కారు సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: పూర్వపు సైబరాబాద్ కమిషనరేట్ నుంచి వేరుపడి ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నుంచి కొన్ని ప్రాంతాలను కలుపుకుని ఏడాది క్రితం కొత్తగా ఆవిర్భవించిన రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు తాత్కాలిక హెడ్ క్వార్టర్స్‌గా సరూర్‌నగర్‌లోని విక్టోరియా మొమోరియల్ హోం (విఎం హోం)



ఖరారైంది. సువిశాల ప్రాంగణంలో వున్న విఎం హోంకు పెద్ద చరిత్ర వుంది. నిజాం కాలంలో 1903లో నిర్మించబడ్డ ఈ హోం అనాథ ఆశ్రమంగా పేరుగాంచింది. ఈ హోంలో అనేక బంగళాలు వుండడం విశేషం. రాచరికపు చిహ్నంగా ఈ హోంను ఇప్పటికీ అందరు పిలుస్తుంటారు. ఈ హోంను రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు తాత్కాలిక హెడ్ క్వార్టర్స్‌గా చాలా కాలం కిందటే ఎంపిక చేసినా ఇప్పటి వరకు సర్కారు దీనిపై స్పష్టత ఇవ్వలేదు. ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ గచ్చిబౌలిలోని సైబ రాబాద్ కమిషనరేట్ కార్యాలయం నుంచి పనిచేస్తోంది. గచ్చిబౌలి రాచకొండ కమిషనరేట్‌లోని అన్ని ప్రాంతాలకు దూరంగా వుండడంతో పోలీసు అధికారులు ఇబ్బందు లకు గురవుతున్నారు. ఆఖరుకు కమిషనర్ మహేష్ భగవత్ కూడా వారంలో మూడు రోజులు రాచకొండ పరిధిలోని వేరు వేరు ప్రాంతాలలో మకాం వేస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వారి నుంచి ఫిర్యాదులు అందుకుంటు న్నారు. రాచకొండ కమిషనరేట్‌కు నూతన భవనం అవసరాన్ని పోలీసు శాఖ గుర్తించింది. ఇందుకోసం ఘట్‌కేసర్, మేడిపల్లి మధ్యలో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా గుర్తించారు. అయితే నూతన భవన నిర్మాణం అనేది ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోవడంతో తాత్కాలికంగా అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా వున్న విఎం హోంను మూడు నుంచి నాలుగేళ్ల పాటు రాచకొండ హెడ్ క్వార్టర్స్‌గా పోలీసు ఉన్నతా ధికారులు ఎంపిక చేసి దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సర్కారుకు నివేదించారు. ఈ ప్రతిపాదనలు చాలా కాలంగా సర్కారు వద్ద పెండింగ్‌లో వుంది. దీనికి సంబంధించిన ఫైల్‌ను మరోమారు పరిశీలించాలని సర్కారును పోలీసు శాఖ కోరింది. దీనిపై సర్కారు సానుకూలంగా స్పందిం చినట్లు సమాచారం. దీనిపై వారం రోజుల్లో జిఓ జారీ అయ్యే వీలుందని తెలుస్తోంది. ఈ జిఓ జారీ కాగానే రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారికంగా విఎం హోం నుంచి పనిచేయడం ప్రారంభిస్తుంది.

మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఏర్పాటు

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ (సెమి-అటానమస్) కు ఎగ్జిక్యూటివ్ బోర్డును ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వైస్ ప్రెసిడెంట్, చైర్మన్‌గా ఉండే ఈ బోర్డులో స్పెషల్ చీఫ్ సెక్రటరీ/ ప్రిన్సిపల్ సెక్రటరి (వైద్య ఆరోగ్య శాఖ), ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ డైరెక్టర్/ ప్రిన్సిపల్ సభ్యులుగా ఉంటారు.

హోంగార్డులను పర్మినెంట్ చేయకపోతే 16 నుంచి ఉద్యమం

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 5 ప్రభాతవార్త: గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం హోం గార్డులను ఈ నెల 15వ తేదీలోగా పర్మినెంట్ చేయకపోతే 16వ తేదీ నుంచి ఉద్యమాన్ని చేపడతామని ఆల్ ఇండియా హోం గార్డ్స సంక్షేమ సంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు నారాయణ హెచ్చరించారు. 16వ తేదీనుంచి హోంగార్డులు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరవుతారని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీని గాని ప్రగతి భవన్‌నుగాని ముట్టడిస్తామని ఆయన చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన హోంగార్డుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. అవసరమైతే తాను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అమరణ నిరాహారదీక్ష చేపడతానని నారాయణ చెప్పారు. హోం గార్డులను పర్మినెంట్ చేస్తామని కెసిఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారని, ఆనేక ఉద్యమాల తరువాత కెసిఆర్ పర్మినెంట్ చేస్తామని ప్రకటించి తిరిగి వేతనాలు పెంచుతామని ప్రకటించడం అన్యామన్నారు. 1947 చట్ట ప్రకారం హోం గార్డులను పర్మినెంట్ చేయాలని, గత ప్రభుత్వాలు ఇచ్చిన జివోలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం నిర్వహించే ఉద్యమంలో హోంగార్డులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రతిఘటిస్తున్న శ్రీలంక

రెండో రోజు కొనసాగిన భారత్ బౌలర్ల ఆధిపత్యం
ఫాలోఆన్ ఆడుతున్న శ్రీలంక
కెప్టెన్‌గా ధోనీ రికార్డును బద్దలు కొట్టిన కోహ్లీ
రికార్డులు నమోదు చేసిన అశ్విన్, జడేజాలు





కుశాల్ మెండిస్

ప్రభాతవార్త క్రీడాప్రతినిధి: కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో అలవోక విజయం ఖాయమనుకున్న భారత జట్టుని అనూహ్యంగా మూడో రోజు లంక ప్రతిఘటించింది. ఆజట్టులో కుశాల్ మెండిస్ 135బంతుల్లో 17ఫోర్లతో 110 పరుగులతో శతకం చేసి భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించగా...ఓపెనర్ కరుణరత్నె 200బంతుల్లో 12ఫోర్లతో 92 నాటౌట్‌గా లంక వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. దీంతో మూడో రోజైన శనివారం ఆటముగిసే సమయానికి శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 209 పరుగులతో నిలిచింది. ప్రస్తుతం కరుణ రత్నె 92, పుష్పకుమార 2పరుగులతో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకే కుప్పకూలిన జట్టు...మూడో రోజు ఆటముగిసే సమయానికి ఇంకా 230 పరుగుల వెనుకబడే ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ అనంతరం కుశాల్ మెండిస్ 110 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పాండ్యా బౌలింగ్‌లో సాహాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారత బౌలర్లలో ఉమేశ్ యాదవ్; హార్థిక్ పాండ్యాలు చెరో వికెట్ దక్కింది.

తొలి ఇన్నింగ్స్‌లో 183కే కుప్పకూలిన శ్రీలంక

భారత్ తొలి ఇన్నింగ్‌ని 622/9 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. శనివారం 50/2తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంకపై భారత బౌలర్లు ఆరంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించారు. భారత బౌలర్లు క్రమక్రమంగా వికెట్లు తీశారు. ఏంజెలో మాథ్యూస్ (26), ధనుంజయ డిసిల్వా (0), నిరోషన్ డిక్ వెల్లా (51), రంగనా హెరాత్ (2) స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్‌కు పంపారు. ఐదో బౌలర్ అవసరమే లేకుండా నలుగురు బౌలర్లే లంకను ఆలౌట్ ఛేశారు. కేవలం మూడో రోజు తొలి ఇన్నింగ్స్‌లో 133 పరుగులు మాత్రమే చేసి 8వికెట్లు కోల్పోయింది. అశ్విన్ (5/69), మహ్మద్ షమీ (2/23), జడేజా (2/84) వరుస వికెట్లతో ఉక్కిరి బిక్కిరి చేశారు. అశ్విన్ కెరీర్‌లో 26వ సారి ఈఫీట్‌ను సాధించాడు. దీంతో హర్భజన్ (25సార్లు)ను అధిగమించాడు. భారతబౌలర్లలో అనిల్‌కుంబ్లే మొత్తం 35సార్లు ఒకే ఇన్నింగ్స్‌లో ఐదువికెట్లను సాధించాడు. శ్రీలంక జట్టులో డిక్వెలా (51) మినహా ఎవరూ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకపోవడంతో కేవలం 49.4 ఓవర్లలో 183 పరుగులకే కుప్పకూలింది.

ఫాలోఆన్ ఆడిన శ్రీలంక

శ్రీలంక లంచ్ విరామం అనంతరం 439 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో ఫాలో ఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ ఉపుల్ తరంగ (2)ని ఉమేశ్ యాదవ్ బోల్తా కొట్టించడంతో మళ్లీ లంక జట్టులో కంగారు మొదలైంది. తరంగ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన కుశాల్ మెండిస్ చెలరేగాడు. కరుణ రత్నెతో కలిసి శతక వీరుడు కుశాల్ మెండిస్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. 123బంతుల్లో 16ఫోర్ల సాయంతో 102 పరుగులు చేశాడు.



జడేజా వేసిన ఇన్నింగ్స్ 46వ ఓవర్ చివరి బంతిని బౌండరీతో సెంచరీ సాధించాడు. ఈజోడిని విడదీసేందుకు చేసిన భారత బౌలరు విశ్వప్రయత్నంచేశారు. వీరిద్దరూ రెండో వికెట్‌కి ఏకంగా 191 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే...చివరి సెషన్ కొద్ది సేపట్లో ముగుస్తుందన్న దశలో హార్థిక్ పాండ్యా ఈ జోడిని విడదీసి భారత్ శిబిరంలో ఉత్సాహం నింపాడు. పాండ్యా బౌలింగ్‌లో కుశాల్ మెండిస్ 110 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద సాహాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మెండిస్ ఔట్ అనంతరం క్రీజులోకి వచ్చిన నైట్‌వాచ్‌మెన్ పుష్ప కుమార (2 నాటౌట్)తో కలిసి గుణరత్నె మరో వికెట్ పడకుండా మూడోరోజు ఆటను ముగించాడు.

కెప్టెన్‌గా ధోని రికార్డుని బద్దలు కొట్టిన కోహ్లీ

టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. తాజాగా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రికార్డుని కోహ్లీ అధిగమించాడు. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో టీమిండియా 622/9 పరుగుల వద్ద డిక్లేర్ చేసిన సంగతితెలిసిందే. తద్వారా కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటివరకు 6సార్లు 600 అంతకు మించి పరుగులు చేసింది. అయితే ఇక్కడ విశేషం ఏమిటంటే కోహ్లీ కెప్టెన్సీలో భారత జట్టు కేవలం 28టెస్టుల్లోనే దీనిని సాధించింది. 2016 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు భారత్ ఆరుసార్లు 600కు పైగా పరుగులు చేసింది. 2016 ఫిబ్రవరి నుంచి చూస్తే ఒక్క ఆస్ట్రేలియా మాత్రమే 600కు పైగా పరుగులు నమోదు చేసిన జట్టుగా ఉంది. ఇక, గంగూలీ, ధోనీ కెప్టెన్సీలోని భారత్ జట్టు కేవలం 5సార్లు మాత్రమే 600కు పైగా పరుగులు చేసింది. 49 మ్యాచ్‌ల ద్వారానే గంగూలీ ఈఫీట్ సాధించగా, ధోని 60మ్యాచ్‌ల సమయం పట్టింది.

జడేజా 150వ వికెట్ గోల్డెన్ డక్...

శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా అరుదైన రికార్డు అందుకున్నాడు. ఈమ్యాచ్‌లో ధనుంజయ డిసిల్వా ఎదుర్కొన్న తొలి బంతికే క్లీన్ బౌల్డ్ చేసిన జడేజా టెస్టు కెరీర్‌లో 150 వికెట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. కెరీర్‌లో 32వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న జడేజా...ఈవికెట్‌తో భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 150వికెట్లు అందుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. జడేజాకంటేముందు అశ్విన్ కేవలం 29 టెస్టుల్లో ఈఘనత అందకున్నాడు. ఎర్రపల్లి ప్రసన్న, అనిల్ కుంబ్లేలు సంయుక్తంగా 34 టెస్టుల్లో, హర్భజన్ సింగ్ 35 టెస్టుల్లో ఈ 150 వికెట్ల మైలురాయిని అందుకున్న వారి జాబితాలో వరుసగా ఉన్నారు. అయితే ఎడమచేతి వాటం స్పిన్నర్ల జాబితాలో మాత్రం జడేజానే ప్రస్తుతం అగ్రస్థానంలో నిలిచాడు. శ్రీలంక స్పిన్నర్ రంగనా హెరాత్ 40 టెస్టుల్లో అందుకున్న రికార్డుని జడేజా తుడిచిపెట్టేశాడు.

మరో ఫీట్ సాధించిన అశ్విన్

ఈమ్యాచ్‌లో 5వికెట్లు తీయడం ద్వారా అశ్విన్ తన కెరీర్‌లో 26వ సారి ఈఫీట్‌ను సాధించాడు. దీంతో టీమిండియా వెటరన్ స్పిన్నర్ (25సార్లు)ను అధిగమించాడు.భారత బౌలర్లలో అనిల్ కుంబ్లే మొత్తం 36సార్లు ఒకే ఇన్నింగ్‌సలో ఐదు వికెట్లు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉంటే తన 51వ టెస్టులోనే ఈ అరుదైన ఘనతను సాధించగా...హర్భజన్ సింగ్ 103 టెస్టులు పట్టింది. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ 131 టెస్టుల్లో 23సార్లు 5 వికెట్లు తీశాడు.

మహిళా క్రికెటర్ల వేతనాలు భారీగా పెంపు?



ముంబయి: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో మిథాలీ సేన అద్భుత ప్రదర్శన తర్వాత మహిళా క్రికెటర్ల వేతనాలు గణనీయంగా పెంచాలనే యోచనలో బిసిసిఐ ఉన్నట్లు తెలుస్తోంది. వేతనాల పెంపు, సవరణ ప్రతిపాదన బోర్డు కోశాధికారి ముందుకు వెళ్లిందని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న చెల్లింపులూ క్లియర్ చేసినట్లు సమాచారం. లండన్‌లో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో మిథాలీ సేన 9పరుగుల తేడాతో పోరాడి ఓడిన సంగతి తెలిసిందే. వారి అద్భుత ప్రదర్శనకు కానుకగా బిసిసిఐ జట్టు సభ్యులకు తలో రూ.50లక్షలు, సహాయ బృందానికి తలో రూ.25లక్షలు నజరానా ప్రకటించింది. ఆగస్టు 9న జరిగే బిసిసిఐ పాలకుల కమిటీ, బోర్డు సభ్యుల సమావేశంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చే అవకాశముంది. గంగూలీ నేతృత్వంలోని బిసిసిఐ సాంకేతిక కమిటీ ప్రతిపాదించిన దేశవాళీ క్రికెటర్ల వేతనాలు పెంపు గురించి చర్చిస్తున్నారు.

ఈ భూగ్రహాంపై బోల్ట్‌ను ఓడించగలిగింది

నేనొక్కడినే: యువరాజ్



న్యూఢిల్లీ: జమైకా పరుగుల చిరుత ఉసేన్ బోల్డ్ లండన్ వేదికగా తన ఆఖరి పరుగుకి సిద్ధమయ్యాడు. ఈ ప్రపంచ ఛాంపియన్‌తో రిటైర్మెంట్ తీసుకోనున్నట్లు బోల్డ్ ఇదివరే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో అందరి కళ్లు బోల్డ్‌పైనే ఉన్నాయి.బోల్డ్ ఆఖరి పరుగుకోసం యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈనేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఉసేన్ బోల్డ్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా టీమిండియా వెటరన్ క్రికెటర్ యువరాజ్ సింగ్ బోల్డ్‌కి తనదైన శైలిలో శుభాకాంక్షలు చెబుతూ 2014లో యువీ-బోల్డ్ మధ్య జరిగిన ఓ సన్నివేశాన్ని తన ఇనిస్టాగ్రామ్‌లో అభిమానులతో పంచుకున్నాడు. 2014లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను ఉసేన్ బోల్డ్ బెంగుళూరుకు వచ్చాడు. బోల్డ్‌కి క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో ప్రస్తావించాడు కూడా. అయితే బెంగుళూరు వచ్చినప్పుడు బోల్డ్ యువీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడాడు. ఆతర్వాత ఇద్దరూ కలిసి 100మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నారు. ఈ పరుగు పందెంలో యువరాజ్ సింగ్ విజయం సాధించాడు. బోల్డ్‌పై తాను గెలిచిన వీడియోను యువీ అభిమానులతో పంచుకున్నాడు.ఈ భూగ్రహాంపై ఉసేన్ బోల్డ్‌ను ఓడించగలిగింది నేనొక్కడినే. నువ్వు సాధించిన విజయాలను ఎవరూ అందుకోలేదు. ఆఖరి పోటీల్లో అద్భుతంగా రాణించు అని యువీ పోస్టు పెట్టాడు.

అద్దె పేరుతో ఆక్రమణలు

వక్ఫ్ బోర్డుకు అపార నష్టం
జేబులు నింపుకున్న ముతావలీలు
ఖాళీ చేయించడానికి అష్టకష్టాలు

హైదరాబాద్, ఆగష్టు 5, ప్రభాతవార్త : రక్షకులే భక్షకులుగా మారితే.. చివరకు మిగిలేది ఏముంటుంది..? ప్రజల ఆస్తులను రక్షించి ప్రజలకు మేలు జరిగేలా చూడాల్సిన వారే తమ జేబులు నింపుకోవడానికి, రెండు చేతులా ఆర్జించడానికి కొంత మంది ముతవల్లీలు తెరలేపిన అక్రమాలకు వక్ఫ్‌బోర్డుకు అపార నష్టాన్ని కల్గించింది. అధికారంలో ఏ ప్రభుత్వం ఉనా న్న యధేచ్ఛగా జరిగిన ఆక్రమణలకు నేడు తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు కరిగి పోతూ వచ్చాయి. ఆక్రమణల వెనుక అధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రమేయం కూడ ఉందనే ఆరోపణలు ఒకపైవు ఉంటే అతి తక్కువ అద్దెతో ఏళ్ళ తరబడి వక్ఫ్ ఆస్తులను అనుభవిస్తున్న వారు అద్దె పేరుతో అక్రమణలకు పాల్పడ్డ అనేక సంఘటనలు ఉన్నాయి.

ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన ముతవల్లీలు వారికి సహాయ సహకారాలు అందించడం పరిపాటిగా మారింది. వక్ఫ్‌బోర్డు అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో విలువైన వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంత మయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమైనా వాటిని పరిరక్షించుకోవడంలో బోర్డు అధికారులు దృష్టిసారించిన దాఖలాలు లేవు. నగరం నడిబోడ్డున ఇలాంటి ఆక్రమణల పర్వం బోర్డు అధికారులకు ముప్పతిప్పలు పెడుతోంది. అద్దె పేరుతో పెద్ద ఎత్తున ఆక్రమణాలు జరుగగా ఆలస్యంగా మేల్కొన్న బోర్డు అధికారులు వాటిని తొలగించేందుకు కార్యాచరణకు పూనుకోవడం పెద్ద దుమారాన్నే రేపింది. యూసుఫేన్ దర్గాకు చెందిన వక్ఫ్ స్థలంలో ఏళ్ళ తరబడి అనుభవిస్తున్న అద్దెదారులు కనీసం 170 స్టాల్స్ వరకు నిర్వహిస్తున్నారు. వీరు అద్దె పేరుతో స్థానిక స్మశానాన్ని ఆక్రమించుకునా న్నరని వారి ఆక్రమణలను తొలగించేందుకు ఇటీవల కొత్తగా ఏర్పడిన వక్ఫ్‌బోర్డు నోటీసులు జారీ చేసింది. యూసుఫేన్ దర్గాను అభివృద్ధి పరుచేందుకు ఆక్రమణలు తొలగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో అద్దెకుంటున్న షాపు యజమానుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదరయ్యింది. ఇంతకు ముందు ఈ దర్గాకు ముతవల్లీగా ఉన్న ఫైసల్ అలీ షాకు రూ. లక్ష నుండి 5 లక్షల వరకు ఒక్కొక్కరు డబ్బులు ముట్టచెప్పినట్లు షాపు యజమానులు అంటున్నారు. ఈ షాపుల పై ఆధారపడి చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తమను ఉన్నట్టుండి ఖాళీ చేయాలంటే ఎలా అని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ముతవల్లీ లక్షలాది రూపాయలు తీసుకొని తన జేబు నింపుకోగా వక్ఫ్‌బోర్డుకు ఏలాంటి ఆదాయం సమకూరక పోవడం గమనార్హం.

గతంలో కొంతమంది షాపు యజమానులు కోర్టును ఆశ్రయించగా అప్పటి వక్ఫ్‌బోర్డు స్పెషల్ ఆఫీసర్ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ వారి నుండి అద్దె ను అంగీకరించారు. అప్పటి నుండి వారు క్రమం తప్పకుండా నెలకు రూ.6,000 చొప్పున అద్దెను ముతవల్లీకి చెల్లిస్తూ వచ్చినట్లు షాపు జయమానులు పేర్కొంటున్నారు. ఇక్కడి ముతవల్లీ ఫైసల్ షా పై అనేక ఆరోపణలు ఉనాన్నయి. దీంతో అతడిని తొలగించారు. ఇక్కడ దశాబ్దాల తరబడి చిరువ్యాపారాలు చేసు_న్న వారు అనేక మందిఉన్నారు. తమను ఉన్నట్టుండి ఖాళీ చేయమంటే ఎక్కడికి పోయేదని వారు నిలదీస్తున్నారు. తాను రూ.1.5 లక్షలు చెల్లించానని ఓ వ్యాపారి తెలిపారు. నాలుగేళ్ళ క్రితం తనవద్ద ముతవల్లీ రూ. 2.5లక్షలు తీసుకున్నారని మొహమ్మద్ సిరాజ్‌అనే వ్యాపారి తెలిపారు. మొహిసిన్, హమీద్ కుటుంబాలు కూడా రెండేసి లక్షల చొప్పున ముతవల్లీకి చెల్లించినట్లు తెలిపారు. ఇక్కడ నిర్వహిస్తున్న షాపుల్లో కనీసం 40 షాపులు అక్రమంగా ఉన్నాయని వక్ఫ్ అధికారులు గుర్తించారు. అయితే వారం దరు చిరువ్యాపారులు కావడం, ముతవల్లీకి లక్షలాది రూపాయలు ముట్టచెప్పిన వారు కావడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అనేక ఆక్రమణలు వక్ఫ్‌బోర్డు ముతవల్లీలు, అధికారుల సహకారంతో జరిగాయనే విషయం ఈ ఘటన తేటతెల్లం చేస్తోంది.

ఎంపి కవితపై సెహ్వాగ్ ప్రశంసల వర్షం





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కుమార్తె, నిజామాబాద్ ఎంపి కవితపై టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల వర్షం కురిపించాడు. సోమవారం రాఖీ పండుగని పురస్కరించుకొని రాఖీతో పాటు హెల్మెట్ కూడా బహుమతిగా ఇవ్వాలని ఎంపి కవిత 'సిస్టర్స్ ఫర్ చేంజ్' అనే ప్రచారాన్ని మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను శుక్రవారం పార్లమెంట్‌లో స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రారంభించారు. ఎంపి కవిత చేపట్టిన ఈ ప్రచారానికి ముగ్ధుడైన సెహ్వాగ్ ఆమెపై ట్విట్టర్ ద్వారా ప్రశంసలు కురిపించాడు.

ఎంపి కవిత చేపట్టిన కార్యక్రమం ఓ మంచి ప్రయత్నమని సెహ్వాగ్ అన్నాడు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ఓవర్‌స్పీడ్‌తో వెళ్లడమంటే పాస్‌పోర్టు లేకుండానే శ్మశాన వాటికకు వెళ్లడమని సెహ్వాగ్ తనట్విట్టర్‌లో పోస్టు చేశాడు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరపడొద్దని, అందరూ జాగ్రత్తగా ఉండాలని, మీరు అభిమానించే వ్యక్తులకు హెల్మెట్‌ను బహుతిగా ఇవ్వాలని సెహ్వాగ్ సూచించాడు.

తాగుబోతు అభిమానితో అంపైర్‌కి కష్టాలు



కొలంబో: భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ఓ తాగుబోతు అభిమాని కాసేపు హల్‌చల్ చేసి వార్తల్లో నిలిచాడు. శ్రీలంక బ్యాటింగ్ చేస్తుండగా...బౌండరీ లైన్‌కి సమీపంలో స్టాండ్స్ వద్దకు చేరిన సదరు అభిమాని...గట్టిగా అరుస్తూ బ్యాట్స్‌మెన్ కుశాల్ మెండిస్‌కు మద్ధతు తెలిపాడు. అప్పటికే మెండిస్ క్రీజులో కుదురుకున్నా...పరుగులు చేసేందుకు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో 'డిఫెన్స్ ఆడు' ఏకాగ్రత కోల్పోవద్దు...రేపటి వరకు వికెట్ కాపుడుకో..అవును నువ్వు సాధించగలవు...అంటూ అభిమాని తరుచూ బిగ్గరగా సూచనలు ఇవ్వసాగాడు. బౌండరీ లైన్‌కి సమీపంలోని అభిమాని వరుస సూచనలతో....తన ఏకాగ్రత దెబ్బతింటోందని ఫీల్డ్ అంపైర్ రోడ్ టక్కర్ మ్యాచ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. మధ్యలో సైలెంట్‌గా ఉండాలని తాను సూచించినా...అతను పట్టించుకోలేదని టక్కర్ ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో మ్యాచ్ అధికారులు రంగంలోకి దిగి...ఎస్‌పి జయన్ అనే అభిమానికి అదుపులోకి తీసుకున్నారు. ఆసమయంలో అతను మద్యం సేవించినట్లు తేలడంతో ఆస్టాండ్స్ నుంచి బయిటకు పంపారు.

రన్నరప్ ప్రాంజల జోడి



హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటిఎఫ్)మహిళల టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి యడ్లవల్లి ప్రాంజల ఆకట్టుకుంది. థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ విభాగంలో ప్రాంజల జంట రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్లో ప్రాంజల-మోమ్‌కూందోద్ (థాయిలాండ్) ద్వయం 0-6, 6-7(5-7)తో గముల్యా బియాట్రేస్-రోమ్‌పీస్ జెస్సీ జంట చేతిలో పరాజయం పాలైంది. మరోవైపు ఈ టోర్నీ సింగిల్స్ విభాగంలో ప్రాంజల పోరాటం సెమీస్‌లోనే ముగిసింది. సెమీఫైనల్లో ప్రాంజ 3-6, 3-6తో ఖాజి హరుకా (జపాన్) చేతిలో ఓడిపోయింది.

భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం

న్యూఢిల్లీ: ఆసియా జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌ఖు మరో రెండు పతకాలు ఖాయమయ్యాయి. ఫిలిఫ్పీన్స్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో భారత్‌కు చెందిన అంకిత్ నర్వాల్ (57కెజీలు), అక్షయ్ సివాచ్ (60కెజీలు) సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. క్వార్టర్ ఫైనల్స్‌లో అంకిత్ 3-2తో దిమిత్రీ బార్మిన్ (కజకిస్తాన్)పై గెలుపొందగా...లిన్ యు (చైనీస్ తైపీ)ను అక్షయ్ ఓడించాడు. ఇతర బౌట్‌లలో డేలా కెన్నత్ (ఫిలిప్పీన్స్) చేతిలో సెలే సోయ్ (46కెజీలు)...యురా కెన్షిన్ (జపాన్) చేతిలో అమన్ గంగాస్ (54కెజీలు)...దస్తాన్ ఒనల్ బెకోవ్ (కిర్గిస్తాన్) చేతిలో ఆకాశ్ సాయ్ (66కెజీలు) ఓడిపోయారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.